

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 93 • పేజీలు : 12 • సోమవారం 25 డిసెంబరు 2023 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati



పలు అభివృద్ధి కార్యక్రమాలతో ముందడుగు

- సింహాద్రిపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి
- వైఎస్సార్ ఘాట్ వద్ద మహానేత వైఎస్సార్‌కు నివాళులర్పించిన జగన్
- ఇడుపులపాయలో పులివెందుల మండల నాయకులతో సమావేశమైన సీఎం జగన్
- క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్న సీఎం జగన్
- పులివెందుల నియోజకవర్గం అభివృద్ధికి నిదర్శనం: సీఎం
- రోడ్డు వెడల్పు సుందరీకరణకు రూ.11.6 కోట్లు...
- రూ.36.03 కోట్లతో అభివృద్ధి పనులు
- రూ.5.5 కోట్లతో వైఎస్సార్ పార్క్
- రూ.3.19కోట్లతో తహసీల్దార్ కార్యాలయం
- రూ.2 కోట్లతో పోలీస్ స్టేషన్
- రూ.3.16 కోట్లతో ఎంపీడీఓ కార్యాలయం ప్రారంభోత్సవం..

సింహాద్రిపురం, డిసెంబరు 24 (ఆంధ్రపత్రిక): పులివెందుల నియోజకవర్గం అభివృద్ధికి నిదర్శనమని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు ఆదివారం సింహాద్రిపురంలో నూతనంగా నిర్మించిన రోడ్డు వెడల్పు సుందరీకరణ పనులు, వైఎస్సార్ పార్క్, తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఎంపీడీఓ కార్యాలయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. పాడా నిధులతో పులివెందుల నియోజకవర్గం, సింహాద్రిపురం మండల కేంద్రంలో రూ.11.6 కోట్లతో నూతనంగా సుందరీకరరించిన రోడ్లు, జంక్షన్‌లను సీఎం జగన్ మిగతా 7లో



వైభవంగా ముగిసిన యాగం





- టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంలో ముగిసిన చండీయాగం, సుదర్శన నారసింహ హోమం
- హాజరైన పార్టీ నేతలు
- రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

అమరావతి, డిసెంబరు 24 (ఆంధ్రపత్రిక): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నివాసంలో మూడు రోజులుగా జరుగుతున్న చండీ యాగం, సుదర్శన నారసింహ హెూమం నేటితో ముగిశాయి. శుక్రవారం నుంచి నేటి మిగతా 7లో

భయపడాల్సిన అవసరం లేదు

కేంద్ర పర్యాటక శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్



పనాజీ,డిసెంబరు 24: కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 వ్యాప్తిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర పర్యాటకశాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ అన్నారు. ఆదివారం ఆయన దక్షిణ గోవాలో పాంచజన్య వార పత్రిక నిర్వహించిన 'సాగర్ మంథన్ 2.0 మిగతా 7లో

సంక్రాంతి స్పెషల్.. పలు ప్రత్యేక రైళ్లు



విజయవాడ, డిసెంబరు 24 (ఆంధ్రపత్రిక): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు మార్గాల్లో ప్రత్యేక రైళ్లు నడుపనున్నట్లు దక్షిణమధ్య రైల్వే సీపీఆర్వో సీహెచ్ రాకేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్-తిరుపతి (07489/07490) స్పెషల్ ట్రైన్ ఈ నెల 29వ తేదీ సాయంత్రం 6.15 గంటలకు బయలుదేరి మరుసటి రోజు మిగతా 7లో

రెజ్లింగ్‌కు దూరం



న్యూఢిల్లీ,డిసెంబరు 24: భారత రెజ్లింగ్ సమాఖ్య నూతన ప్యానెల్ను కేంద్రం సస్పెండ్ చేసిన వేళ.. డబ్ల్యూ ఎఫ్ఎస్ఐ మాజీ అధ్యక్షుడు, భాజపా ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ కీలక ప్రకటన చేశారు. రెజ్లింగ్ వ్యవహారాల నుంచి తాను రిటైర్మెంట్ తీసుకున్నట్లు చెప్పారు. కొత్తగా ఎన్నికైన ప్యానెల్ దీనిని చూసు కుంటుందని తెలిపారు. వచ్చే మిగతా 7లో

సిమ్ కార్డ్ వినియోగదారులకు కొత్త నిబంధనలు

జనవరి 1 2024 నుంచి సిమ్ కార్డ్ పొందేందుకు కొత్త నిబంధనలు

ఆమోదం తప్పని సరి..

వెరిఫికేషన్, బయోమెట్రిక్ తప్పని సరి...


నకిలీ సిమ్ కార్డు వినియోగిస్తే మూడేళ్ల జైలు శిక్ష, రూ.50 లక్షల జరిమానా

7 లో



జగన్‌ను రాష్ట్ర ప్రజలు క్షమించరు

- అక్రమ కేసులకు భయపడితే.. మరణశాసనం రాసుకున్నట్టే
- మన రాతలు తిరగరాసుకునే శక్తి మన చేతుల్లోనే..
- ప్రజలు జగన్‌ని మార్చాలని నిర్ణయించుకున్నారు..
- ఎమ్మెల్యేలను బదిలీ చేసి ఏం లాభం
- ఏ ఒక్కరికీ ఉద్యోగం రాలేదు
- టిడిపి అధినేత చంద్రబాబు



మంగళగిరి, డిసెంబరు 24 (ఆంధ్రపత్రిక): రాష్ట్రంలో అరాచకాలు సృష్టించిన జగన్‌ను ప్రజలు క్షమించరని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. మన రాతలు తిరగరాసుకునే శక్తి మన చేతుల్లోనే ఉందన్నారు. రాష్ట్రంలో ఉంటే బానిసలుగా ఉండాలి, లేదంటే వదిలి పారిపోయే ఖర్మ ప్రజలకేంటని మిగతా 7లో



ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

- ఏసు ప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయం అని సీఎం జగన్ స్పష్టం
- నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమా, సహనం, దాతృత్వం, త్యాగంతో మెలగాలి : సీఎం జగన్

7 లో

ప్రజాపాలనపై నిర్ణయం



హైదరాబాద్, డిసెంబరు 24 (ఆంధ్రపత్రిక): ముఖ్యమంత్రి పదవి చేపట్టిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి తొలిసారి కలెక్టర్లతో సమావేశమయ్యారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం మిగతా 7లో

- కలెక్టర్లతో భేటీ అయిన సీఎం రేవంత్
- సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, తదితరులు..
- 28 నుంచి 6వ తేదీ వరకు రాష్ట్రంలో ప్రజాపాలన నిర్వహిస్తున్నట్టు వెల్లడి..
- ఆరు గ్యారెంటీలు వీలైనంత త్వరగా అమలు: సీఎం రేవంత్

అభివృద్ధి, అప్పులపై స్వేదపత్రం

- పొరపాట్లు సరిదిద్దుకుంటాం
- ఇది ఘోర అపజయం కాదు, ఇది కేవలం ఒక స్పీడ్ బ్రేకర్ మాత్రమే...
- ప్రతి గెలుపులోనూ.. ఓటమిలోనూ పాఠాలుంటాయి
- అభివృద్ధి, అప్పులపై 'స్వేదపత్రం' పవర్ పాయింట్ ప్రజంటేషన్...
- ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినా.. చెప్పుకోలేకపోయాం
- చేసిన మంచిని ప్రచారం చేసుకోలేకపోయాం..
- ఫలితాల వల్ల నిరాశకు గురి కాలేదు: కేటీఆర్



హైదరాబాద్, డిసెంబరు 24 (ఆంధ్రపత్రిక): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపైన మాజీ మంత్రి కేటీఆర్ ఆసక్తికర విశ్లేషణ చేసారు. 1.85శాతం ఓట్లతో తాము ఓడిపోయామన్నారు. అందులో ఏడెనిమిది సీట్లు నాలుగైదు వేల ఓట్ల మెజారిటీతో పోయాయని వివవరించారు. కాబట్టి ఇది ఘోర అపజయం కాదని, ఇది కేవలం ఒక స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని చెప్పుకొచ్చారు. ప్రతి గెలుపులో మిగతా 7లో

దారుణం

రెండు కార్లు ఢీ.. రెండు కుటుంబాల్లో ఐదుగురు మృతి

బాధితులు కర్ణాటక, మహారాష్ట్ర వారిగా గుర్తింపు

మృతి చెందిన వారిలో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు...

నారాయణపేట, డిసెంబరు 24 (ఆంధ్రపత్రిక): నారాయణపేట జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. జాతీయ రహదారిపై వేగంతో ఉన్న రెండు కార్లు ఒకదానినొకటి ఢీకొన్నాయి. ఈ ఘోర రోడ్డు ప్రమాదం కారణంగా మిగతా 7లో



శబరిమలకు పోటెత్తిన భక్తులు



భక్తుల సంఖ్య అధికంగా పెరగడంతో భారీగా ట్రాఫిక్ జామ్

పాదయాత్రగా వెళుతున్న భక్తులు...

రోజుకు లక్ష మందికిపైగా భక్తులు శబరిమలు రాక

భక్తుల కోసం 51 ప్రత్యేక రైళ్ల ఏర్పాటు

తిరువనంతపురం,డిసెంబరు 24: శబరిమలకు భక్తులు పోటెత్తుతున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచేగాక కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో భక్తులు వెళుతున్నారు. భక్తుల సంఖ్య అధికంగా పెరగడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో ఎరుమేలికి మిగతా 7లో



అష్టభుజి ఆకారంలో గర్భగుడి

వచ్చే ఏడాది జనవరి 22న ప్రారంభోత్సవం

ఎంత పెద్ద ప్రకృతి విపత్తు వచ్చినా 2,500 ఏళ్లు తట్టుకుని నిలబడేలా నిర్మాణం

ఆధ్యాత్మిక అనుభూతిని ఇచ్చేందుకు సహజ సిద్ధంగా రామ మందిరం

7 లో



ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

కశ్మీర్‌లో కలకలం

ఇటీవలే,370 ఆర్టికల్ రద్దుపై సుప్రీం కోర్టు విస్పష్టమైన తీర్పు యిచ్చింది. బిజెపి ప్రభుత్వానికి ఇది గొప్ప శక్తిని యిచ్చింది.మిగిలిన రాష్ట్రాల వలె జమ్మూకశ్మీర్‌లోనూ ఎన్నికలు నిర్వహించి, గెలిచి, తన సత్తా ఏమిటో చూపించుకోవాలనే బలమైన ఆలోచనలలో బిజెపి వుంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను (పి.ఒ.కె) కూడా ఏదో ఒక రోజు తిరిగి సాధిస్తామనే సంకేతాన్ని ఇచ్చే ప్రయత్నం చేసింది. అభివృద్ధి చూపి, శాంతిని నాటి, ప్రజాస్వామ్యాన్ని సుస్థిర పరచి,ఎన్నో ఏళ్ళ తమ ఆశయాలను సాధించగలమనే సందేశాన్ని దేశ ప్రజలకు, ముఖ్యంగా కశ్మీర్ ప్రాంతవాసులకు బలంగా అందించాలనే ఆలోచనలో ఆ పార్టీ అగ్రనాయకులు వున్నారు. సాధ్యాసాధ్యాలు, భవిష్య పరిణామాలు ఎలా ఉండనున్నా, నేటి కాలానికి తన సత్తా చూపాలనే కసి ఆ నాయకులలో ఉన్నట్లు కనిపిస్తోంది. మంచిదే. ఎన్నో ఏళ్ళ నుంచి అగ్నిగుండంలా, రావణ కాష్టంలా వున్న నేలపై తొలకరి జల్లులు కురిస్తే, కశ్మీర్ మాత కన్నీరు ఆగితే, పుడమి పులకిస్తే అంతకంటే ఇంకేం కావాలి? నరేంద్ర మోదీ ఏలుబడిలోని బిజెపి ప్రభుత్వంలో వరుసగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు, అత్యంత బలమైన రాజకీయశక్తిగా బిజెపి అవతరించింది. తిరుగులేని నాయకుడుగా నరేంద్రమోదీ వెలిగిపోతున్నారు. అన్నీ కలిసి వస్తే,2024 లోనూ గెలిచి, హ్యాట్రిక్ సాధించి, చరిత్ర సృష్టించాలని మోదీ చూస్తున్నారు. ఏ పార్టీయైనా, ఏ అగ్రనేతైనా కోరుకొనేది అదే. అది అత్యంత సహజమైన అంశం. అయోధ్య రామ మందిరం స్థాపన మొదలైనవి మోదీ సాధించిన విజయాలలో గొప్పవి. 370ఆర్టికల్ రద్దు అంశం కూడా అదే జాబితాలోకి చేరుతుంది. కాకపోతే,జరుగుతున్న ఘోరకలిని ఆపలేకపోతే ఫలితం శూన్యం. అభివృద్ధి కంటే ముందు జరగాల్సింది శాంతి స్థాపన. గతంలో కంటే ఉగ్రవాదుల దాడులు, భీభత్సం తగ్గుముఖం పట్టవచ్చు గాక! అది పూర్తిగా ముగియ లేదు. కశ్మీర్ పండితులు తిరిగి వారి మాతృభూమికి వచ్చే పరిస్థితులు అక్కడ నెలకొనలేదు. కొన్ని సంస్థలు, కొందరు వ్యక్తులు స్వేచ్ఛగా తిరగగలిగే వాతావరణం ఇంకా ఏర్పడలేదు. పోలీసులు, సైనికులే కాక, సామాన్యులు కూడా ఉగ్రవాద మూక చేసే దుశ్చర్యలకు బలి అవుతున్నారు. కశ్మీర్ పండితులు, హిందువులే కాదు, దళితులు, జైనులు, సిక్కులు కూడా ఉగ్రవాదానికి మూల్యం చెల్లిస్తూనే వున్నారు. సరిహద్దులు నివురుగప్పిన నిప్పులా వున్నాయి. జమ్మూ కశ్మీర్ లో జరుగుతున్న తాజా ఉగ్రవాద కాల్పులు భయాన్ని కలిగిస్తున్నాయి. రేపటి రోజుల పట్ల ఇంకా భయాన్ని పెంచుతున్నాయి. తాజాగా బారాముల్లా జిల్లాలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ క్రమంలో ఒక విశ్రాంత పోలీసు అధికారి దారుణంగా మరణించారు. కాల్పుల దమనకాండ శృతి మించి సాగింది. అసువులు బాసిన వ్యక్తి పేరు మహ్మద్ షఫీ మీర్. రిటైర్డ్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ (ఎస్పీ).పైగా ముస్లిం మతస్థుడు. ఉదయం పూట స్థానిక మసీదులో నమాజ్ చేసుకుంటూ వుంటున్న సమయంలో, కొందరు ఉగ్రవాదులు అతిదారుణంగా కాల్చి అయన ప్రాణాలు పొట్టనపెట్టుకున్నారు. గత నెలలో శ్రీనగర్ కు చెందిన ఓ పోలీస్ ఇన్స్పెక్టర్ పై విచక్షణా రహితంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఆ అధికారి తీవ్రంగా గాయపడ్డారు. చావుబతుకుల మధ్య కొట్లాడుతున్నారు. పూంచ్ సెక్టార్ లో దాదాపు 25 నుంచి 30మంది పాకిస్తాన్ ఉగ్రవాదులు నక్కివున్నట్లు భారత సైన్యం అంచనా వేసింది. మొన్న శుక్రవారం రాత్రి పలువురు ఉగ్రవాదులు భారీ ఆయుధాలతో అంతర్జాతీయ సరిహద్దును దాటేందుకు విఫల ప్రయత్నం చేశారు. కౌంటర్ ఆపరేషన్ లో ఒక ఉగ్రవాది మరణించాడని చెబుతున్నారు. ఈ తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఉగ్రవాదుల దాడులు అనేకసార్లు జరిగాయి. ఎంతో ప్రాణనష్టం జరిగింది. ఒక పక్కన పాకిస్తాన్ ఉగ్రవాదులు- ఇంకో పక్క చైనా సైనిక ముష్కరులు కశ్మీర్ లోయలో, సరిహద్దుల్లో అలజడి సృష్టిస్తూనే వున్నారు.అనేకమార్లు ఇరుపక్షాల మధ్య శాంతి చర్చలు జరిగినప్పటికీ, చైనా విషయంలో ఇంకా అగ్గి ఆగలేదు. జమ్మూ,కశ్మీర్,లడాఖ్ విషయంలో మనకు చైనా,పాకిస్తాన్ ఇద్దరూ శత్రువులే. ఇద్దరి ఉమ్మడి ఎజెండా ఒకటే.భారత భూభాగాన్ని ఆక్రమించాలి,మన సంపదను దోచెయ్యాలి.సరిహద్దుల్లో ఒకరు కాస్త తగ్గినప్పుడు ఒకరు విజృంభించడం, ఒకరు రెచ్చిపోతున్నప్పుడు ఇంకొకరు శాంతి మంత్రం జపించడం మనం గమనిస్తున్న తంతు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో అధికారం దక్కించుకున్న ఆనందాన్ని, పార్లమెంట్‌లో జరిగిన తాజా భద్రతా వైఫల్యం ఘటన మింగేసింది. దేశ రాజధానిలో, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పార్లమెంట్ భవనంలో భద్రత కాపాడుకోలేని బిజెపి ప్రభుత్వం, జమ్మూ కశ్మీర్ ప్రజలకు రక్షణ ఏ మేరకు కల్పిస్తారు? అనే ప్రశ్నాయుధాలను సంధించే అవకాశం విపక్షాలకు అధికార పక్షం అందించింది. అయోధ్యలో రామమందిరం సిద్ధమవుతున్న వేళ భద్రతపై చాలా అప్రమత్తంగా ఉండడం చారిత్రక అవసరం. చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టండి... అన్న చందాన ఉగ్రవాదంలో సంభవిస్తున్న ఏ చిన్న పరిణామాన్ని తేలికగా తీసుకోరాదు. జమ్మూ కశ్మీర్ వంటి సున్నితమైన ప్రాంతాలలో చిన్న అలజడి కూడా జరుగరాదు. ఒక్క రక్తపు బిందువు కూడా రాలరాదు.దేశ అభివృద్ధితో పాటు, శాంతి స్థాపన,ప్రజల్లో ధైర్యాన్ని నింపడం ఏలికల ప్రధాన బాధ్యతలు. ఆ దిశగా నరేంద్రమోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అభిలషిద్దాం.

బందరు భీష్మాచార్యుడు
కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడు


ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగారు. గాంధీజీ ప్రారంభించిన ఉద్యమాల్లో పాల్గొని అరెస్టు కావటం, జైలు జీవితం గడపటం లాంటి వాటికే పరిమితం కాకుండా న్యాయవాది వృత్తిని కూడా వదులుకున్నారు. పదవులు పొందటం కోసం నాయకులు వెంపర్లాడుతుంటారు. లక్షలు, కోట్లు ఖర్చు పెడుతుంటారు. అలాంటి ఖర్చులు పెట్టకుండా శాసనమండలి సభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా నియమితులై ప్రజాసేవ కొనసాగించారు. పలు సంస్థల్లో కీలక పదవులు నిర్వర్తించారు. వీటన్నింటికి మించి శతాధిక సంవత్సరాలు జీవించారు. 'బందరు భీష్మాచార్యులు'గా కీర్తి గడించారు కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడు. కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడు 1901 డిసెంబరు 25న జన్మించారు. కృష్ణాజిల్లా, గుడివాడ తాలూకా లోని ఎలకుర్రు (దేశోద్ధారక బిరుదాంకితులు కాశీనాథుని నాగేశ్వరరావు గారి స్వస్థలం) గ్రామం వీరి జన్మస్థలం. తల్లి త్రిపురాంబ, తండ్రి అల్లమయ్య అయ్యవారు. వీరిది ఆరాధ్యుల కుటుంబం. అక్షరాభ్యాసం ఎలకుర్రు గ్రామంలోనే జరిగింది. ప్రాథమిక విద్య కొనసాగింపు దశలోనే, ఏడవ ఏటనే తల్లిదండ్రులు మకాం మచిలీపట్నానికి మార్చారు. తదుపరి విద్య మచిలీపట్నంలో కొనసాగింది. అల్లమయ్య అయ్యవారు మచిలీపట్నం బుట్టాయిపేటలో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. హైస్కూలు విద్య హిందూ హైస్కూలులో, యఫ్.ఎ. (ఇంటర్మీడియట్) నోబుల్ కళాశాలలో పూర్తి చేశారు. అటు తర్వాత మద్రాసు వెళ్లి 'లా' చదివి న్యాయవాది పట్టా అందుకున్నారు. ప్రాక్టీసు కూడా మద్రాసులోనే ప్రారంభించాలని మొదట్లో అనుకున్నారు. తల్లిదండ్రుల కోరిక మేరకు మచిలీపట్నం వచ్చి 1927లో ప్రాక్టీసు ప్రారంభించారు. పూర్ణ మల్లికార్జునుడు బాల్యం నుంచి సేవా కార్యక్రమాల పట్ల ఆపేక్ష కలిగి ఉండేవారు. మచిలీపట్నంలో చదివే రోజుల్లోనే మహాత్మాగాంధీ ఉపన్యాసం విని స్వాతంత్ర్య భావాలను మదిలో నింపుకున్నారు. న్యాయవాదిగా కొనసాగుతున్న కాలంలోనే ఉప్పు సత్యాగ్రహం, వ్యక్తి సత్యాగ్రహాల్లో పాల్గొన్నారు. అరెస్టయ్యారు. ఆరు నెలల జైలు శిక్షతో పాటు 500 రూపాయల జరిమానా విధించింది న్యాయస్థానం. జరిమానా చెల్లించటానికి మల్లికార్జునుడు సమ్మతించలేదు. అందుకు శిక్షగా మరో ఐదు వారాలు అదనం గా జైలులో గడపవలసి వచ్చింది. జైలులో ఉన్న కాలంలో పలువురు స్వాతంత్ర్య సమరయోధులతో పరిచయాలు కలిగాయి. విడుదల అనంతరం న్యాయవాదిగా కొనసాగుతూనే ప్రజాసేవ పట్ల దృష్టి సారించారు. అలా కొనసాగుతున్న కాలం లో గాంధీజీ "వృత్తులు మానండి. స్వాతంత్ర్య సమరంలో పాల్గొనండి" అని పిలుపు నివ్వడంతో న్యాయవాది వృత్తిని వదిలేసి స్వాతంత్ర్య ఉద్యమాల్లో ఉధృతంగా పాల్గొని ప్రజల్ని చైతన్య పరచేవారు.



"న్యాయవాది వృత్తి ద్వారా డబ్బు సంపాదించగలను. ప్రజాసేవ చేయలేను. ప్రజాభిమానం పొందలేను. అంతేకాదు, స్వాతంత్ర్య సముపార్జన కోసం నా వంతు కృషి చేయటానికి న్యాయవాది వృత్తి అడ్డు తగులుతుంది. అందుకే దాన్ని వదిలేశాను" అని గర్వంగా ప్రకటించుకున్నారు. మచిలీపట్నంలో న్యాయవాది వృత్తి చేపట్టిన తొలి దశలోనే 1927లో కాంగ్రెసు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. మచిలీపట్నం కాంగ్రెసు పార్టీ అధ్యక్షునిగా, జిల్లా కాంగ్రెసు పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1937 నాటికి పార్టీలో మంచి గుర్తింపు పొందారు. ప్రజాసేవలో అహర్నిశలూ శ్రమించటమే ఆ గుర్తింపుకు ప్రధాన కారణం. గాంధీజీ పిలుపు మేరకు 1937లో న్యాయవాది వృత్తిని వదులుకున్నా, మరో అపురూప అవకాశం అంది వచ్చింది. అప్పటికి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడలేదు. ఆంధ్ర ప్రాంతం మొత్తం మద్రాసు రాష్ట్రంలో భాగంగా కొనసాగేది. అప్పటి శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు కూడా మద్రాసు రాష్ట్రంలోని వారుగానే చలామణి అయ్యేవారు. అలాంటి దశలో పూర్ణ మల్లికార్జునుడు శాసనమండలి సభ్యునిగా 1937లో నియమితులయ్యారు. 1940 వరకూ ఆ పదవిలో కొనసాగుతూనే ప్రజాసేవ చేసేవారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించటం, 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కావటంతో ఉద్యమాలతో అవసరం లేకుండా పోయింది. ప్రజాసేవకే పరిమితమై ఉన్న మల్లిఖార్జునుడికి అప్పుడు మరో అవకాశం అంది వచ్చింది. 1953లో బందరులోని జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటరుగా బాధ్యతలు చేపట్టారు. 1937లో పక్కన పెట్టిన 'లా' పుస్తకాలు పట్టుకొని 1962 వరకూ పబ్లిక్ ప్రాసిక్యూటరుగా బాధ్యతలు నిర్వర్తిం చారు. మళ్ళీ ప్రజాసేవలోనే కాలం గడిపేవారు. అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు డా,నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి వంటి వారితో సన్నిహితంగా మెలగటమే కాక, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వద్దకు అపాయింట్ మెంట్ లేకుండా నేరుగా వెళ్లి మాట్లాడి వచ్చేవారని ప్రచారం కూడా జరిగింది. ప్రజాసేవలో కొనసాగుతూ కాంగ్రెసు పార్టీ అతిరథ మహారథులతో సన్నిహితంగా మెలిగే పూర్ణ మల్లికార్జునుడు మరో అపూర్వ అవకాశం అందిపుచ్చు కున్నారు. 1966లో రాజ్యసభ సభ్యునిగా నియమితులై 1972 వరకూ పార్లమెంటుకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయన కోరుకోకుండా ఇలా పాలనాపరమైన పదవులు రావటానికి వారు చక్కటి నిర్వచనం ఇచ్చేవారు: "ప్రజాసేవ అంటే ప్రజలకు అందుబాటులో ఉండడం. వారి సమస్యలపై స్పందించి పరిష్కార ప్రయత్నాలు చేయటం, చట్టసభల్లో ప్రజా ప్రతినిధులుగా వ్యవహరించటం. అలా ముందుకు సాగినప్పుడే ప్రజాసేవకుడు అనిపించుకుంటారు" అనేవారు. అలాంటివన్నీ వారిలో పుష్కలంగా ఉండటం వల్లనే అనేక ఇతర పదవుల్లో కూడా ఆయన కొనసాగారు. మచిలీపట్నంలో హిందూ కళాశాలకు మంచి పేరుంది. దానికి అనుబంధ సంస్థలు ఉన్నాయి. వాటికి కమిటీ అధ్యక్షులుగా పూర్ణ మల్లికార్జునుడు దీర్ఘకాలం పని చేశారు. మచిలీపట్నంకు సమీపంలోని 'చిట్టిగూడు'లోని నరసింహ సంస్కృత కళాశాల అధ్యక్షులుగా కూడా దీర్ఘ కాలం కొనసాగారు. మచిలీపట్నంలోని వేద విద్వత్ పరిషత్, వేద పాఠశాలల అధ్యక్షునిగా కూడా సేవలందించారు. మచిలీపట్నంలో సరస్వతీ కళా సమితి అభివృద్ధికి, చిత్ర కళా సంసద్ ఏర్పాటుకు అవిరళ కృషి సల్పారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాలకే వారి సేవలు పరిమితం కాలేదు. ఆంధ్ర విశ్వవిద్యాలయం, నాగార్జున విశ్వ విద్యాలయం సిండికేట్ సభ్యులుగా కూడా సేవలందించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల కమిటీ సభ్యులుగా కూడా కొనసాగారు. 'భారత రాజ్యాంగ నిర్మాణ సభ, "భారత దేశ ఆర్థిక వ్యవహారాలు", "ఖాదీ సిద్ధాంతం", "గాంధీజీ నిర్మాణ సిద్ధాంతం", "గాంధీజీ నిర్మాణ కార్యక్రమం", "సూక్తి మాలిక" వంటి అపురూప గ్రంథాలు రచించారు. ఖద్దరు ధారిగా, నిరాడంబరుడిగా జీవిస్తూ 'నమకం-చమకం' పారాయణం చేసేవారు. దైవరాధకులైనా, ప్రజాసేవకులైనా నిరుపేదగా జీవితం ముగించారు. బందరు బుట్టాయిపేటలోని ఆయన పేరున ఉన్న ఒక వీధి, ఆయన కట్టించిన ఒక దేవాలయం మాత్రమే వారి గుర్తులుగా మిగిలా యి. రాజ్యసభకు కూడా రిక్షాలోనే ప్రయాణించిన పొదుపరి. ఒక ఇంటిని కూడా నిర్మించుకోలేని దురదృష్టవంతుడు. బందరు భీష్మాచార్యునిగా పేరుగాంచిన కాశీనాథుని పూర్ణ మల్లికార్జునుడు 2003లో శివైక్యం చెందారు. -దాసరి ఆళ్వారస్వామి

బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం
వ్యవస్థాపకుడు మాలవ్య

భారతదేశ వాసులచే మహాత్ముని'గా గౌరవించ బడిన మహా మనీషి జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ. అలాంటి గాంధీ చేతే-మహామాన బిరుదు పొందిన నేత పండిట్ మదన్ మోహన్ మాలవ్య.మదన్ మోహన్ మాలవ్య (1861-1946) భారతీయ విద్యావేత్త, రాజకీయవేత్త. భారతీయ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న సమరయోధుడు. ఆయన "పండిట్ మదన్ మోహన్ మాలవీయ"గా కూడా సుపరిచితుడు. ఆయన "మహాత్మా"గా కూడా గౌవరింప బడ్డాడు. మాలవ్య1915లో బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం వ్యవస్థాపకుడు. వారణాసి లో ఈ విశ్వ విద్యాలయాన్ని స్థాపించాడు. భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షునిగా నాలుగు సార్లు పనిచేశాడు. 1861, డిసెంబర్ 25 తేదిన అలహాబాదులో మూనాదేవి, బ్రిజ్‌నాథ్ దంపతులకు జన్మించిన మదన్ మోహన్ మాలవ్య పూర్వీకులు మధ్యప్రదేశ్‌లోని మాల్వా ప్రాంతం నుండి వలస వచ్చారట. అందుకే ఆయన ఇంటి పేరు కూడా మాలవ్యగా సార్థకమైంది. ఆయన అసలు ఇంటి పేరు చతుర్వేది. మాలవ్యాలు బెనార్స్ లోని అగర్వాల్ వర్తకులకు ఇంటి పురోహితులుగా ఉన్నారు. ఆయన తండ్రి సంస్కృత గ్రంథములను అభ్యసించేవాడు. ఆయన శ్రీమద్భాగవతమును చెప్పి ధనం సంపాదించేవాడు. మాలవ్య సంప్రదాయకంగా రెండు సంస్కృత పాఠశాలలో విద్యాభ్యాసం చేశాడు. ఆ తరువాత ఆయన ఆంగ్ల పాఠశాలలో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించాడు. పాఠశాల రోజుల నుండే మకరంద్ అనే కలంపేరుతో కవిత్వం రాయడం ప్రారంభించాడు మాలవ్య. 1879లో ముయిర్ సెంట్రల్ కాలేజీ నుండి మెట్రిక్యులేషన్ పూర్తి చేశాడు. ఆ కళాశాల ప్రస్తుతం అలహాబాదు విశ్వ విద్యాలయంగా ప్రసిద్ధి చెందినది. మాలవ్యా కలకత్తా విశ్వవిద్యాలయం నుండి బి.ఎ. లో పట్టభద్రులైనాడు. సంస్కృతం లో ఎం.ఎ చేయాలనుకున్నప్పటికీ ఆయన కుటుంబ పరిస్థితులు సహకరించలేదు. తర్వాత ఉపాధ్యాయునిగా తన జీవితాన్ని మొదలు పెట్టాడు. అంతకు ముందే ఆయన 'ది ఇండియన్ ఒపీనియన్' అనే పత్రికకు సబ్ ఎడిటర్‌గా పనిచేశాడు. అలాగే న్యాయ శాస్త్రంలో కూడా పట్టా పొందాడు. 1907లో మాలవ్య స్వయంగా 'అభ్యుదయ' అనే వార్తాపత్రిక ప్రారంభించాడు. 1909లో అలహాబాదు నుండి వెలువడుతున్న ఆంగ్ల పత్రిక లీడర్పత్రికను స్థాపించాడు. ఆయన 1924 నుండి 1946 వరకు హిందూస్థాన్ టైమ్స్‌కు చైర్మన్‌గా ఉన్నాడు. ఆయన సేవలు 1936లో హిందీ ఎడిషన్ ప్రారంభానికి ఉపయోగ పడ్డాయి. 1908లో బ్రిటీష్ ప్రభుత్వం పత్రికలపై ఆంక్షలు విధించినప్పుడు.. వాటికి వ్యతిరేకంగా అలహాబాద్‌లో అఖిలభారత కాన్ఫరెన్సును నిర్వహించాడు. 1922లో హిందు మహాసభ అధ్యక్షుడుగా పనిచేశాడు. "సత్యమేవ జయతే" అనే నినాదాన్ని తొలినాళ్లలో ప్రాచుర్యంలోకి తీసుకొచ్చింది మాలవ్యనే. మాలవ్య భారత జాతీయ కాంగ్రెస్ కు అధ్యక్షునిగా నాలుగు సార్లు (1909,1913,1919,1932) పని చేశాడు. ఆయన 1934లో కాంగ్రెస్ ను విడిచిపెట్టాడు. హిందూ మహాసభలో ముఖ్యమైన నాయకునిగా కూడా ఉన్నాడు. 1931లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మహాత్మా గాంధీతో కలిసి కాంగ్రేసు పార్టీకి ప్రాతినిధ్యం వహించాడు. 1922 లో చౌరీ చౌరా దాడుల ఘటనలో మరణశిక్ష పడిన 225 మంది స్వాతంత్ర్య సమరయోధులు, సాధారణ ప్రజానీకం తరపున వాదించి వారిలో 153 మందికి ఆ శిక్ష పడకుండా కాపాడ గలిగాడు. గంగా నది పరిరక్షణ కోసం 'గంగా మహాసభ' పేరుతో ఉద్యమాన్ని కూడా లేవదీశాడు మాలవ్య. భారతీయ స్కౌట్స్ మరియు గైడ్సు వ్యవస్థాపకులలో మాలవ్య ఒకడు. బ్రిటీష్ నియంతల రాజ్యానికి ఊతమిచ్చేందుకు ప్రారంభించిన సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా గళం విప్పాడు. బ్రిటిష్ రాజ్యంలో భారత భవిష్యత్తును నిర్ధారించడానికి ఏర్పాటైన సైమన్ కమీషన్ ను వ్యతిరేకించడానికి లాలా లజపతి రాయ్, జవహర్ లాల్ నెహ్రూ ఇంకా ఇతర స్వాతంత్ర సమర యోధులతో కలిశాడు. 1931లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మహాత్మా గాంధీతో కలిసి కాంగ్రేసు పార్టీకి ప్రాతినిధ్యం వహించాడు. "సత్యమేవ జయతే" అనే నినాదాన్ని వ్యాపింపచేసాడు. ఆయన గొప్ప విద్యావేత్త, కర్మయోగి, భగవద్గీతను అనుక్షణం అనుసరించడానికి ఇష్టపడే వాడు. సమకాలిక నాయకుల వలే కులమత భేదములను పోగొట్టడానికి ప్రయత్నించాడు. 1932 ఆగష్టులో జరిగిన




రెండవ రౌండు టేబులు సమావేశం తరువాత రామ్సే మెక్డొనాల్డ్ ప్రధాన మంత్రిగా ఉన్న బ్రిటిషు ప్రభుత్వం, బి.ఆర్.అంబేద్కర్ ప్రతిపాదన మేరకు బ్రిటిషు ప్రభుత్వం కమ్యూనల్ అవార్డును తీసుకొచ్చింది. ప్రభుత్వం అల్ప సంఖ్యాక మతస్తులకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేయడం ఈ అవార్డు లక్ష్యం. అయితే ముస్లిములు, సిక్కులతో పాటు, దళితులను కూడా అల్ప సంఖ్యాక మతస్తులుగా ఈ అవార్డు ప్రకటించింది. అయితే మహాత్మా గాంధీ దీన్ని వ్యతిరేకించాడు. దళితులను విడదీస్తే హిందూ మతం విచ్ఛిన్నం అవుతుందని భావించి, అందుకు నిరసనగా గాంధీ పూనాలోని ఎరవాడ జైల్లో నిరాహారదీక్ష చేపట్టాడు. కాంగ్రెసు నాయకులు గాంధీ వాదనకు మద్దతు తెలిపారు. ఆ సమయంలో అంబేద్కరు ఎరవాడ జైల్లో గాంధీతో చర్చలు జరిపాడు. వారి చర్చల ఫలితంగా వెలువడిందే పూనా ఒప్పందం. 1932లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రతిపాదించిన పూనా పాక్ట్ అగ్రిమెంట్ పై ఆయనతో కలిసి మాలవ్య సంతకం చేశాడు. మాలవ్య బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడు. వారణాసిలో ఈ విశ్వ విద్యాలయాన్ని స్థాపించాడు. ఇది ఆసియాలోనే అతిపెద్ద రెసిడెన్షియల్ విశ్వ విద్యాలయం, ప్రపంచంలోనే పెద్ద విశ్వ విద్యాలయం. ఇందులో 12,000 లకు పైగా విద్యార్థులు కళలు, విజ్ఞానశాస్త్రము, ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీలలో విద్యనభ్యసిస్తున్నారు. మాలవ్య ఆ విశ్వ విద్యాలయానికి వైస్ ఛాన్సలర్‌గా 1919 నుండి 1938 వరకు పనిచేశాడు. జీవితకాలం మొత్తం బ్రహ్మచారిగానే గడిపిన మాలవ్య 1946 నవంబరు 12 (వయసు 84)న బనారస్ మరణించాడు. డిసెంబర్ 24,2014న మదన్ మోహన్ మాలవ్యను ఆయన మరణాంతరం భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక అవార్డు భారతరత్నకు వరించింది.

-రామ కిష్టయ్య సంగన భట్ల

తెలుగు తనానికి నిర్వచనం తుమ్మల సీతారామ మూర్తి

.అచ్చ తెలుగు మాటలతో అంద మైన పద్యాలు అల్లగలిగిన ఆధు నిక కవుల్లో ఆయనను మించిన వారు లేరంటె అతిశయోక్తి కాదు. కవిగా, పండితుడిగా, తనకు తానే తీర్చిదిద్దుకొన్న ప్రతిభాశాలి ఆయన. భాషాపరంగా ఆయన సంప్రదాయ బద్ధుడైనా భావనా పరంగా ఆధునికులు. అచ్చమైన గాంధేయవాది. తెలుగుదనం మూర్తీభవించిన, తెలుగు భాషాను రక్తి కలిగిన జాతీయోద్యమ కవి. ఆయనే అభినవ తిక్కన బిరు దాంకితుడు తుమ్మల సీతారామ మూర్తి. సౌమ్యశీలి, నిరాడం బరుడు, గాంధేయ వాది, తెలుగు రైతుబిడ్డ, ఆధునిక పద్య కవుల్లో అన్నింటా ముందుండి తెలుగు భాషానురక్తి కలిగిన మహా కవి.తుమ్మల సీతారామమూర్తి 1901 డిసెంబర్ 25 న గుంటూరు జిల్లా చెరుకుపల్లి మండలంలోని కావూరు గ్రామంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు చెంచమాంబ, నార య్య. తాడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రి, దువ్వూరి వెంకటరమణ శాస్త్రి వంటి ప్రముఖుల వద్ద విద్యనభ్యసించారు. "మహాత్ముని ఆస్థానకవి" అని కట్టమంచి రామ లింగారెడ్డితో పలికించుకున్న తుమ్మల, ఆత్మకథ, మహాత్మ కథ వంటి ఆదర్శ ప్రౌఢ కావ్యాలు, ఆత్మార్పణము, రాష్ట్ర గానము, ఉదయ గానము, పఠిగ పంట, పైర పంట, శబల, సమదర్శి, నా కథలు వంటి సామాజిక కవిత్వాన్ని అందించారు. 1930లో ఆయన ఆంధ్ర విశ్వ విద్యాలయము నుండి ప్రథమ శ్రేణిలో ఉభయ భాషా ప్రవీణ పట్టాను అందుకున్నారు. చదువు పూర్తయ్యాక, తన స్వగ్రామం కావూరు లోని తిలక్ జాతీయ పాఠ శాలలో 1924 నుండి 1929 వరకు ఉపాధ్యాయుడిగా పని చేసారు. 1930 నుండి 1957 వరకు గుంటూరు జిల్లా బోర్డులోని దుగ్గి రాల, బాపట్ల, నిడుబ్రోలు, అప్పికట్ల ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యా యుడిగా పనిచేసారు. 1920 - 1930 మధ్య కాలంలో కాంగ్రెసులో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1922లో జైలుశిక్ష అనుభవించారు. 1928లో తుమ్మల 'ఆత్మార్పణము' అనే కావ్యాన్ని రచించారు. 1938 లో 'సోదరా లెమ్ము, నీ హక్కులందు కొమ్ము' అని ఆంధ్ర రాష్ట్ర సిద్ధి కోసం తన 'రాష్ట్ర గానం' ద్వారా తెలుగు వారిని వెన్ను తట్టి లేపారు.



తెలుగు వారి పూర్వవైభవాన్ని ఎలుగెత్తి చాటి ప్రత్యేక రాష్ట్ర సాధనకు ప్రబోధించారు. 1840లో ధర్మజ్యోతి అనే ఒక గాథను,1943లో 'పఠిగి పంట', 1950లో గాంధీజీ ఆత్మ కథకు పద్య అనువాదమైన 'ఆత్మకథ'ను రచించారు. 1953లో 'ఉదయగానం' గావించారు. 1955లో 'శబిల' అనే ఖండ కావ్యాల సంపుటిని వెలువ రించారు. తెలుగు సాహిత్య సరస్వతికి శిరోభూషణమైన 'సంక్రాంతి తలపులు' ఈ సంపుటి లోనివే. 1957లో 'గీతాధర్మము' పేరుతో భగవద్గీతకు అనువాదం చేశారు. భర్తృహరి నీతి శతకాన్ని 'తెలుగు నీతి' పేరుతో తెనిగించారు. 'సర్వోదయ' సిద్ధాంతాన్ని విశదీ కరిస్తూ 1960లో 'సర్వోదయ గానం' చేశారు. 1963లో తన అభిరు చులు, ఆదర్శాలు, అనుభవాలు వెల్లడి చేస్తూ 'నేను' అనే కావ్యాన్ని,1964లో 'పైరపంట', 1967లో ఆదర్శ ప్రాయులైన కొందరు త్యాగ ధనుల గుణగణాలను విశదీకరిస్తూ 'సమదర్శి' రచించారు. తుమ్మల కవిత్వంలో గ్రామీణ జీవిత, ఆంధ్రత్వ, భారతీయత్వ, విశ్వమానవత్వ లక్షణాలుంటాయి. ఆయనది ప్రధానంగా ధర్మ ప్రబోధ నాత్మక కవిత్వం. తాను తెలుగు వాడననే అభిమానం ఆయనలో ఎక్కువ. తెలుగు జాతి, తెలుగు భాష, తెలుగు చరిత్ర, తెలుగు సంస్కృతి అంటే పులకించి పోయే వారాయన. కాల్పనిక వాదం, మానవీయత, దేశభక్తి అనే మూడు ప్రధాన అంశాలతో సీతారామ మూర్తి గారు తన రచనలను కొనసాగించారు. అనేక నాటకాలు, హరికథలు కూడా రచించారు. తెలుగు భాషా సాహిత్యాలకు ఆయన చేసిన సేవలను కీర్తిస్తూ, ఘన సన్మానం చేసి 'అభినవ తిక్కన' అనే బిరుదును ఇస్తే, వినయ పూర్వకంగా, తాను తిక్కన అంత ఘనుణ్ణి కాదని, 'తెలుగు భాషకు సేవకుడను' అనే అర్థం వచ్చేలా 'తెనుగు లెంక' అని పేరు పెట్టుకున్న మహాకవి తుమ్మల సీతారామమూర్తి చౌదరి. రైతు జీవితానికి కావ్య గౌరవం కల్పించి, తెలుగు నుడికారానికి ప్రాణంపోసి, తెనుగు దనానికి నిర్వచనంగా నిలిచిన తుమ్మలను కొంగర జగ్గయ్య 'కళా తపస్వి'గా సంభావించారు. ఒకనాడు వెండి తెర నాయకుడైన చిత్తూరు నాగయ్యకు తుమ్మల అభిమాన కవి. 1949 నిడుబ్రోలులో - గజారో హణము, గండ పెండేరము, కనకాభిషేకము, సువర్ణ కంకణము 1960లో అఖిల భారత తెలుగు రచయితల మహాసభ సత్కారముబీ 1967లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యత్వ ప్రదా నముబీ 1969లో కేంద్ర సాహిత్య అకాడమీ బహు మానముబీ 1969లో ఆంధ్ర విశ్వ విద్యాల యము "కళాప్రపూర్ణ" బిరుదుతో సత్కారము 1984 మద్రాసులో శ్రీ ఎల్.వి.రామయ్య చారిటీస్ జాతీయకవి అవార్డుబీ 1985 లో నాగార్జున విశ్వ విద్యాలయం నాగార్జున విశ్వ విద్యాలయము "డాక్టర్ ఆఫ్ లెటర్స్" (డి.లిట్) బిరుదుతో సత్కారము పొందారు. నాటి యువ కవులను ఉద్దే శించి...వచనము గేయము ఆధారముగా చేసుకొని యువ కవులు వ్యవహారిక భాషలో కవిత్వము వ్రాయుచున్నారు. వీరిలో శ్రీశ్రీ వంటి సిద్ధహస్తులు కొందరున్నారు. భాషా మార్గము ఏద్కెనను రచయిత లోతుగా సాహిత్య కృషి చేసినపుడే పది కాలాల పాటు అది చరిత్రలో నిలుచును. మా తరం వారు చదివినంత గట్టిగా నేటి యువతరం కావ్య పఠనం చేయడం లేదు. పత్రికల నిండా ఏదో రాస్తున్నారు.' అని తుమ్మల వ్యక్త పరిచిన అభిప్రాయం నేటికీ అక్షరాలా వాస్తవమని అనిపించక మానదు.1990 మార్చి 21 న గుంటూరు జిల్లా బాపట్ల మండలంలోని అప్పికట్ల గ్రామాలో తుమ్మల సీతారామమూర్తి మరణించారు. ఇరవ్కై నాలుగు వేల పద్యాలు వ్రాసినా, ఆయన సాహిత్యం నిరాదరణకు గురవడం శోచనీయం. విద్యార్థులకు పాఠ్యాంశంగా ఆయన రచనలు ఉండక పోవడం తెలుగు సాహిత్యాభిమానులకు బాధాకరం.

తెదేపా తీర్థం పుచ్చుకున్న కర్లపాలెం వైసీపీ మైనార్టీ నాయకులు

సాదరంగా స్వాగతం పలికిన నరేంద్ర వర్మ



బాపట్ల ప్రతినిధి డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) : బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం ముస్లిం వర్గానికి చెందిన 200 మంది వైకాపా ను వీడి తెదేపా లోకి వచ్చారు.ఆదివారం కర్లపాలెం తెదేపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ వేగేసన నరేంద్ర వర్మ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెగేసన వర్మ మాట్లాడుతూ కర్లపాలెం లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక మైనార్టీ లకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు.ముస్లిం వర్గం ప్రజలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటుం దనీ అన్నారు.గడచిన నాలుగున్నర ఏళ్ల కాలంలో ఇక్కడ ముస్లిం వర్గానికి ప్రభుత్వం చేసింది శూన్యం అన్నారు.తమ రాజకీయాల కోసమే ఇక్కడ ముస్లిం యువతను వైసీపీ నాయకులు ఉపయోగించుకున్న ట్లు పేర్కొన్నారు.షాది ముబారక్ పథకం అమలు చేయడానికి తాత్సారం చేయడం వలన వారికి అన్యాయం జరిగిందన్నారు.అలాగే ఈ పథకం వర్తింపు అర్హతగా పది తప్పక చదవాలి అని నిబంధన పెట్టడం వలన ఎందరికో ప్రతిఫలం లేకుండా పోయిందని చెప్పారు. ముస్లిం మైనార్టీల కోసం తేదీపా ప్రభుత్వం ఎన్నో పథకాలు అందించిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ ప్రజల కోసం పూర్తిస్థాయిలో పథకాలను తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

26న గ్రూప్ 2 ఉచిత అవగాహన సదస్సు



బాపట్ల ప్రతినిధి డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) : భారత విద్యార్థి ఫెడరేషన్ , జన విజ్ఞాన వేదిక జే వి వి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యూ టీ ఎఫ్ ఆధ్వర్యంలో గ్రూప్ 2 ఉచిత అవగాహన సదస్సును డిసెంబర్ 26 న బాపట్ల శ్రీ భావపురి విద్యాసంస్థల నందు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి విద్యావేత్త, కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు చే ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా ఆదివారం శ్రీ భావపురి విద్యాసంస్థల నందు బాపట్ల మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో విడుదల చేసిన గ్రూప్ 2 నోటిఫికేషన్ నిరుద్యోగ అభ్యర్థులకు వరం లాంటిదని ఎంతోకాలంగా నిరీక్షిస్తూ ఇప్పుడు ఎవరైతే గ్రూప్ 2 కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు ఉన్నారో వారందరికీ ఉపయోగపడే విధంగా ఈ అవగాహన సదస్సు పెట్టడం అభినందనీయమని అన్నారు. ఎగ్జిక్యూటివ్ నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు వందల సంఖ్యలో ఉన్నాయని వారందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభ్యర్థులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.శ్రీ భావపురి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు బావపురి విద్యా సంస్థలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తమ విద్యా సంస్థల్లో ఎమ్మెల్సీ లక్ష్మణరావు గ్రూప్ 2 అవగాహన సదస్సుకు విచ్చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.బాపట్ల జిల్లా పరిసర చుట్టుపక్కల ఉన్న నిరుద్యోగులందరూ ఈ అవగాహన సదస్సులో పాల్గొనాలని పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ – ఆంధ్రుల సామాజిక, ఆర్థిక చరిత్ర అనే 100 పేజీల పుస్తకాన్ని ఉచితంగా అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు,మాట్లాడుతూ ఎమ్మెల్సీ లక్ష్మణరావు పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడంతో పాటు అభ్యర్థుల్లో మనోధార్యాన్ని నింపడం కోసం ఎంతో స్ఫూర్తి దాయకంగా ప్రసంగిస్తారని అభ్యర్థులందరూ ఈ అవగాహన సదస్సులో పాల్గొని గ్రూప్ 2పరీక్షలో మెరిట్ సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు.జిల్లా కార్యదర్శి సురేష్ జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు భాస్కరరావు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య, సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, యూటీఎఫ్ బాపట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి బొంతగొర్ల కోటేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

కారంపూడి గ్రోమోర్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు



గుంటూరు సిటీ, డిసెంబర్ 23(ఆంధ్రపత్రిక): దేశానికి అన్నం పెట్టె అన్నదాతలు సుభిక్షంగా ఉన్నప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని, అన్నదాతను గౌరవంగా చూసుకోవడం తో పాటు గౌరవించుకోడం మన సంప్రదాయం అని ఏరియా మేనేజర్ షేక్ జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు. జాతీయ రైతు దినోత్సావం సందర్భంగా శనివారం శుభాకాంక్షలు తెలిపారు. గ్రోమోర్ సెంటర్ నందు ఉత్తమ రైతులుగా నిలిచిన వారిని వారు సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ వ్యవసాయం అనే పదంలోనే సాయం ఉందని, అగ్రికల్చర్ అనే పదంలో కల్చర్ ఉందని అన్నారు. ప్రజలకు సహాయం చేస్తూ, కల్చర్ నేర్పి, ఆకలి తీర్చేందుకు నిరంతరం శ్రమిస్తూ కష్టనష్టాలు ఎదుర్కొంటూ పుడమి తల్లి సేవ లో తరిస్తున్న రైతన్నలు త్యాగధనులని వారి కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ సాంబశివరావు, కారంపూడి సర్పంచ్ ప్రమీల బాయ్ తేజ నాయక్, జడ్పిటిసి షేక్ షఫీ , మండలంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

పేద క్రైస్తవులకు నిజాం క్రిస్మస్ తోఫా



పీవీ పాలెం డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక): క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ తోఫా అందించారు చం దో లు తెదేపా నాయకులు నిజాం.ఆదివారం చండోలు గ్రామంలో నిర్వహించిన తోఫా పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి వేగేసిన నరేంద్ర వర్మ పాల్గొని ఆయన చేతుల మీదుగా తోఫ పంపిణీ చేశారు.గ్రామంలోని 800 కుటుంబాలకు తోఫా పంపిణీ జరిగింది.తోఫాలో కిలో బాస్మతి బియ్యం, ఉల్లిపాయలు 3 కిలోలు, లీ టర్ నూనె, కేజీ సేమియా ప్యాకెట్,బిర్యానీ దినుసులు,బెల్లం,చిన్న ఉల్లిపాయలు,తోఫాలో అందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర మైనారటి రాష్ట్ర అధ్యక్షులు ఖాసిం, మీరా,సాగర్,వినయ్, పాల్గొన్నారు.

శ్రీనివాస రాజుకు ఘన సత్కారం



బాపట్ల ప్రతినిధి డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) : ఎమర్జెన్సీ కాలం లో అప్పటి ప్రభుత్వం ఆందోళన చేస్తున్న వారిని జిల్లాల్లో జైళ్లలో వేసి వేధించారు.అనాడు జైలు జీవితం అనుభవించిన బాపట్ల ప్రాంత వాసులు ఎందరో ఉన్నారు.వారిలో కొంత మంది కాలం చేశారు. కొంత మంది ప్రత్యక్ష సాక్షులుగా ఉన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఆదివారం బాపట్ల రోటరీ కళ్యాణ మండపంలో , శ్రీ రామ నవమి ఉత్సవ కమిటీ బాపట్ల అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నివాళుర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు తాళ్ళాయ పాలెం నుంచి శివ స్వామీ విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ కాలంలో జైలు జీవితం అనుభవించిన వారికి ఈ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు.అలాగే 1992 సంవత్సరంలో అయోధ్య కరసేవ కు వెళ్ళిన వారిని సన్మానించారు.వీరిలో బాపట్ల జిల్లా బిజెపి ఓ బీసి మోర్చా జిల్లా అధ్యక్షుడు కొక్కిలి గడ్డ శ్రీనివాస రాజు ను శాలువా జ్ఞాపిక ను అందించి సత్కరించారు. పట్టణ అధ్యక్షుడు మామిడి రమేశ్ కుమార్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కన్వీనర్ కొమ్మాన బోయిన మని యాదవ్, వి శ్వహిందూ పరిషత్,అర్ ఎస్ ఎస్, భజరంగ్ దళ్ ,బిజెపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

వక్తృత్వంపోటీల్లో బాపట్ల జిల్లా కు ద్వితీయ బహుమతి

బాపట్ల , డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) : జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల రాష్ట్ర స్థాయిలో జరిగిన వక్తృత్వం పోటీలలో బాపట్ల జిల్లా జె. పంగులూరు మండలం కొండ మంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కుమారి బి .వేదశ్రీ రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది.



ఈ సందర్భంగా ఆదివారం విజయ వాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్ విజయ సునీత చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని నగదు బహుమతి విద్యార్థిని వేద శ్రీ అందుకుంది.బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి పి.వి జె. రామారావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ ప్రతిభ కనబరచి ఉత్తమ స్థానంలో నిలిచి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తెచ్చినందుకు అభినందించినారు.

ఆర్టీసీ సిబ్బందికి చెట్లే గతి





పొన్నూరు ప్రతినిధి , డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) : పొన్నూరు డిపో లో సిబ్బంది కీ డ్యూటీ విరామ సమయాల్లో వెయిటింగ్ హాల్లో ప్రస్తుతం అనుమతి లేకుండా పోయిందనీ తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా కంట్రోలర్ రూమ్ ప్రక్కన ఆర్టీసీ సిబ్బంది కోసం వెయిటింగ్ రూం లో కుర్చీలు ఏర్పాటు చేయడం జరిగింది. వారు విశ్రాంతి తీసుకునేందుకు కుర్చీలతో పాటు ఫ్యాన్ కూడా ఏర్పాటు చేశారు. అయితే గత కొన్ని రోజులుగా ఆ వెయిటింగ్ హాలు లో కుర్చీలు తొలగించడంతో సిబ్బందికి కూర్చునే చోటు లేకుండా పోయింది. దీంతో మీరు డిపో పరిసర ప్రాంతాల్లోని చెట్ల కింద కూర్చోవాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఈ డిపోలో భోజనాలు చేసేందుకు భోజనశాల ప్రత్యేకంగా ఉండేది. ఆ భోజన శాల స్థానంలో కార్గో కార్యాలయం ఏర్పాటు చేశారు. దీంతో సిబ్బంది చెట్ల కింద కూర్చొని భోజనం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆరోపిస్తు న్నారు. సిబ్బంది పరిస్థితి ఇలా ఉంటే ప్రయాణికుల పరిస్థితి ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. బస్టాండ్లో త్రాగునీరు సౌకర్యం లేదు. ఉన్న ఫ్రిడ్జ్ రిపేరు రావడ ంతో నెలల తరబడి త్రాగు నీరు లేకుండా పోయింది. ద్విచక్ర వాహనాల పార్కింగ్ ఉన్నప్పటికీ పైన షెడ్డు లేకపోవడం వల్ల వాహనాలు ఎండకు ఎండి వానకు తడిసిపోతున్నాయని ప్రయాణికులు తెలిపారు. ఆధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరారు.

ప్రజల హక్కులను కాలరాస్తున్న వైసీపీ ప్రభుత్వం ఓటమి భయంతో ఓట్ల ప్రక్రియలో అవకతవకలు

చెట్టు పేరుతో నియోజకవర్గం పేరుతో ఓటు నమోదు చేయటం సిగ్గుచేటు.

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్.



గుంటూరు : డిసెంబర్ 24(ఆంధ్రపత్రిక): ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన వైసీపీ ప్రభుత్వం ఓటమి నుంచి తప్పించుకోవటానికి చివరి ప్రయత్నంగా ఓట్ల ప్రక్రియలో అవకతవకలకు పాల్పడుతుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను అడు గడుగునా కాలరాస్తుందని ఆయన మండిపడ్డారు. ఆదివారం శ్రీనివాసరావుతోటలో 22 వ డివిజన్ టీడీపీ, జనసేన అధ్యక్షులు షేక్ నాగూర్, సయ్యద్ షర్ఫుద్దీన్ ల ఆధ్వర్యంలో జరిగిన ఓటు నమోదు కేంద్రాన్ని నగర అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బోనబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఓట్ల ప్రక్రియలో దోషాలు ఉన్నాయని మండిపడ్డారు. చెట్టు పేరుతో, నియోజకవర్గం పేరుతో ఓటు నమోదు చేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందొ అర్థం చేసుకోవచ్చన్నారు. తప్పుల్లేని ఓట్ల జాబితాను రూపొందిం చటంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. అధికారులపై వైసీపీ నేతల ఒత్తిళ్లు లేకుండా స్వేచ్ఛగా విధులు నిర్వహించే పరిస్థితులుండాలన్నారు. ఎన్నికల విధుల్లో వాలంటీర్లను ఉపయోగించకూడదన్నారు. ఓట్ల ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలపై కేంద్ర ఎన్నికల డిప్యూటీ కమిషనర్ ధర్మే ంద్రను కలిసి పూర్తి నివేదికను అందచేసినట్లు బోనబోయిన శ్రీనివాస్ తెలిపారు. నగర అధ్య క్షుడు నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ వైసీపీని ఓటమి నుంచి ఎవరూ కాపాడలేరన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే జగన్ రెడ్డి లాంటి దుర్మార్గ ముఖ్యమంత్రి లేడన్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడుతూ వికటట్టహాసం చేస్తూ వికృతానందం పొందే శాడిస్ట్ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఓటు హక్కు అనే ఆయుధంతో జగనాసురిడిని వధించాల్సిన గురుతర బాధ్యత ప్రజలపై ఉందన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ప్రజలు ఎప్పటి కప్పుడు తమ ఓటు ఉందొ లేదో సరిచేసుకోవాలని నేరేళ్ళ సురేష్ అన్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు, జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్, నగర కార్యదర్శి బందారు రవీంద్ర, రెల్లియువ నేత సోమి ఉదయ్ పులిగడ్డ గోపి, జనసేన పార్టీ ఐ టీ టీమ్ సభ్యులు సాయి కుమార్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు ప్రేమను క్రియల్లో చూపించడమే నిజమైన క్రిస్మస్

క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆచార్య పోలేముత్యం



గుంటూరు : డిసెంబర్ 24(ఆంధ్రపత్రిక): సర్వ మానవ సమానత్వం శాంతి ప్రేమ నిస్సహాయుల పట్ల కరుణ వంటి క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి అనుసరణీయమని అటువంటి క్రీస్తు ప్రేమను క్రియల్లో చూపించడమే నిజమైన క్రిస్మస్ అని క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆచార్య పోలేముత్యం పేర్కొన్నారు.

ఆదివారం ఈస్ట్ ప్యారిష్ చర్చి కమిటీ ఆధ్వర్యంలో క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఆచార్య పోలే ముత్యం ఎన్నికైన సంధర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముత్యం మాట్లాడుతూ జీవితంలో అన్ని సమస్యల్ని డబ్బు మాత్రమే పరిష్కరించలేదని చిన్న వయసులోనే తల్లిదండ్రులను కోల్పోయిన తాను ఈ స్థాయికి ఎదగడానికి సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు నా పట్ల చూపిన ప్రేమ వాత్సల్యాలే కారణమని అన్నారు.

ప్రేమతో సాధించలేనిది ఏదీ ఈ విశ్వంలో లేదన్నారు. మానవుడు చేసే ప్రతి పాప పరిహారం కోసం మానవుని అవతారంలో క్రీస్తు తానే స్వయంగా ఈ లోకంలో జన్మించి తన ప్రాణాన్ని అర్పించి శాశ్వత మైన పరలోక రాజ్యానికి మార్గం చూపించారని అటువంటి క్రీస్తు ప్రేమను క్రియలో చూపిస్తూ సమాజంలో ఇతరుల పట్ల ప్రేమ దయ కరుణ కలిగి ఉండాలని అన్నారు.

ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు తనపై నమ్మకం ఉంచి తనకు అప్పగించిన ఈ పదవిని క్రిస్టియన్ మైనార్టీ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని పరిగణలో తీసుకొని వారి అభివృద్ధి అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తానని తెలియజేశారు. అదేవిధంగా తన నియామకానికి సహకరించిన శాసన మండలి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డికి మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి ముత్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్యారి ష్ పాస్టర్ రెవ డికొల్లు చక్రధరరావు మాట్లాడుతు మారుమూల ప్రాంతంలో పేద కుటుంబం నుండి వచ్చి కష్టపడి చదువుకొని తాను చదువుకున్న సంస్థలోనే అత్యున్నత స్థాయి పదవిని అనుభ వించి సమాజంలో ఆ పేద బడుగు బలహీన వర్గాల పట్ల ప్రేమ వాచ్యుల్యం, చూపిస్తూ అందరి మన్నలను పొందిన ముత్యం రాష్ట్రంలో క్రిస్టియన్ మైనార్టీల అభివృద్ధికి తోడ్పాటు అందించే విధంగా రాష్ట్ర స్థాయిలో ఒక మంచి అత్యున్నత స్థాయి పదవి రావడం చాలా గొప్ప పరిణామం అని రానున్న రోజుల్లో క్రిస్టియన్ మైనార్టీలకు అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం చర్చి కమిటీ ముత్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్యారిష్ పాస్టర్ రెవ డికొల్లు చక్రధరరావు మరియు అడిషనల్ పాస్టర్లు, కమిటీ చైర్మన్ వి శ్యామ్ కరుణాకర్, ట్రెజరర్ కే రవికుమార్, చర్చి కమిటీ సభ్యులు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అమర గాయకుడు మహమ్మద్ రఫీ కి ఘన నివాళి



బాపట్ల ప్రతినిధి డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) : మహమ్మద్ రఫీ విశ్వవిఖ్యాత గాయకుడని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ ప్రశంసించారు .సాహితీ భారతీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన మహమ్మద్ రఫీ 99వ జయంతి సభకు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. రఫీ ఒక్క హిందీ భాషలోనే కాకుండా డచ్, అరబ్బీ, ఫారసీ, ఇంగ్లీషు, సింహళం వంటి విదేశీ భాషలతో పాటు తెలుగు, తమిళం, బెంగాలీ, కన్నడ, సింధీ, మరాఠీ, భోజ్ పురి, అస్సామీ వంటి 26 భాషల్లో దాదాపు 7500 పైచిలుకు పాటలు పాడారని తెలియ జేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రజా కవి వైద్య విద్వాన్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ మహమ్మద్ రఫీ పద్మశ్రీ అవార్డుతో పాటు ఆరు ఫిలింఫేర్ అవార్డులు ఒక జాతీయ చలనచిత్ర అవార్డు బెస్ట్ సింగర్ ఆఫ్ ది మిలీనియం అవార్డు వంటి ఎన్నో బహుమతులతో సత్కరింపబడ్డారన్నారు.

మహమ్మద్ రఫీ కవి భావాన్ని తన గాత్రంలో అద్భుతంగా పలికించే వారన్నారు. నటుని అభినయానికి అనుగుణంగా పాటలు పాడి ప్రేక్షకుల్ని అలరించారన్నారు .మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ రఫీ పదండి ముందుకు తిరుపతి వెంకటేశ్వర కళ్యాణం భలే తమ్ముడు తల్లా ?పెళ్ళామా? రామ్ రహీం ఆరాధన అక్బర్ సలీం అనార్కలి వంటి తెలుగు చిత్రాల్లో కూడా పాటలు పాడి తెలుగు సంగీత ప్రియులను కూడా అలరించారన్నారు .ఈ సభలో ఆదం షఫీ ఎన్ కృష్ణ ఎం జాకబ్ పువ్వాడ వెంకటేశ్వర్లు కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీరామ చంద్ర మూర్తి తదితరులు మహమ్మద్ రఫీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

స్కాముల మీద ఉన్న శ్రద్ధ ప్రజల ఆరోగ్యం మీద లేదు

నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్..



గుంటూరు సిటీ, డిసెంబర్ 24(ఆంధ్రపత్రిక): ప్రతి ఒక్కరికి వైద్యం అందిస్తానని చెప్పిన జగన్ రెడ్డి మాటలు ఆచరణలో ఎక్కడా లేదని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ మండిపడ్డారు. ప్రభుత్వ వైద్యశాల ఎక్కడ కూడా కనీస సౌకర్యాలు కూడా లేవని, పేదవారికి ఎలా వైద్యం అందిస్తారని ప్రశ్నించారు.

ప్రజలకు వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రతి ఆదివారం గుంటూరు నగరంలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ప్రభాకర్ పేర్కొన్నారు.ఈ రోజు గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని సీతారామ నగర్ 2 వ లైన్ లో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని పేర్కొన్నారు.ఈ శిబిరంలో 4డాక్టర్లు వైద్య సేవలు అందించి, ఉచితంగా అవసరమైన వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరంలో సుమారు 320 మంది పాల్గొని వైద్యం చేయించుకున్నారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ సీజనల్ వారి జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కనీస వైద్య సదుపాయాలు కూడా అందించట్లేదని ఆరోపించారు. గుంటూరు నగరంలో ఏ ప్రాంతం చూసినా కూడా ప్రజలు అనేక రకాల సీజనల్ వ్యాధులతో బాధపడుతు న్నారని, వారికి ఆరోగ్య సురక్ష కేంద్రాలలో కనీసం వైద్యం కూడా అందడం లేదని అన్నారు.

స్కాములకే పరిమితమైన జగన్ రెడ్డి, వైద్యాన్ని, రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ప్రజల కోసం, ప్రజల ఆరోగ్యం కోసం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నగరంలో మరిన్ని మెగా ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహించి ప్రజలకు సేవ చేస్తామని ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కారక్రమమం లో డాక్టర్లు అన్వేష్, పవన్, గోపి, జ్యోత్స్న, ఆరాధ్యుల వెంకటరమణ, పుట్ట దుర్గాప్రసాద్, చల్లా మాలకొండయ్య, బెల్ల వెంకటేశ్వరరావు, నల్లపునేని విజయలక్ష్మి, జోజి, కోలా శ్రీనివాస్, ధన లక్ష్మమ్మ, తాడివాక సుబ్బారావు, యర్రగోపు నాగేశ్వరరావు, నిశంకర్రావు అమర్నాథ్, యనమాల ప్రకాష్, బండ్లమూడి మధు, విజయలక్ష్మి, అడపా బాబు, బుక్కిసం శివరాం, కొండేపు శేఖర్,నర్రా సుబ్బయ్య, కాసిం బాబు, లింగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సాహితీ వేదికలో పుస్తకావిష్కరణ



రాజమహేంద్రవరం, డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) ; శ్రీ గౌతమీ ప్రాంతీయ గ్రంథాలయంలో రెండురోజుల పాటు సాగే సాహితీ వేదిక సభలు ఆదివారం ఉదయం ప్రారంభమయ్యాయి. సాహితీ వేదిక సభ్యుల 'సాహిత్య యాత్ర, శీర్షికతో ఉదయం జరిగిన ఆత్మీయ సభలో తమ తమ సాహిత్య యాత్ర గురించి రాసుకొచ్చి చదివారు. మధ్యాహ్నం జరిగిన సభలో సాహితీ వేదిక సభ్యుల కవితల సంకలనం చేసిన "మళ్ళీ నది ఒడ్డున" పుస్తకాన్ని తెలుగు వెలుగు డా.అరిపిరాల నారాయణ రావు ఆవిష్కరించారు. డా. ఆర్.ఎస్.వెంకటేశ్వ రరావు సమీక్ష చేస్తూ, సాహితీకారులను సృష్టించిన సాహితీ వేదికలో సభ్యులు మంచి సాహిత్యంతో కూడిన కవితలను, పాటలను, వచన కవితలను అందించగా వాటిని పుస్తకంగా తేవడం అభినందనీయమన్నారు. మల్లాప్రగడ రామా రావు రచించిన "గోరంత దీపం" కథల సంపుటికి మళయాళ అను వాదం "ఒరు తల్లి వెలిచమ్" పుస్తకాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కార గ్రహీత ఎల్.ఆర్. స్వామి, ప్రసిద్ధ రచయిత, పర్యావరణవేత్త డా. తల్లావఝల పతంజలి శాస్త్రి సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా స్వామి మాట్లాడుతూ, కాలం సంతకం చేసిన కవి మల్లాప్రగడ అని కొనియాడారు. భాష ఏదైనా సాహిత్యం ఒకటేనన్నారు. తన మిత్రుడి రాసిన కథలను అనువదించి అతడి గుండెల్లో గోరంత దీపం వెలిగించినందుకు సొంతోషంగా ఉందన్నారు.చక్రాల సుబ్బుమహేశ్ రచించిన "అంత్యోదయం" పుస్తకాన్ని ఎర్రాప్రగడ రామకృష్ణ ఆవిష్కరిస్తూ, అంబేద్కర్ జీవితానికి సంబంధించి ఎవరికి వారు తమ భావాలకు అన్వయించుకుని ఆవిష్కరించేలా మహేష్ రచించిన గేయ రూపకం అంత్యోదయమని విశ్లేషించారు. కల్లూరి భాస్కరం రచించిన "ఇవీ మన మూలాలు" (జన్యు, భాషా, మత, సాంస్కృతిక వ్మాయ ఆధార వెలుగులో భారతీయ మూలాల పరిశీలన) పుస్తకాన్ని డా.పతంజలి శాస్త్రి ఆవిష్కరిస్తూ, అచ్చమైన తెలుగులో మంచి రచనా శైలి ఈ పుస్తకం కన్పిస్తుందన్నారు. సంస్కృతి మూలాలు, వలసలు వంటి అంశాలతో ఈ పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు.సత్య భాస్కర్పుస్తకం 'రంగు రంగుల సూర్యుడు"ని సాహితీ వేదిక కన్వీనర్ కుప్పిలి పద్మ ఆవిష్కరించారు, మల్లాప్రగడ రామారావు, ఎం ఎస్ సూర్యనారాయణ, జంధ్యాల శరత్‌బాబు, ఒమ్మి రమేష్, పివి కృష్ణారావు, సాధనాల స్వామినా యుడు, నామాడి శ్రీధర్, భమిడిపాటి బాలత్రిపుర సుందరి, శకుం తల దేవి, చల్లా చేశావేణి, లంక సూర్యనారాయణ, నల్లగొండ రవిప్ర కాష్, చింత లూరు రాజారామ్, దంపతులు, దినవహి బాపి రాజు, బూడిద వీర్రాజు, దుంగా సురేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉదయం జరిగే సభలోసభ్యులు ఇష్టకవితాపఠనం చేస్తారు.

పతంజలి శాస్త్రికి అభినందన ; కథల విభాగంలో 2023సంవత్సరానికి సాహిత్య అకాడమీ జాతీయ పురస్కారానికి ఎంపికైన ప్రసిద్ధ రచయిత,పర్యావరణవేత్త డా.తల్లావఝల పతంజలి శాస్త్రిని సాహితీ వేదిక సభ్యులు అభినందించారు. కల్లూరి భాస్కరం మాట్లాడుతూ దుశ్శాలువతో సత్కరించారు. పతంజలి శాస్త్రి కథలు ఇతివృత్తం, చిత్రణ, నుడికారంతో అద్భుతంగా ఉంటాయని పేర్కొన్నారు. రామేశ్వరం కాకులు, జగ్రు న వంటి ఎన్నో కథలను అందించిన డా పతంజలి శాస్త్రిని గుర్తిం చి సాహిత్య అకాడెమీ జాతీయ పురస్కారం ప్రకటించడం అభినం దనీయమని అన్నారు. ఎం ఎస్ సూర్యనారాయణ మాట్లాడుతూ గో దావరి జిల్లాకు అందునా రాజమహేంద్రికి చెందిన కథకునికి వెతు క్కుంటూ జాతీయ సాహిత్య పురస్కారం రావడం సంతోషంగా ఉందన్నారు.

శాంతి,సహనం, ప్రేమ సమాజానికి పంచడమే అసలైన క్రిస్మస్



పెడన 24 డిసెంబర్ ఆంధ్ర పత్రిక: విశ్వ మానవాళికి తన ప్రేమతత్వంతో వెలుగులు పంచిన కరుణామయుడు, ప్రేమమూర్తి ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా పెడన నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులకు మంత్రి జోగి రమేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ మేరకు మంత్రి గారి కార్యాలయం నుండి ఒక ప్రకటన వెలువడింది.ఇంకా ఆ ప్రకటనలో ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపిన ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయని ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మంత్రి జోగి రమేష్ ఆకాంక్షించారు.సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయులు పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువులు పట్ల సైతం క్షమాగుణం కలిగి ఉండటం మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలని ఏసుక్రీస్తు బోధనలు ఎప్పటికీ మనుషులందరినీ సన్మార్గం నడిపిస్తాయని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలోని అన్ని కులాల మతాల ప్రజలందరూ ఎంతో సామరస్యంగా కలసిమెలిసి ఉన్నారని, దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో తిరిగి అధికారం అప్పగించడానికి సిద్ధంగా ఉన్నారని, వారు మరలా విజయం సాధించాలని రేపు క్రిస్మస్ పండుగ సంధర్భంగా క్రైస్తవ సోదరీ సోదరీమణులు చేసే ప్రత్యేక ప్రార్థనలల్లో ఆ ప్రభువుని వేడుకోవాలని మంత్రి కోరారు. ఏసుప్రభు దీవెనలతో సీఎం జగన్ పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు దేశంలోనే గుణాత్మక స్థాయిలో అమలవుతున్నాయని ఇదే పరంపర రామన్న రోజుల్లో కూడా యధావిధిగా కొనసాగాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతీ ఒక్కరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

పెడన జడ్పీ హైస్కూల్లో కోలాహలంగా 1993-94

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పెడన24 డిసెంబర్ ఆంధ్ర పత్రిక: 30 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత పెడన లోని భట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ 93-94 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం హైస్కూల్ ప్రాంగణంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించారు. ఆనాటి ప్రధానోపాధ్యాయులు బొమ్ము గోవర్ధన్ రావు, ఉపాధ్యాయులు ప్రభాకర్ రావు, సుభాషిని లను పూలుమాలు వేసి శాలువాలతో సత్కరించారు. తొలుత వ్యవస్థాపకులు శ్రీ బట్ట జ్ఞాన కోటయ్య విగ్రహానికి పూలమాలంకరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా ఎస్ఎస్సి బ్యాచ్ లోని గతించిన విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు రెండు నిమిషాలు వారి యొక్క స్మృతులను గుర్తు చేస్తూ మౌనం పాటించారు. పూర్వ విద్యార్థులు వారి కుటుంబాలు హాజరై ఆటపాటలతో సరదాగా గడిపారు, భోజనం విరామం తర్వాత పూర్వ విద్యార్థులు వారి యొక్క జీవితాలలో ఎచ్చట వృత్తిరీత్యా ఉద్యోగరీత్యా వ్యాపారరీత్యా స్థిరపడ్డారో తెలియజేశారు. 30 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత కలిసినందున పూర్వ విద్యార్థులు, తమ ఆనాటి జ్ఞాపకాలను ఒకరినొకరు నెమరు వేసుకున్నారు. విద్యార్థులు స్థిరపడిన విదేశాలలో స్థిరపడిన కొంతమంది విద్యార్థుల కోసం ప్రత్యేక అభిమానంతో ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వారితో ఆనందాన్ని పంచుకున్నారు విదేశాల్లో స్థిరపడిన డాక్టర్లకు ప్రత్యేక అభిమానంతో జ్యూట్ బ్యాగులను అందజేశారు... ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఎండి ఇర్ఫాన్ పాషా, ఎండి ఇస్మాయిల్, ఎండి చాన్ భాష, మధుసూదన్ రావు, ఎం గోపి, ఎండి రఫీ, కే ప్రభాకర్ ,రాము, చాంద్ బాషా, ప్రసాద్, సిహెచ్ రంగారావు, విశ్వం, తిరుమలరావు, రహమాన్, తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని అన్ని చర్చిలకు కేకులు పంపిణీ



ఆగిరిపల్లి ,డిసెంబర్ 24 (ఆంధ్ర పత్రిక): ఆగిరిపల్లి మండలంలోని అన్ని చర్చిలకు కృష్ణమస్ సందర్భంగా అట్లూరి ట్రస్ట్ చైర్మన్ అట్లూరి వెంకట రవీంద్ర చే క్రిస్టమస్ కేకులు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ట్రస్టులో పనిచేస్తున్న కే పీ రాజబాబు మాట్లాడుతూ అట్లూరి ట్రస్ట్ అనేది 2010 నుంచి స్వర్గీయ అట్లూరి నరేంద్ర ప్రారంభించాడని ఆయన ఆశయాల కోసం, జ్ఞాపకార్థం కోసం ఆయన తమ్ముడు రవీంద్ర ట్రస్ట్ నడుపుతూ పేదవారికి సేవ చేయడంలో ముందల ఉంటాడని ఉదాహరణకు ఇల్లు కాలిన వారికి ఆర్థిక సహాయం, పేద విద్యార్థులకు బస్సు పాసులు, కాలేజీ ఫీజులు కడుతుంటారని ఇంకనూ వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.

ఒంటి కాలిపై నిలబడి వినూత్న నిరసన తెలియజేసిన

అంగన్వాడి వర్కర్స్

బంటుమిల్లి 24 డిసెంబర్ 2023 ఆంధ్ర పత్రిక: అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బంటుమిల్లి ప్రాజెక్టు కమిటీ 13వ రోజు సమ్మెలో భాగంగా ఐసిడిఎస్ ఆఫీస్ ముందు ధర్నా చేయటం జరిగింది తదనంతరం ఒంటి కాలు పై నిలబడి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరీశెట్టి నాగేశ్వరరావు పాల్గొన్నారు పెడన బంటుమిల్లి , కృత్తివెన్ను మండలాల అంగన్వాడి వర్కర్స్ ఆయాలు పాల్గొన్నారు

గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా సీఎం జగన్ కృషి

- రూ.2 కోట్లతో సమ్మెద, నేరెళ్ల పూడి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
- గిరిజన గ్రామాల్లో పర్యటించిన డిప్యూటీ సీఎం బూడి
- మంత్రి బూడికి అపూర్వ స్వాగతం గిరి 'జనం '



దేవరాపల్లి, డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) : గిరిజనుల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. చింతలపూడి గిరిజన పంచాయతీ శివారు సమ్మెద గ్రామం నుండి బోదుగరువు మీదుగా నేరెళ్ల పూడి వరకు రెండు కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా గిరిజనులంతా కలిసీ మంత్రి బూడి కి అపూర్వ స్వాగతం పలికారు. గిరిజనులు ఏర్పాటు చేసిన ధింసా నృత్యాల కార్యక్రమంలో ఆయన పాల్గొని దింసా డాన్స్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఎన్నో ఏళ్ల నుంచి ఇబ్బంది పడుతున్న వాళ్ల కల నేటికి నెరవేరింది అన్నారు. బోడి గురువు మూడు నియోజకవర్గాలకు కేంద్ర బిందువుగా ఉందని, ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే మాడుగుల నియోజకవర్గంలో పాటు అరకు ఎస్.కోట నియోజకవర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. మట్టి రోడ్డు ఫార్మేషన్ పూర్తయిన వెంటనే మరో మూడున్నర కోట్లతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఒప్పించి నిధులు మంజూరు చేయించి తారు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి గిరిజన గ్రామాల కల పూర్తవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జడ్పీటీసీ కర్రి సత్యం, యువజన విభాగం అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, కొప్పల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, తామరబ్బ చింతలపూడి సర్పంచ్లు టోకూరు రామకృష్ణ, దమ్మంగి బోడెమ్మ, ఎంపీటీసీ బండి గౌరమ్మ, ఏపీ వైయస్సార్ జిల్లా టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు చిరికి శ్రీనివాస రావు, ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి, తాసిల్దార్ ఎం లక్ష్మి, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు గొర్రెపోటు రమాదేవి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ కార్యకర్తలు కొవ్వొత్తులతో నిరసన



విశాఖపట్నం, డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) : తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి సిబ్బంది ఆదివారం కొవ్వొత్తుల ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. పరవాడ మండలంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ, అంగన్వాడీలకు వేతనాల పెంపు, గ్రాడ్యుటి అమలు కోసం పిల్లలు, గర్భిణీ, బాలింతలకు మెరుగైన సేవలు నిధులు పెంపు కోసం గత 12 రోజులుగా అంగన్వాడి టీచర్లు ఆయాలు మినీలు నిరవధిక సమ్మె చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మొండిగా ఉందని ఐసిడిఎస్ కు బడ్జెట్లో నిధులు పెంచాలని అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయాలని గత నాలుగు సంవత్సరాలుగా మంత్రులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగిన పరిష్కారం చేయలేదన్నారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని లేని పక్షంలో అంగన్వాడీ సమస్యలు పరిష్కార అయ్యేంతవరకు సమ్మె ఐక్యంగా నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు సిహెచ్ దేవి, కె.లక్ష్మి, జి భవాని, బి. జానకి స్వారీ, లబ్ధిదారులు బి శాంతిలక్ష్మి, డి మంగ, కే స్వాతి, జి శిరీష, కే లక్ష్మి, ఎంఎ దేవి, కే ఉమా, పి పావని, తదితరులు పాల్గొన్నారు.

296వ రోజు గడపగడపకు

మన ప్రభుత్వ కార్యక్రమం

ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



ఎస్‌కోట, కొత్తవలస డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) ; మండలంలో 296వ రోజుఎస్. కోట-1 సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన శృంగవరపుకోట శాసన సభ్యులు కడుబండి శ్రీనివాసరావు,ఈ సందర్భంగా ప్రతి గడపలోకి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించటం, ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలుసుకొని అక్కడికి అక్కడే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటూ నేరుగా ప్రజలతో కలసి వారి కష్టసుఖాలను తెలుసుకుంటున్నారు, ఇంకా మెరుగైన పరిపాలన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమౌతుందని ప్రతి ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రివర్యులు పంపిన లేఖను అందజేస్తూ, నాలుగేళ్ళలో దేవుడి దయతో, మీ అందరి చల్లని చూపులతో మంచి చేసామని, ఇక ముందు కుడ మంచి చేస్తామని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు గౌరవ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ ఫోక్ కల్చురల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు,మండల పార్టీ అద్యక్షుడు మోపాడ కుమార్, పోతనపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, ఆవాల కృష్ణ, వార్డు సభ్యులు మజ్జి శేఖర్, యలమంచిలి అప్పారావు, కొత్తూరు ఉల్లి శంకర్, తలారి అనంత్, మోపాడ కోటి, సీతంపేట అప్పలసత్యం, చింతల నారాయణమూర్తి, సరిపల్లి గణేష్, మాడెం వెంకటేష్, కోడూరు శ్రీను, సిహెచ్. సింహాచలం, షోసల్ మీడియా కో కన్వీనర్ మామిడి బుజ్జి సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం టిడిపి పట్టణ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో

భవిష్యత్తు గ్యారెంటీ



నరసాపురం/మొగల్తూరు డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) ; నర్సాపురం పట్టణం 49వ బూత్ లో నర్సాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పోతూరి రామరాజు ఆదేశాలతో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం నరసాపురం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధాని రామారావు దొంగపద్మారావు పాల్గొన్నారు.

సీతానగరంలో కొనసాగుతున్న

జనసేన మహాపాదయాత్ర



రాజమహేంద్రవరం, డిసెంబర్24(ఆంధ్రపత్రిక) ; సీతానగరం మండలం, సింగవరం గ్రామంలో తోట పవన్ ఆధ్వర్యంలో జనసేన మహాపాదయాత్ర ఉత్సాహంగా సాగింది. ముందుగా గ్రామంలోని డా. బి . ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తరువాత గ్రామంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళల తో కలిసి పాదయాత్రగా గ్రామంలో ప్రతీ ఇంటికీ, ప్రతీ గడపకూ వెళుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ జనసేన పార్టీ కరపత్రం, కీ చైన్, పోకెట్ బ్యాడ్జ్, బొట్టు బిల్ల ప్యాకెట్ అందజేసారు.

ఉత్సాహంగా ఉల్లాసంగా పూర్వ విద్యార్థుల కలయిక



అచ్చుతాపురం డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) ; మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1979లో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పంచదార్ల వద్ద వనభోజన కార్య క్రమం ఏర్పాటు చేసుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఈ మిత్రుల కలయిక కో సం ప్రత్యేకంగా విచ్చేశారు. కుటుంబ సమేతం గా పంచదారలు వచ్చి మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు ఎవరెవరు ఎక్కడ ఎలా స్థిరపడింది తెలుసుకున్నారు. మిత్రులందరికీ 60 సంవత్సరాలు వచ్చినప్పటికీ చిన్నపిల్లల మారిపోయి ఆటలు పోటీల్లో పాల్గొన్నారు. ఈ మిత్రుల కలయికకు సీనియర్ భారత సైంటిస్ట్ చదరం శివాజీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వ్యాపారవేత్త శరగడం సత్యనారాయణ ప్రత్యేకంగా ఆటలను రూపొందించి మిత్రుల చేత ఆడించారు. ఈ కార్యక్రమంలో సరిసశ్రీనివాసరావు డీఈవి ప్రసాద్ రావు ఆంజనేయులు, తిమ్మాపాత్రుని అప్పారావు, టెక్కలి కొండలరావు, ఆళ్ల రమణబాబు, ఎంవి కృష్ణారావు, మద్దాల మహాలక్ష్మి నాయుడు, కర్రీ నాగేశ్వరరావు, బీహెచ్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్ ప్రకాష్ పర్యటనలు విజయవంతం అయ్యేనా?

ఆర్భాటాలకే ప్రవీణ్ ప్రకాష్ పర్యటనలా?

ప్రక్షాళన దిశగా ఉండాలంటున్న విద్యావేత్తలు..! గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో కాగితాలకే పరిమితమా?





మచిలీపట్నం డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక): రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ కృష్ణా జిల్లాలో చాగంటిపాడు, వల్లూరు పాలెం లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను సునిశితంగా పరిశీలించారు. అసంతృప్తి వ్యక్తం చేశారు.విద్యా వ్యవస్థలో లోటుపాట్లు సరిదిద్దాలని జిల్లా విద్యావ్యవస్థను గాడిలో పెట్టాలని డి.ఈ. ఓ .లను, డి.వై.ఈ. ఓ.లను, ఎంఈఓ లను ఆదేశించారు. ఎప్పుడు మీ హక్కుల గురించేనా? బాధ్యతలు పట్టవా? అని ఉపాధ్యాయులను ప్రశ్నించారు. నా మీద కంప్లైంట్ లు ఇవ్వడం కాదు, మీ డ్యూటీని సక్రమంగా నిర్వర్తించండి.. అని ఉపాధ్యాయులకు హితవు పలికారు.

విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడానికి ఎవరు బాధ్యత వహిస్తారు ..?

విద్యావ్యవస్థను గాడిలో పెట్టడానికి ఎవరు బాధ్యత వహిస్తారు ? అని పదే పదే ప్రవీణ్ ప్రకాష్ డీఈఓ ను ప్రశ్నించారు. ఇంగ్లీష్ మీడియం పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు అందుబాటులో ఉండగా, తెలుగు మీడియం ఉపాధ్యాయుడికి టోఫెల్ ఎందుకు అప్పగించారని ప్రశ్నించారు. అవసరం అయిన చోట ఉపాధ్యాయులను వినియోగించకుండా అవసరం లేని చోట ఉపాధ్యాయులు ఎందుకు? అని ప్రశ్నించారు.

ఫారిన్ సర్వీస్ డిప్యూటేషన్ అంటే ఎన్నాళ్ళు?

ప్రవీణ్ ప్రకాష్ పర్యటనల వరకు అంతా సజావుగానే ఉంది, కానీ క్షేత్ర స్థాయిలో లోటుపాట్లను సవరిస్తే గాని విద్యావ్యవస్థ గాడిలో పడదని పలువురు విద్యావేత్తలు అనుకోవడం గమనార్హం.ఫారిన్ సర్వీస్ డెప్యూటేషన్ అంటే మూడు సంవత్సరాలు పనిచేయాలి. తదు పరి ఆ ఉద్యోగి ఏ స్థానం నుండి బదిలీ అయి వచ్చారో, తన మాతృ సంస్థకి వెళ్ళిపోవాలి. కానీ కృష్ణా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సంవత్సరాలు గడుస్తున్నా కార్యాలయాల్ని వదలకుండా, అదే కార్యాలయాలలో పనిచేస్తూ విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు అని పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రవీణ్ ప్రకాష్ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం ఎంతమంది వారి వెంట అనుసరించాలి? అలాగే డీఈఓ వెంట ఎంతమంది ఉపాధ్యాయులు ఉండాలి? అన్న విషయం పై అధికారులకే స్పష్టమైన అవగాహన లేకపోవడం వల్ల విద్యాలయాల్లో,కార్యాలయాల్లో ఉన్న ఉపాధ్యాయులు ప్రవీణ్ ప్రకాష్ పర్యటనలో వారి వెంట ఉండవలసిన సిబ్బంది కన్నా, అదనంగా ఉండటం వల్ల విద్యాలయాల్లో నూతన సంస్కరణలు తేవాలనే ప్రవీణ్ ప్రకాష్ ఆరాటం, సదాశయం, సంకల్పం, నెరవేరడం లేదు అని నిస్సందేహంగా చెప్పవచ్చు. అధికారులు సైతం రాజకీయ నాయకుల మాదిరిగా మంది, మార్బలంతో కొంతమంది ఉపాధ్యాయుల్ని వెనకేసుకుని , ప్రవీణ్ ప్రకాష్ జిల్లాల పర్యటనలో హల్ చల్ చేయడం ఉపాధ్యాయ వర్గాల్ని విస్మయానికి గురిచేస్తోంది. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి డెప్యూటేషన్లపై చేరి, ఫారిన్ సర్వీస్ పై అక్కడే తిష్ట వేసే విధంగా వెళ్లినట్టుగా, ఆదేశాలలో చూపిస్తూ సదరు ఉపాధ్యాయులు డిఇఓ కార్యాలయంలో పాతుకు పోతున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి.డిప్యూటేషన్, ఫారిన్ సర్వీస్ పై వెళ్ళిన ఉపాధ్యాయులు పాఠశాల మొహం చూడరా?ఉపాధ్యాయులను బోధనా పనులకి తప్ప మరి ఏ ఇతర బోధనేతర పనులకు వినియోగించవద్దని ప్రభుత్వం ఎప్పుడో ఆదేశాలు జారీ చేసింది. కానీ ఆచరణలో అవి అమలు జరగడం లేదు.నాడు - నేడు ద్వారాజగనన్న ప్రభుత్వం పాఠశాలల దశ, దిశ మారుస్తున్నా క్షేత్ర స్థాయిలో డిప్యూటేషన్లు, ఫారిన్ సర్వీసుల పరంపర కొనసాగుతూనే ఉంది. డెప్యుటేషన్ పై ,ఫారిన్ సర్వీస్ పై వెళ్లిన ఉపాధ్యాయులు మళ్లీ స్కూల్ మొహం చూసే పని లేకుండా, పుస్తకాలు తీసి పాఠాలు చెప్పే అవసరం రాకుండా, ఆ కార్యాలయాల్లోనే రిటైర్ అయ్యేలాగా ప్రతి డీఈఓ కార్యాలయంలోనూ కాకాలు పట్టి భాకాలు ఊదుతూ ప్రమోషన్లు ,బదిలీలు ఉపాధ్యాయ సమస్యలను అడ్డం పెట్టుకొని తమకు తిరుగులేదని ఆధిపత్యం చెలాయిస్తున్నారన్న విమర్శలు తలెత్తుతున్నాయి. ప్రవీణ్ ప్రకాష్ ఇవి గుర్తించలేదా? అని ప్రశ్నిస్తున్నారు.

ప్రవీణ్ ప్రకాష్ జిల్లా పర్యటనల్లో, పాఠశాలల తనిఖీలలో నూతన ఒరవడిని సృష్టించి, విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నారని అనుకుంటున్నారు కానీ, వాస్తవ పరిస్థితులు దానికి భిన్నంగా ఉన్నాయన్న వాదనలు ప్రస్ఫుటంగా వినిపిస్తున్నాయి.

ఆయా జిల్లాల పర్యటనల్లో భాగంగా సంబంధిత డీఈవో లతో బాటు వారి వెనక ఉండేవారు ఎవరో? కూడా ప్రవీణ్ ప్రకాష్ గుర్తిం చలేని పరిస్థితి ఏర్పడిందని ఉపాధ్యాయ వర్గాలు అనుకుంటున్నారు.

ఒక్కొక్క డి.ఈ. ఓ. వెనుక ప్రజాప్రతినిధుల మాదిరిగా విద్యాశాఖకు సంబంధించిన అధికారులు మాత్రమే కాక వారితో సమానంగా కొంతమంది ఉపాధ్యాయులు డిప్యుటేషన్ల పేరుతో వారి పర్యటనలో భాగస్తులు కావడం ప్రవీణ్ ప్రకాష్ గుర్తించలేదా? అని అనుకుంటున్నారు.

గ్రాస్ ఎన్రోల్మెంట్ విజయవంతం అయ్యేనా?

విద్యా వ్యవస్థను గాడిలో పెడదామని గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో 100% నమోదు చేయాలని ప్రవీణ్ ప్రకాష్ లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఆ దిశగా పయనిస్తున్నారు. కానీ ఆచరణలో అవి కాగితాలకే పరిమితం అవుతున్నాయి అన్న వాస్తవం ప్రవీణ్ ప్రకాష్ గుర్తించలేకపోతున్నారని వినికిడి. దీనితో వారి ఆశయం, లక్ష్యం ,సంకల్పం, ప్రచార ఆర్భాటాలకే పరిమితం అవుతున్నాయి తప్ప విద్యావ్యవస్థలో మార్పులకు ఏమాత్రం ఉపయోగపడటం లేదని విశ్రాంత ఉపాధ్యాయులు, విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఆశయాలు, లక్ష్యాలు,సంకల్పం విద్యావ్యవస్థలో విజయవంతం అవ్వాలంటే , సత్ఫలితాలు ఇవ్వాలనుకుంటే ప్రక్షాళన మొట్టమొదటిగా డి.ఈ. ఓ .కార్యాలయాల నుండే మొదలు పెట్టాలి అని పలు యూనియన్ల ఉపాధ్యాయ సంఘం నాయకులు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.త్వరలో తాను జిల్లా విద్యాశాఖ కార్యాలయాల నుండి ప్రక్షాళన ప్రారంభిస్తా అని ప్రవీణ్ ప్రకాష్ ప్రకటించడం సంతోషించదగ్గ విషయమే.మరి ఆ దిశగా ప్రవీణ్ ప్రకాష్ పటిష్ట చర్యలు చేపట్టి డీఈఓ కార్యాలయాల దశ,దిశ మారుస్తారని ఆశిద్దాం..!

కొరగంజి ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ




విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 24, (ఆంధ్రపత్రిక): క్రిస్మస్ పండుగ సందర్భంగా కొరగంజి శేఖరబాబు మెమోరియల్ ట్రస్ట్, శ్రీశైలం నగరాల కులస్థుల నిత్య అన్నదాన వసతి సత్రం ఆధ్వర్యంలో మహిళలకు చీరలు, మగవారికి విమల్ ప్యాంటు,షర్ట్ లు, పెద్ద వయస్సు వారికి కాటన్ చీరలు అందచేసారు. ఆదివారం కొత్తపేటలోని కొరగంజి ఫంక్షన్‌హాల్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ కొరగంజి జగన్నాధరావు, నగర ప్రముఖులు కొరగంజి భాను, పోతిన వెంకటేశ్వరస్వామి, లింగిపిల్లి అప్పారావు, బంక అప్పారావు , కొరగంజి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

బేగ్ క్రిస్మస్ శుభాకాంక్షలు

విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 24, (ఆంధ్రపత్రిక): క్రిస్మస్ పండుగ క్రైస్తవ సోదరసోదరిమణుల ఇంటిలో మరిన్ని వెలుగులు నింపాలని పశ్చి మ నియోజకవర్గం టీం టిడిపి నాయకులు ఎం.ఎస్. బేగ్ ఆదివారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. సాటి మనుషుల పట్ల ప్రేమ,దయ, కరుణ చూపాలని ఏసుక్రీస్తు ప్రపం చానికి శాంతి సందేశం తీసుకువ చ్చా రని అన్నారు. ఏసు ప్రభువు మనుష రూపంలో జన్మించి, మనుషులకు జీవించడానికి ఒక మార్గం చూపించారని కొనియాడారు. అందరూ కూడా అదే మార్గం లో నడవాలని, ప్రతి ఒక్కరు సాటి వారి పట్ల ప్రేమ, సోదర భావం కలిగి ఉండాలని బేగ్ అన్నారు.



చదువుచెప్పిన గురువులను సత్కరించిన చిత్రకారుడు బొండా జగన్మోహనరావు దంపతులు



విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 24, (ఆంధ్రపత్రిక): పూర్వ విద్యార్థుల సమావేశం సందర్భంగా తమకు చదువు చెప్పిన పలువురు గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఆదివారం కొత్తపేటలోని కెబిఎన్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా మాజీ లెక్చరర్లు ధారా సత్యనారాయణ శర్మ, ఈశ్వరప్రసాద్ తదితర మాజీ లెక్చరర్లను పూర్వ విద్యార్థులు సన్మానించారు.

ఈ సందర్భగా ధారా సత్య నారాయణ శర్మ, ఈశ్వర ప్రసాద్‌లను కళాశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ చిత్రకారుడు బొండా జగన్మోహనరావు-లక్ష్మీకుమారి దంపతులు దుశ్శా లువ, మెమెంటోలతో సత్కరించారు. తమకు చదువు చెప్పిన పలువురు గురువుల ఆశీర్వాదాలను బొండా దంపతులు తీసుకున్నారు. కాగా ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, కళాశాల యాజ మాన్యం, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నరసింహారావు మాస్టారికి ఘనసత్కారం



మైలవరం, (కే తాడేపల్లి), డిసెంబర్ 24: (ఆంధ్రపత్రిక): మైలవరం నియోజకవర్గం విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో ఆదివారం నాడు చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలం వరకు అక్కడి జడ్పీ హైస్కూల్లో పనిచేసి బదిలీపై కొండపల్లి జడ్పీ హైస్కూల్ కు వచ్చిన తమ గురువు దామెర్ల నరసింహరావు తెలుగు పండిట్ ని ఘనంగా సత్కరించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అక్కడ పాల్గొన్న చిన్నారులను ఆశీర్వదించారు. సన్మాన గ్రహీత నరసింహారావు మాట్లాడుతూ ఏసు క్రీస్తు ప్రభువు వాక్యమును అనుసరిస్తూ వచ్చిన వారు ధన్యులని, వారిలో ప్రేమ, దయ, కరుణ భావాలు నిండుగా వుంటాయని ప్రశంసించారు.

ఐకమత్యంతోనే అభివృద్ధి

సెమీ క్రిస్మస్ వేడుకల్లో అల్తాఫ్ బాబా



మైలవరం, (కొండపల్లి మున్సిపాలిటీ), డిసెంబర్ 24: (ఆంధ్రపత్రిక): హిందూ, ముస్లిం, క్రైస్తవులనే భేదం లేకుండా ఐకమత్యంతో అభివృద్ధికి పాటుపడాలని హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా ఆస్థానం నిత్యాన్నదాత అల్తాఫ్ బాబా అన్నారు. కొండపల్లి పట్టణంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హజరత్ సయ్యద్ షా బుఖారి బాబా ఆస్థానంలో శనివారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని పాస్టర్లు హాజరై క్రీస్తు జన్మ వృత్తాంతంపై సందేశమిచ్చారు. ఈ సందర్భంగా అల్తాఫ్ బాబా మాట్లాడుతూ క్రిస్మస్ ను పురస్కరించుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా పాస్టర్ ఎలీషా సేవా అవార్డు అందుకోవడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఆయనను అభి నందించారు. భూమి ఉన్నంత వరకు షా బుఖారి బాబా ఆస్థానంలో నిత్య అన్నదానం కొనసాగాలని, నిత్యం కనీసం ఐదు వేల మందికి అన్నదానం చేసేలా ప్రార్థించాలని కోరారు. అనంతరం పాస్టర్లను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

ఏసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతికి అవతరించిన మహనీయుడు..!


జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాజాబాబు.



మచిలీపట్నం డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక): క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు జిల్లా ప్రజలకుక్రిస్మస్ శుభాకా ంక్షలు తెలిపారు.ఏసు క్రీస్తు శాంతి, త్యాగం, ప్రేమ, కరుణ, క్షమ వంటి బోధనలు ద్వారా విశ్వ మానవాళికి మంచిని తెలియజేసారన్నారు. క్రీస్తు అనుస రించిన మార్గం ఎంతో ఆదర్శనీయ మన్నారు. యేసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు అని గొప్ప శాంతి దూత అని అన్నారు. శత్రువులను సైతం క్షమించమని చెప్పిన కరుణా మూర్తి యేసు క్రీస్తు అని తెలిపారు. ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. కృష్ణాజిల్లాలోని క్రైస్తవ సోదర సోదరీ మణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఏసుక్రీస్తు బోధనలే మానవాళికి శరణ్యం

మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్



పెడన, డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక): మానవాళికి ఏసుక్రీస్తు బోధనలే శరణ్యమని రాష్ట్ర శాసనసభ మాజీ ఉప సభాపతి టీడీపీ రాష్ట్ర ఉపాధ్య క్షుడు బూరగడ్డ వేదవ్యాస్అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ఆయన పెడన నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రేమ దయ శాంతి మార్గాలను చూపిన ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయని ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని అయన ఆకాంక్షించారు.సాటి మను షుల పట్ల ప్రేమ నిస్సహాయులు పట్ల కరుణ శత్రువుల పట్ల క్షమ ఆకాశ మంతటి సహనం అవధులు లేని త్యాగం శాంతియుత సహజీవనం శత్రువులు పట్ల సైతం క్షమాగుణం కలిగి ఉండటం మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలని ఏసుక్రీస్తు బోధనలు ఎప్పటికీ మనుష లందరినీ సన్మార్గం నడిపిస్తాయని బూరగడ్డ పేర్కొన్నారు.టీడీపీ కి రాను న్న ఎన్నికల్లో తిరిగి అధికారం అప్పగించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నా రని వ్యాస్ అన్నారు.వారు మరలా విజయం సాధించాలని రేపు క్రిస్మస్ పండుగ సంధర్భంగా క్రైస్తవ సోదరీ సోదరీమణులు చేసే ప్రత్యేక ప్రార్థనలల్లో ఆ ప్రభువుని వేడుకోవాలని వ్యాస్ కోరారు.ఏసుప్రభు దీవెన లతో పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు దేశ ంలోనే గుణాత్మక స్థాయిలో అమలవుతున్నాయని ఇదే పరంపర రామన్న రోజుల్లో కూడా యధావిధిగా కొనసాగాలని బూరగడ్డ ఆకాంక్షించారు.ఈ క్రిస్మస్ పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతీ ఒక్కరూ సంతోషంగా క్రిస్మస్ జరుపుకోవాలని వేదవ్యాస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు, చీరలు పంపిణి

మైలవరం, డిసెంబర్ 24: (ఆంధ్రపత్రిక): మదర్ థెరీసా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక బాల యోగినగర్ మెట్రో పాలిటన్ మిషన్ చర్చిలో ఘనంగా ఆదివారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా పాస్టర్ ప్రకాశ్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో పాస్టర్ ప్రకాష్ బాబు ప్రత్యేక పార్ధనలు నిర్వహించారు. అనంతరం కోయ సుధ మాట్లాడుతూ మానవ మనుగడకు ఏసుక్రీస్తు భోదనలలు అనుచరణీయం అని, ప్రభువు మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సంద ర్భంగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రిస్మస్ కేక్ ని కట్ చేసారు. అనంతరం వృద్దులకు, వితంతువులకు దాతల సహ కారంతో చీరలు, దుప్పట్లు పంపిణీ చేసారు. సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మందా సలోమి ట్రస్ట్ సభ్యులు రాజేంద్ర ప్రసాద్, జి శ్రీబాలతిరుపతి, అధిక సంఖ్యలో వృద్దులు, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

మైలవరంలో బీసీల ఐక్యత ర్యాలీ



మైలవరం, డిసెంబర్ 24: (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో మైలవరం పట్టణంలో ఆదివారం బీసీల ఐక్యత ర్యాలీ నిర్వహించడం జరిగింది. బీసీల ఐక్యత ర్యాలీకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ సీటు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ విజయవాడ పార్లమెంటరీ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీసీల ఆత్మీయ సమావేశాలు ఐక్యత ర్యాలీలు నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా మైలవరం పట్టణంలో బీసీల ఐక్యత ర్యాలీ నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మైలవరం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి దాదాపు 30కి పైగా కుల సంఘాల నాయకులు యువత పెద్ద ఎత్తున హాజరవ్వటం హర్షించదగ్గ విషయం అన్నారు. 1952 నుంచి 2019 వరకు 17 సార్లు పార్లమెంటుకు ఎన్నికలు జరిగితే ఒక్కసారి కూడా బీసీ వ్యక్తికి అవకాశం రాకపోవడం దురదృష్టకరం అన్నారు. విజయవాడ పార్లమెంటు పరిధిలో 16 లక్షల ఓటర్లు ఉంటే వారిలో ఎనిమిది లక్షల పైగా బీసీలు ఉన్నారు కాబట్టి బీసీ అభ్యర్థికి ఎంపీ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉంటే రెండు ఎస్సీ రిజర్వుడు స్థానాలు మినహాయిస్తే మిగతా ఐదు అసెంబ్లీ స్థానాల్లో ఒక్క బీసీ కూడా ఎమ్మెల్యేగా లేకపోవడం దురదృష్టకరం అన్నారు. ఇదేనా ప్రజాస్వామ్యం,, కాబట్టి జిల్లాని ఒక యూనిట్ గా చేసుకొని రెండు అసెంబ్లీ టికెట్లు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో బీసీలు ఆత్మ గౌరవాన్ని గౌరవించిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని సర్పంచ్ స్థాయి నుంచి రాజ్యసభ స్థానాల వరకు, మంత్రివర్గంలోనూ నామినేటెడ్ పదవుల్లోనూ ఎమ్మెల్సీలుగాను బీసీలకు రాజ్యాధికారంలో 65 శాతం పైగా వాటా ఇచ్చిన ఘనత వైయస్ జగన్కు దక్కుతుందని,

కాబట్టి విజయవాడ పార్లమెంటు చరిత్రను పరిశీలించి బీసీలకు అవకాశం కల్పించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కోరుతున్నాం అన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి, కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీలకు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం తరపున అపిల్ చేస్తున్నట్లు తెలిపారు. విజయవాడ పార్లమెంటు చరిత్రను పరిశీలించి బీసీ అభ్యర్థికి విజయవాడ ఎంపీ టికెట్ కేటాయించాలని కోరుతున్నాం అన్నారు. అదేవిధంగా యుద్ధ ప్రాతిపదికన కుల గణన ప్రక్రియను ప్రారంభించి బీసీ జనాభా లెక్కలు బయటకు తీయాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం మహిళా అధ్యక్షురాలు వేముల బేబీ రాణి, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈతాకులు జగదీష్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రాజులపాటి కళ్యాణి, రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, యువజన విభాగం అధ్యక్షులు దేరంగుల నాని, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేములకొండ సుబ్బారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమటి కోటేశ్వరరావు, నేతలు మట్ట రవికుమార్, కందుల శివకృష్ణ, ఉయ్యూరు వెంకటేశ్వరరావు, కందుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

3 వేల మందికి క్రిస్మస్ కానుకను పంపిణీచేసిన పోతిన మహేష్



విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 23, (ఆంధ్రపత్రిక) : క్రిస్మస్ పండుగ సందర్భంగా మూడు వేల కుటుంబాలకు జనసేన పశ్చిమ ఇన్‌ఛార్జి పోతిన మహేష్ క్రిస్మస్ కానుకను అందచేసారు. క్రిస్మస్ కిట్‌లో కేజీబియ్యం.కిలో గోధుమపిండి,అరకిలోబొంబాయిరవ్వ, కిలో పంచదార, 200 గ్రాములపామాయిల్, పావుకిలో కందిపప్పు, పసుపు ఒక చిన్న ప్యాకెట్,కారం ఒక చిన్న ప్యాకెట్,ఒక చేతి సంచి అందచేసారు.

ఈ కార్యక్రమంలో ఫిలడెల్ఫియా ఎజిచర్చి పాస్టర్ చార్లెస్ జాకోబ్,మరి కొంతమంది పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి మహేష్ చిన్ననాటి స్నేహితుడని, మహేష్ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని, ప్రభు కృప మహేష్ పై ఉండాలని ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ యేసయ్య దీవెన లుతో కొత్త సంవత్సరంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాబోతుందని,భగవంతుడి బిడ్డ పవన్ కళ్యాణ్ అని అన్నారు. తాను అనునిత్యం పశ్చిమ నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేశామని, యేసయ్య దీవెనలతో రాబోయే ఎన్నికల్లో నేను అత్యధిక మెజార్టీతో గెలుస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైసీపీ ఖేల్ ఖతం- దుకాణ్ బంద్

టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏడుకొండలు ధ్వజం



విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 24, (ఆంధ్రపత్రిక) : రాష్ట్రంలో వైసిపి పరిస్థితి ఖేల్ ఖతం దుకాణం బంద్‌గా మారిపోయిందని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి సాదర బోయిన ఏడుకొండలు విమర్శించారు. ఆదివారం మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన యువ గళం విజయోత్సవ సభతో జగన్ రెడ్డిలో వణుకు మొదలైందని, రానున్న ఎన్నికల్లో వైసిపి ఓటమి తధ్యమని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన కూటమి విజయ ఢంఖా మ్రోగించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ప్రజల పైన భారాలు మోపుతున్న వైసిపి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. సీఎం జగన్ రెడ్డి దెబ్బకి రాష్ట్రం నుంచి పారిశ్రామికవేత్తలు పారిపోయాయని, యువతకు ఉపాధి అవకాశాలు కరువయ్యాయని విమర్శించారు. సీఎం జగన్ రెడ్డి పాలనలో మహిళలకు, బీసీలకు, ఎస్సీ ఎస్టీలకు రక్షణ కరువైందని ఏడుకొండలు ధ్వజమెత్తారు.

మంత్రులు చేస్తున్న బస్సు యాత్రలు జనం లేక తుస్సుమంటున్నాయని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో క్రిస్టమస్, సంక్రాంతి ,రంజాన్ కానుకలను ఇస్తే జగన్ రెడ్డి వాటిని తీసేసి పేదల కడుపు కొట్టాడని అన్నారు. తెలుగుదేశం నాయకులు గణపా రాము మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా చంద్రబాబు పరి పాలన చేశారన్నారు. వైసిపి పాలనలో ప్రజలను బానిసలుగా చూస్తున్నారని ఆయన విమర్శించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి ఓడిపోవడం తధ్యమని అన్నారు.సమావేశంలో తెలుగుదేశం నాయకులు ఈగల సాంబశివరావు , రాజగిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలచేసిన నాదనీరాజనం అమోఘం

54 మంది శిష్య బృందానికి నగదు, మెమొంటో బహుకరణ



గుంటూరు డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక): శ్రీ వెంకటేశ్వర అన్నమాచార్య సంకీర్తన బృందం వారి ఆధ్వర్యంలో తెనాలి బోస్ రోడ్ లోగల శ్రీ రమాసహిత సత్యనారా యణస్వామివారి దేవస్థానం నందు డిసెంబర్ 11న తిరుమలలో నాదనీరాజనం మండపం పై సంకీర్తన చేసిన, బొంతల శాంతి,మారాలలితకుమారి, నంబూరు వినతి, లక్కరాజు కనకదుర్గ,అందెరాజేశ్వరి గుబ్బాలక్ష్మికుమారి, చిన్నారులు దేవిలలిత, భావన, మౌల్యశ్రీ, తేజతులసి, యశస్విని, అందెతన్మయి,నరసింహ, రూపశ్రీ, వీరికి నగదు మెమెంటోను, వైకుంఠపురం ట్రస్ట్ బోర్డ్ మాజీచైర్మన్ఉప్పల వరదరాజు చేతుల మీదుగా బహుకరించ డమైనది.

ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. సంకీర్తన చేసిన 40 మంది బృంద సభ్యులకు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, లక్కరాజు లక్ష్మణరావు, పూర్వ ఆంధ్రాబ్యాంక్ మేనేజర్, పర్చూరు సుబ్బారావు, నూకల భాస్కర్ ఆలయ అర్చకులు రొంపిచర్ల చక్రవర్తి చేతుల మీదుగామెమెంటో ను బహుకరించటమైనది.

వచ్చిన అతిథులు మాట్లాడుతూ ఇలా సంకీర్తనలుబాగా నేర్చుకొని ప్రతి సంవత్సరం తిరుమల స్వామి వారి దగ్గర సంకీర్తన చేయాలని, మరియు మన తెనాలి కీ మంచి పేరు తీసుకోని రావాలని, శిష్య బృందానికి సలహా ఇచ్చినారు. సంస్థ కన్వీనర్ కొండపి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెనాలిలో ఉన్న ప్రతివారు తమ పిల్లలకి అన్నమా చార్య కీర్తన నేర్పించి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వద్ద సంకీర్తన చేసే అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమం కేవలం అన్నమాచార్య కీర్తనలు ప్రచార నిమిత్తమే చేస్తున్నామనికూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసభ్యులు అందెబాల చంద్రమౌళి, సూరాబత్తుల కేశవరావు, పాల్గొన్నారు.

నేడు జీఎంసీలో స్పందన రద్దు

గుంటూరు సిటీ, డిసెంబర్ 24(అంధ్రపత్రిక): గుంటూరు నగరపాలక సంస్థ కార్యాల యంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమం సోమవారం క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా రద్దు చేయబడినది. సోమవారం క్రిస్మస్ పండుగ సెలవు దినం కావడంతో స్పందన కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు గమనించి, సహకరించగలరని కోరారు.



మండే సుబ్రహ్మణ్యంకు వాగ్దేవి కళాపీఠం వారి కవి సత్కారం



పొన్నూరు డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) : విజయవాడ ప్రెస్ క్లబ్ లో ఆదివారం వాగ్దేవి కళాపీఠం వారి తృతీయ వార్షికోత్సవ వేడుకలలో జరిగిన కవి సమ్మేళనంలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులు రచయితలు పాల్గొన్నారు. వాగ్దేవి కళా పీఠం వారి ఆహ్వానం మేరకు పొన్నూరు శ్రీ చైతన్య స్కూల్ తెలుగు ఉపాధ్యాయులు బోడపాడు వాసి మండే సుబ్రహ్మణ్యం పాల్గొని సూక్తి సుధా అనే అభ్యుదయ కవితను మైడియర్ చెలి అనే భావ కవితను ఆలపించారు. మండే సుబ్రమణ్యం ఆలాపన కు అపూర్వ స్పందన వచ్చింది. ఈ సందర్భంగా వాగ్దేవి కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు డా: గానుగుల యుగంధరాచార్యులు, ప్రముఖ పద్య కవి, తపస్వి శ్రీ పంతుల వెంకటేశ్వర్లు, తదితర సాహితీవేత్తల సమక్షంలో ఘనంగా కవి సత్కారం గావించారు. ఈ విషయం తెలిసిన శ్రీ చైతన్య ప్రిన్సిపల్ సయ్యద్ బాషా ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.

పేకాట ఆడితే చర్యలు తప్పవు



పొన్నూరు డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) : పేకాట ఆడితే చర్యలు తప్పవని పొన్నూరు రూరల్ ఎస్సై బీ.భార్గవ్ హెచ్చరించారు. ఆదివారం పొన్నూరు మండలం అరేమండ గ్రామంలో పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ 6420, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలైన జూదం,మట్కా పేకాట , కోడిపందాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

అటువంటి సమాచారం ఏదైనా తెలిసిన పోలీస్ వారికి సమాచారం అందించాల న్నారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని తెలిపారు.

చెన్నకేశవ స్వామి ఆలయంలో సామూహిక గీతా పారాయణం



వేటపాలెం, డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక): మండలంలోని రావురిపేటలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామి దేవస్థానంలో ఆదివారం సామూహిక గీతా పారాయణం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం అధ్యక్షులు ప్రత్తి ముత్తు కుమారన్ పాల్గొని మాట్లాడారు. మనిషి యొక్క జీవన విధానం సన్మాన మార్గంలో జీవించడం, మోక్ష జ్ఞానాన్ని, ముక్తిని ప్రసాదించే అద్భుత గ్రంథం భగవద్గీత అని తెలిపారు. గత సంవత్సరంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రతి ఆదివారం సాయంత్రం 6 గంటలకు 100 మంది పైనే గీతా పారాయణం కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా రావూరిపేట శ్రీరామ సేవా సంఘం సభ్యులు ప్రతి ముత్తు కుమారన్ సన్మానించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీరామ సేవా సంఘం రావురిపేట అధ్యక్షులు కొత్త శ్రీనివాసరావు (వాసు), ఉపాధ్యక్షులు మరియు పెద్ద శెట్టి గట్టా రమేష్, దోగిపర్తి వెంకట సుబ్బారావు, అనుమాల శెట్టి వెంకట సురేష్, సిఖాకొల్లి సూర్యప్రకాష్, సెనగపల్లి శ్రీకృష్ణ మోహనరావు, దోగిపర్తి బాలకృష్ణ, పొన్నూరి రమేష్ కుమార్, సాతులూరి వీరశేఖర్, దోగుపర్తి శ్రీనివాసరావు(వాసు), చరవాది రాధాకృష్ణ, వల్లంపట్ల సురేష్ కుమార్, మురళి, భక్తులు పాల్గొన్నారు.

నగర ప్రజలకు మేయర్ కావటి మనోహర్ నాయుడు క్రిస్టమస్ శుభాకాంక్షలు



గుంటూరు : డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక): నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసిన నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, క్రైస్తవ సోదరులందరు క్రిస్టమస్ పండుగ పర్వదినాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఏసు క్రీస్తుని ఆదర్శంగా తీసుకొని శాంతి మార్గంలో పయనించాలన్నారు. ఏసుక్రీస్తు జీవితం త్యాగాల మయమని ఆయన ప్రజల పాపాల ప్రక్షాళనకు ప్రాణ త్యాగం చేశారని తెలియచేశారు. ప్రతి ఒక్కరూ ఏసు క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని శాంతి మార్గంలో పయనించాలన్నారు. ఏసుక్రీస్తు జీవితంమే సర్వ మానవాళికి ఆదర్శనీయం అటువంటి క్రీస్తు ప్రేమను అందరికీ జీవించాలని ఆకాంక్షించారు. ఏసుక్రీస్తు బోధనలు వర్తమాన సమాజానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. సత్యం, ధర్మం, శాంతి, సహనం అనే ఆయుధాలను ఏసుక్రీస్తు ప్రపంచానికి అందించారన్నారు. ధర్మం కోసం అడుగులు వేసే ఎవరైనా సత్యాన్ని నిర్భయంగా ప్రకటిస్తారనేది క్రీస్తు జీవితం ద్వారా మనకు తెలుస్తుందని, సత్యాన్ని మానవాళికి ప్రకటించడంతో శాంతి, సహనాలను ప్రభువు ఎప్పుడూ విడిచి పెట్టలేదని చెప్పారు. ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకోవటం చాలా శుభపరిణామం అని అన్నారు.

తెదేపాలోకి నిజాంపట్నం జడ్పిటిసి





నిజాంపట్నం ,డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక): తాను ఇటీవల తెలుగు దేశం పార్టీ లో చేరినట్లు నిజాంపట్నం మండలం జెడ్పీటీసీ సభ్యుడు నర్రా సుబ్బయ్య తెలిపారు.ఆదివారం నిజాంపట్నం గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014లో ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు సోదరులు సూచనతో ఎంపీటీసీ గా నాభార్య నాగమణి ఎంపీపీ గా వైయస్సార్సీపి పార్టీ లో పని చేసాము. మండలభివృద్ధి కి మా వంతు కృషి చేసాము. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు మావంతు మేలు చేసాము. మచ్చలేని నాయకునిగా గుర్తింపు తెచ్చుకున్నాము.2019లో జడ్పీటీసీ గా ఎకగ్రీవంగా ఎన్నికయ్యాను అన్నారు. ఎంపీ మోపిదేవి సోదరులకు మధ్య ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవు. వ్యక్తి గత విభేదాలు లేవు.నాకు బాధ కలిగిన విషయం వై .యస్. జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక రాజధాని ఊసే లేదు. దేశం లో రాజధాని లేని రాష్ట్రం గా మిగిలింది. మన రాష్ట్రంలో చదువుకున్న యువత భవిత ప్రశ్నార్థకంగా మారిందని చెప్పారు. నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగి పేదలకు అందుబాటులో లేకుండా పోయాయి . రహదారులు అధ్వాన్నముగా మారి ప్రమాదలకు నిలయాలు గా మారాయి. ఈ క్రమంలో విజన్ వున్న నాయకుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు, చంద్రబాబు నాయుడు లాంటి ముందు చూపు వున్న నాయకుడు మన రాష్ట్రానికి కావాలి. అదే సంకల్పం వున్న రేపల్లె శాసనసభ్యులు, అనగాని సత్య ప్రసాద్, ద్వారా తెలుగుదేశం పార్టీ లో చేరాను అని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు సీఎం కావాలని కాంక్ష తో, అనగాని సత్య ప్రసాద్ ని మళ్లీ ఎమ్మెల్యే చేయాలనీ నిర్ణయించుకొని ముందుకు వెళ్లాలని భావిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కీర్తి శ్రీనివాసరావు, నర్రా శ్రీనివాసరావు, నర్రా వెంకటేశ్వరరావు అలియాస్ బుజ్జి, నర్రా సాయి, పందర బోయిన సోమయ్య, దొంతిబోయిన నాగరాజు, నక్కల పోలిరాజు, దెబ్బకూటి మణిదేవ్, నర్రా సుందరయ్య, మరక శంకర్రావు, నర్రా రామకృష్ణ, పందరు బోయిన రాధా, పిన్ని బోయిన సాయి, పిన్ని బోయిన అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

దళితులను మోసగిస్తున్న వైసిపి ప్రభుత్వం :మొహమ్మద్ నసీర్



గుంటూరు సిటీ, డిసెంబర్ 24(ఆంధ్రపత్రిక): బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని 10వ డివిజన్ పాత గుంటూరు డబ్బా సెంటర్ , ముదుబ్ నగర్ ప్రాంతాలలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే సంక్షేమ పథకాలను వివరించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు మాయ మాటలు చెప్పి దళితుల ఓట్ల ఏపించుకున్న జగన్ రెడ్డి అధికారం లోకి వచ్చాక వారి గొంతు నొక్కేస్తున్నాడని దళితులకు గత ప్రభుత్వం లో ఉన్న 27 సంక్షేమ పథకాలను రద్దు చేసాడని చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ఉన్న దళితులపై దాడులు అఘాయిత్యాలు పెరిగాయని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతి పేదవాడు ఆనందంగా పండుగ జరుపుకునే విధంగా క్రిస్మస్ కానుక ఇస్తే జగన్ రెడ్డి వచ్చాక అది కూడా ఆపేసాడు అని నిరుద్యోగ యువతకు ఇనోవా కార్లు సబ్సిడీ రుణాలు వంటివి ఇచ్చి వారి అభ్యున్నతికి తోడ్పడ్డారని కానీ ఈ ప్రభుత్వంలో ఎస్సీ నిధులు కింద ఉన్న నగదును దుర్వినియోగం చేశారని ఒక్క రూపాయి కూడా వినియోగించలేదని వారిని నట్టేట ముంచాడని దేశం పార్టీ ప్రభుత్వం వచ్చాక మళ్ళీ వారికీ అందాల్సిన సంక్షేమ పడకలను అమలు చేస్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు షేక్ రీయాజ్, గాలి సతీష్ బాబు, పఠాన్ జమీర్, ఆరిఫ్, రియాసత్, కార్పొరేటర్లు యల్లవుల అశోక్, భారతి, ఉస్మాన్, నాగమల్లిక, రెహమునిస, అజ్గర్ జనసేన నాయకులు పసుపులేటి ఆంజనేయులు, దాసరి అశోక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ శిక్షణ తరగతుల పరిశీలన



గుంటూరు సిటీ, డిసెంబర్ 24(ఆంధ్రపత్రిక): ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఓపెన్ స్కూల్ 10వ తరగతి విద్యార్థుల శిక్షణ తరగతులను ఓపెన్ స్కూల్ పరీక్షల విభాగ రాష్ట్ర డైరెక్టర్ నాగేశ్వరరావు సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణా తరగతులు ప్రభుత్వం రూపొందించిన షెడ్యూల్ ప్రకారం పక్కాగా నిర్వహించాలని, ఓపెన్ స్కూల్ ద్వారా పరీక్షకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఈ శిక్షణా తరగతులు ఎంతో మేలు చేస్తాయని అన్నారు.

ఓపెన్ స్కూల్ పరీక్ష విధానంలో పలుమార్పులు ప్రభుత్వం తీసుకువచ్చింద ని, పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు మెటీరియల్ వారి ఇళ్లకు నేరుగా పంపించడం జరిగిందని అన్నారు. కాబట్టి విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన టిడిపి నాయకులు సయ్యద్ మూజీబ్



గుంటూరు : డిసెంబర్ 24(ఆంధ్రపత్రిక): తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన కార్యక్రమాలతో రూపొందించిన 2024 నుతన సంవత్సర క్యాలెండర్ను తూర్పు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సయ్యద్ ముజీబ్ ఆవిష్కరించారు ఆదివారము ఉదయం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను వివరాలను ప్రజలకు చక్కగా అర్థమయ్యే విధంగా నూతన సంవత్సర క్యాలెండర్ను రూపొందించామని ఆయన చెప్పారు. ఈ క్యాలెండర్ సంవత్సర కాలం పాటు ప్రతి ఒక్కరు తమ వద్ద ఉంచుకునే విధంగా తిధులు నక్షత్రాలతో రూపొందించామని అన్నారు భవిష్యత్తు కాలంలో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారాన్ని కైవసం చేసుకోనుందని ఆయన చెప్పారు ముందుగానే చెప్పిన విధంగా తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడంగానే అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ఆయన చెప్పారు. నియోజకవర్గంలో సుమారు లక్ష క్యాలెండర్లను ప్రతి డివిజన్లో ఉచితంగా పంచి పెట్టనున్నట్లు సయ్యద్ ముజీబ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆటోనగర్ యూనియన్ అధ్యక్షులు సయ్యద్ షబ్బీర్ అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ ఫిరోజ్ తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ సిరాజ్ అన్వర్ ఖాన్ షేక్ కరీముల్లా లడ్డు సుభాని తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి సేవలు ఆచరణీయం: హేరంబరావు

వేటపాలెం, డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక): సత్యసాయి సేవలు ఆచరణీయ్యమని, ఆయన చూపిన సేవ మార్గం ప్రతి ఒక్కరూ పాటించాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంత ప్రధానో పాధ్యాయులు గుత్తి హేరంబరావు తెలిపారు. ఆదివారం స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని రోటరీ కమ్యూనిటీ హాల్లో ప్రోబస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం ఆయన పాల్గొని మాట్లాడారు.



హేరంబరావు సత్య సాయి బాబా జీవిత చరిత్ర గురించి తన సుదీర్ఘ ప్రసంగంలో వివరించారు. సాయి బాబా సేవా నిరతిని కొనియాడారు. సత్యసాయి చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. సేవ భావంతో ఇతరులకు ఉపకారం చేయాలని, మానవసేవయే మాధవ సేవ అని తెలిపారు. ముం దుగా ఇటీవల మరణించిన క్లబ్ సభ్యులు బాలాబత్తుని నాగ బ్రహ్మచారికి సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో ప్రోబస్ క్లబ్ అధ్యక్షులు ఆవుల పున్నయ్య, కార్యదర్శి బూసం షణ్ముఖేశ్వర రావు, ఉపాధ్యక్షులు పనామా లోహియా, గొల్లపూడి సీతారాం, కొసనం నాగమాంబ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యా య అవార్డు గ్రహీత డాక్టర్ గౌరాబత్తుని రవిబాబు, వలేటి సుబ్బారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో అంగన్వాడి ల నిరసన

చుండూరు ,డిసెంబర్ 24(ఆంధ్రపత్రిక): అంగన్వాడి ల నిరసన దీక్షలో భాగంగా ఆదివారం 13 వ రోజు చుండూరు గ్రామంలో కొవ్వొత్తుల తో నిరసన తెలిపారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్యకర్తలు,హెల్పర్ లు కొవ్వొత్తులు వెలిగించి ప్లే కార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 26 వేలు వేతనం ఇవ్వాలి. గ్రాట్యుటీ ఇవ్వాలి. పెన్షన్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలి అన్నారు.మా డిమాండ్ లు నెర వేరే వరకు దీక్ష కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిఐటియు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అమృతలూరు ప్రాజెక్టు కార్యదర్శి కామేశ్వరి నాయకులు నాగేంద్రం ,సుజాత, పద్మ పాల్గొన్నారు.



14 రోజులకు చేరుకున్న అంగనవాడి సమ్మె పట్టించుకోని అధికారులు



మాచర్ల టౌన్,డిసెంబర్ 24(ఆంధ్రపత్రిక): మాచర్ల నియోజకవర్గ మాచర్ల పట్టణం లోనే కాక ఏపీ లో అంగన్వాడి నిరవధిక సమ్మె 14వ రోజుకు చేరుకుంది సమ్మె లో.. భాగంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా చీకటిలో కొవ్వొత్తులు వెలిగించి లబ్ధిదారులతో కలిసి అంగన్వాడీ లు నిరసన తెలియజేశారు .

సమాజవాది పార్టీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



బాపట్ల డిసెంబర్ 24(ఆంధ్రపత్రిక): సమాజ వాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం బాపట్ల అంబేద్కర్ విగ్రహం వద్ద దైవజనులు విలియమ్ బూత్ కళాశాల కరస్పాండెంట్ మేజర్ తమలపాకుల శేఖర్, ప్రిన్సిపాల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ , పాస్టర్ రెవరెండ్ గుమ్మడి ఆనంద్ తదితరుల సమక్షంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంలో సమాజావాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీస్తు జననం ప్రపంచానికి ఎంతో మేలు చేసిందన్నారు. ఆయన బోధించిన ప్రేమ తత్వము ప్రస్తుత సమకాలీన సమాజానికి ఎంతో అవసరం అని తెలియజేశారు. సమాజవాది పార్టీ బడుగు బలహీన వర్గాలు మైనారిటీల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. వారికి రావలసిన హక్కుల గురించి రాజీలేని పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. తమ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్ దేశవ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు.దైవజనులు శేఖర్ మాట్లాడుతూ క్రిస్మస్ ప్రాముఖ్యతను జీసస్ పుట్టుక విశేషాలను వివరించి ఆహుతులు అందరి క్షేమములు గురించి ప్రార్థన చేశారు.ప్రిన్సిపాల్ శ్యామ్ లివింగ్ స్టన్ సమాజవాది పార్టీ చేపడు తున్న సేవా కార్యక్రమాలు వివరిస్తూ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఆహుతులు అందరికీ మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది లంబు సాంబయ్య యాదవ్ ఏపా బాపట్ల జిల్లా కోశాధికారి పమిడి వెంకట శ్రీనివాసరావు , జిల్లా ఉపాధ్యక్షులు బోయిన శ్రీనివాసరావు సమాజ వాది పార్టీ నాయకులు మొర్ల చిన వెంకటేశ్వరరావు, బోయిన సూరిబాబు, అధ్యాపకులు కాంద్రు శరత్ కుమార్, రామలింగేశ్వరరావు, రామ్మూర్తి, దర్శి భాస్కర్ రావు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు..



గుంటూరు, డిసెంబర్ 24(ఆంధ్రపత్రిక) అమరావతి మండల దిదుగు గ్రామం ఆర్.సి.యం చర్చ్ లో టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ టిడిపి నాయకులు నిర్వాహకులు తెచ్చిన కేకును కట్ చేసి క్రైస్తవ సంఘ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలి పారు. అనంతరం సైకో జగన్ లాంటి దుష్టశక్తి రాష్ట్రాన్ని వదిలి పోవాలని నినాదాలతో హోరెత్తిం చారు. అనంతరం టిడిపి ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో 1000కి మందికిపైగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దిదుగు తెలుగుదేశం పార్టీ నాయకులు పెరిశెట్టి శ్రీను, మంచినేని రాజా, రామిశెట్టి లక్ష్మ నారాయణ, (లక్షయ్య) ,నర్రా సాంబయ్య, బాకీ అమృతరావు, నాలాది బుజ్జి , మగులూరి అశోక్ , తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలతో ముందడుగు

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించారు. ఇందులో ఫోర్ లైన్ సీసీ రోడ్, బీటీ రోడ్ జంక్షన్‌లు ఉన్నాయి. అనంతరం రూ.5.5 కోట్ల నిధులతో 1.5 ఎకరాల్లో సుందరంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ పార్కును ఆయన ప్రారంభిం చారు. ఇందులో ఎంట్రీలో ప్లాజా వాటర్ ఫౌండేషన్, చిన్నపిల్లల ప్లే ఏరియా, ఓపెన్ జిమ్, వైఎస్సార్ విగ్రహాలను అందంగా ఏర్పాటు చేశారు. అనంతరం రూ 3.19కోట్ల పాడానిధు లతో నిర్మించిన న్యూ తహశీల్దార్ ఆఫీస్ బిల్డింగ్‌ను, రూ 2 కోట్ల నిధులతో నిర్మించిన న్యూ పోలీస్ స్టేషన్‌ను, రూ.3.16 నిధులతో నిర్మించిన ఎంపీడీవో ఆఫీసును ఆయన ప్రారంభించారు. సింహాద్రి పురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన సీఎం జగన్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి వెంట జిల్లా ఇంఛార్జి, మంత్రి ఆదిమూలపు సురేష్, కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు, జెసి గణేష్ కుమార్, పాడ ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, పులివెందుల ఆర్డీవో వెంకటేశం, నాయకులు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం తహాశీల్దార్ డి.మహబూబ్బాషా, ఎంపీడీవో జి.కృష్ణమూర్తి, పోలీస్ అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం ఇడుపులపాయ నివాసం నుంచి వైఎస్సార్ ఘాట్‌కు చేరుకున్న సీఎం జగన్.. మహానేత వైఎస్సార్‌కు నివాళులర్పించారు. అనంతరం ఘాట్‌లో జరిగే ప్రార్థనల్లో పాల్గొని నివాళులర్పించారు. అనంతరం ప్రార్థనా మందిరానికి చేరుకుని క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే ఇడుపులపాయలో పులివెందుల మండల నాయకులతో సీఎం జగన్ సమావేశమయ్యారు.




వైభవంగా ముగిసిన యాగం



(మొదటిపేజీ తరువాయి)

వరకు మూడు రోజుల పాటు శతచండీ పారాయణ ఏకోత్తర వృద్ధి మహాచండీ యాగం, సుదర్శన నారసింహ హెూమంలో భాగంగా పలు యజ్ఞ క్రతువులు నిర్వహించారు. నేటి మధ్యాహ్నం పూర్ణాహుతి కార్యక్రమంతో యాగం ముగిసింది. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని.... రాష్ట్ర ప్రజలకు అందరికీ మేలు జరగాలని చంద్రబాబు నాయడు ఆకాంక్షించారు. గుంటూరుకు చెందిన వేద పండితులు పి. శ్రీనివా సాచార్యుల వారి పర్యవేక్షణలో 40 మంది రిత్వికులు అత్యంత వైభవంగా యాగం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడతో పాటు కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన పార్టీ నేతలు కుటుంబ సభ్యులతో కలిసి యాగంలో పాల్గొన్నారు.





ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

తాడేపల్లి, డిసెంబరు 24 (ఆంధ్రపత్రిక): నేడు (సోమవారం) ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగను జరుపుకోనున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏసు ప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయం అని సీఎం జగన్ స్పష్టం చేశారు. కాగా, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం జగన్.. 'దైవ కుమారుడు జీసస్ మానవునిగా జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగగా జరుపుకుంటారు. ఏసుప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయం. తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా మార్గనిర్దేశం చేశారు. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమా, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహెూన్నత సందేశాలు. ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

దారుణం

(మొదటిపేజీ తరువాయి)

ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. వీరంతా మహారాష్ట్ర, కర్ణాటకకు చెందిన వారిగా గుర్తించారు. వివరాల ప్రకారం.. నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గంలో ఉన్న జక్లేరు 167 జాతీయ రహదారిపై ఎదురెదురుగా వచ్చిన రెండుకార్లు బలంగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో ఒక వాహనంలో ఉన్న వారిలో ఇద్దరు, మరో వాహనంలో ఉన్న ముగ్గురు చనిపోయారు. మృతి చెందిన వారిలో ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. రోడ్డు ప్రమాద విషయం తెలియగానే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. అయితే, నేవీ ఉద్యోగి వసంత్ కుమార్‌కు బదిలీ కావడంతో హైదరాబాద్ వస్తుండగా ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. దీంతో, కుటుంబ సభ్యులు అందరూ వెళ్తుండగా ఈ ప్రమాదం జరగడంతో బంధువులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇక, మృతుల వద్ద ఉన్న ఆధార్ కార్డు, ఫోన్ల ఆధారంగా మహారాష్ట్ర, కర్ణాటక వాసులుగా గుర్తించామని పోలీసులు తెలిపారు.

అభివృద్ధి, అప్పులపై స్వేదపత్రం

(మొదటిపేజీ తరువాయి)

పాఠాలుంటాయని.. ఓటమిలో గుణపాఠాలుంటాయని కీలక వ్యాఖ్యలు చేసారు. పొరపాట్లు జరిగినాయని అంగీకరించిన కేటీఆర్.. సవరించుకొని ముందుకెళ్తామని చెప్పారు. మాజీ మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనపై 'స్వేదపత్రం' పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. దేశంలో ఉద్యోగులకు అత్యధిక జీతాలు ఇచ్చాం... కానీ, ఆ ఉద్యోగులకు ఈ జీతాలు అత్యధికమని మేం ప్రచారం చేసుకోలేకపోయామని చెప్పారు. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినా.. చెప్పుకోలేకపో యామన్నారు. నిజం గడప దాటేలోపల.. అబద్ధం ఊరంతా తిరిగి వస్తుందనే సామెత తమ విషయంలో జరిగిందన్నారు. ఉద్యోగాలు ఇచ్చి చెప్పుకోలేకపోయాం.. యూట్యూబ్‌లో కొందరు బట్టగాల్చి మీదేసే ప్రయత్నం చేస్తే దాన్ని నివారించలేకపోయామని కేటీఆర్ వివరించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏం జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ వివరించారు. ఫలితాలు తమను నిరాశ పర్చలేదని కేటీఆర్ చెప్పారు. ప్రజలు తమకు రెండు సార్లు అవకాశం ఇచ్చారన్నారు. అధికారం వాళ్ల చేతుల్లోనే ఉందని.. అధికారాన్ని ప్రజలకు సేవ చేసేందుకు, హామీలను నెరవేర్చేందుకు వినియోగిస్తారా..లేక కక్ష్య సాధింపు కోసం వినియోగిస్తారా.. అది వాళ్ల విజ్ఞతకే వదిలేస్తామన్నారు. ఏ రకంగా చేసిన మాకు అభ్యంతరం లేదని కేటీఆర్ స్పష్టం చేసారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతీ హామీ నెరవేర్చాలని కోరుతున్నామన్నారు. వంద రోజు కౌంట్ డౌన్ ప్రారంభమైందనిగుర్తు చేసారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మ్యానిఫెస్టోలో పెట్టి.. మొన్న ఉప ముఖ్యమంత్రి మేం అనలేదనే మాట అన్నారు. ఇట్ల ఎన్నో అంశాలున్నాయ్.. ఆరు గ్యారెంటీలు కాదు.. 142 హామీలున్నాయి. వాటిని లెక్కదీశాం. మా పార్టీ తరపున షాడో టీమ్ ఏర్పాటు చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. ప్రజల పక్షాన నిలబడతామని కేటీఆర్ చెప్పారు. దీపస్తంభంగా మారిన తెలంగాణను ఆరనివ్వం.. పడిపోనివ్వమని చెప్పుకొచ్చారు. తామేసభలో ఎంక్వైరీ చేయమని డిమాండ్ చేశామని గుర్తు చేసారు. తప్పులుంటే బయటపెడితే... అన్నింటిని న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. యువత దుష్ప్రచారాన్ని నమ్మినట్టు అనిపించిందని కేటీఆర్ పేర్కొన్నారు. దాన్ని సవరించుకోవాల్సిన బాధ్యత తమ మీద ఉందని అంగీకరించారు. ఆ రోజే స్పందించి ఉంటే బాగుండే అని అభిప్రాయం ఉందన్నారు. తమ వైపు నుంచి చిన్నచిన్న తప్పులు, పొరపాట్లు జరిగినయని కేటీఆర్ పేర్కొన్నారు. సవరించుకొని ముందుకెళ్తామని కేటీఆర్ స్పష్టం చేసారు.

ప్రజాపాలనపై నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)

భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ పధాన కార్యదర్శి శాంతికుమారి, తదితర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు ఎస్పీలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఎస్ శాంతికుమారి ప్రారంభోపన్యాసం చేశారు. కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'ఈనెల 28 నుంచి 6వ తేదీ వరకు రాష్ట్రంలో ప్రజాపాలన నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులలో గ్రామ సభలు నిర్వహిస్తాం. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం.2 గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సభలు నిర్వహిస్తాం'అని తెలిపారు. ప్రజా పాలనను అందించడంపైనే ఈ సమావేశంలో ప్రధానంగా సీఎం కలెక్టర్లతో చర్చించారు. జనవరి నెలాఖరు వరకు పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉన్నందున ఆరు గ్యారెంటీలను వీలైనంత త్వరగా అమలు చేసే విషయంలో సీఎం కలెక్టర్లకు దిశానిర్దేశం.

సంక్రాంతి స్పెషల్.. పలు ప్రత్యేక రైళ్లు

(మొదటిపేజీ తరువాయి)

ఉదయం 7.50 గంటలకు తిరుపతి చేరుకోనుంది. తిరుగు ప్రయాణంలో 30వ తేదీ రాత్రి 8.25కు బయలుదేరి ఉదయం 8.50కి హైదరాబాద్ చేరుకుంటుంది. హైదరాబాద్-తిరుపతి (07449/07450) మరో స్పెషల్ ట్రైన్ ఈ నెల 27వ తేదీ సా.6.10కు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 6.45కు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 28వ తేదీ సాయంత్రం 5.15కు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.30కు హైదరాబాద్ చేరుకుంటుంది. హైదరాబాద్-కాకినాడ (07451/07452) స్పెషల్ ట్రైన్ ఈ నెల 29న రాత్రి 8.30కు బయలుదేరి మరుసటిరోజు ఉ.8 గంటలకు కాకినాడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 30వ తేదీ రాత్రి 9 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉ.9కి హైదరాబాద్ చేరుకుంటుంది.

శబరిమలకు పోటెత్తిన భక్తులు

(మొదటిపేజీ తరువాయి)

నాలుగు కిలోమీటర్ల దూరంలోనే వాహనాలు నిలిచిపోయాయి. నేడు తెల్లవారుజాము నాలుగు గంటల నుంచే భక్తులు అవస్థలు పడుతున్నారు. ఎరుమేలి నుంచి శబరిమలకు పాదయాత్రగా వెళుతున్నారు. రోజుకు లక్ష మందికిపైగా భక్తులు శబరిమలకు రావడం వల్ల తీవ్ర రద్దీ ఏర్పడిందని కేరళ దేవాదాయ శాఖ మంత్రి కె.రాధాకృష్ణన్ తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో సమస్యలు తలెత్తడం సాధారణమేనని వ్యాఖ్యానించారు. శబరిమలలో సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా.. అయ్యప్ప భక్తుల రద్దీ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. శబరిమలకు దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 51 ప్రత్యేక రైళ్లను కేటాయించింది. ప్రత్యేక రైళ్లు.. డిసెంబర్, జనవరి నెలల్లో వివిధ తేదీల్లో శబరిమలకు చేరుకుంటాయి.

రెజ్లింగ్‌కు దూరం

(మొదటిపేజీ తరువాయి)

ఏడాది లోక్సభ ఎన్నికలతోపాటు ఇతర అనేక బాధ్యతలు తనపై ఉన్నాయన్నారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో సమావేశమైన అనంతరం బ్రిజ్భూషణ్ ఈ మేరకు మాట్లాడారు. "నేను 12 ఏళ్లపాటు రెజ్లింగ్కు సేవలందించాను. అది మంచో, చెడో.. కాలమే సమాధానం చెబుతుంది. ప్రస్తుతం నేను రెజ్లింగ్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నా. క్రీడలతో నా సంబంధాన్ని తెంచుకుంటున్నాను. డబ్ల్యూఎఫ్ఎస్ఐ వ్యవహారాలను కొత్తగా ఎన్నికైన సంఘం చూసుకుంటుంది. నాపై అనేక ఇతర బాధ్యతలున్నాయి. లోక్సభ ఎన్నికలు కూడా సమీపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో క్రీడా రాజకీయాలకు దూరంగా ఉంటాను' అని బ్రిజ భూషణ్ వ్యాఖ్యానించారు. నడ్డాతో భేటీ సందర్భంగా రెజ్లింగ్ వ్యవహారాల ప్రస్తావనేదీ రాలేదన్నారు. డిసెంబరు 21న నిర్వహించిన డబ్ల్యూఎఫ్ఎస్ఐ ఎన్నికల్లో బ్రిజ్ భూషణ్ సన్నిహితుడైన సంజయ్ సింగ్ అధ్యక్షుడిగా ఎన్నికైన విషయం తెలిసిందే. అయితే.. కొత్త ప్యానెల్ను కేంద్ర క్రీడామంత్రిత్వ శాఖ ఆదివారం సస్పెండ్ చేసింది. అండర్-15, అండర్-20 జాతీయ రెజ్లింగ్ పోటీలను హడావుడిగా నిర్వహించేందుకు సిద్ధం కావడాన్ని తప్పుపట్టింది. అయితే.. యువ క్రీడాకారులు తమ కెరీర్లో ఒక ఏడాదిని కోల్పోకూడదనే ఉద్దేశంతోనే ఈ పోటీలను త్వరగా నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నట్లు బ్రిజ్ భూషణ్ తెలిపారు. మరోవైపు.. సమాఖ్య వ్యవహారాల పర్యవేక్షణ కోసం తాత్కాలిక ప్యానెల్ను ఏర్పాటు చేయాల్సిందిగా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ (ఐవోఏ)ను క్రీడామంత్రిత్వ శాఖ కోరింది. అథ్లెట్ల ఎంపిక సహా డబ్ల్యూఎఫ్ఎస్ఐ వ్యవహారాల నిర్వహణ, నియంత్రణ బాధ్యతలు ఈ తాత్కాలిక కమిటీ చూస్తుందని 'ఐవోఏ చీఫ్కు రాసిన లేఖలో పేర్కొంది. "కొత్త ప్యానెల్పై డబ్ల్యూఎఫ్ఎస్ఐ మాజీ ఆఫీస్ బేరర్ల ప్రభావం నేపథ్యంలో.. దాని పాలన, సమగ్రత విషయంలో ఆందోళనలు తలెత్తుతున్నాయి. దీని పరిష్కారానికి ఐవోఏ తగు చర్యలు తీసుకోవాలి" అని తెలిపింది.

సిమ్ కార్డ్ వినియోగదారులకు కొత్త నిబంధనలు

న్యూఢిల్లీ,డిసెంబరు 24 (ఆంధ్రపత్రిక): దేశంలో పెరిగే పోతున్న సైబర్ నేరాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త ఏడాది నుంచి సిమ్ కార్డ్ పొందేందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విధానాన్ని అంగీకరిస్తూ ప్రవేశ పెట్టిన టెలికమ్యూనికేషన్ బిల్-2023ను రాజ్యసభ, లోక్ సభ సభ్యులు ఆమోదించారు. దీనిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేయాల్సి ఉంటుంది. ఆమోద ముద్ర అనంతరం కొత్త సిమ్ కార్డ్ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. టెలికమ్యూనికేషన్ బిల్లు అమల్లోకి వచ్చిన తర్వాత నకిలీ సిమ్ కార్డ్ తీసుకున్న వినియోగదారుల్ని కఠినంగా శిక్షలు విధించే అవకాశం ఉంది. మూడేళ్లు జైలు శిక్ష, రూ.50 లక్షల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. జనవరి 1, 2024 నుంచి సిమ్ కార్డు ఆన్లైన్లోనే తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం వినియోగదారులు కేవైసీ వివరాల్ని అందించాలి. ఇక సిమ్ కార్డు అమ్మే డిస్ట్రిబ్యూషన్ సంస్థలు వెరిఫికేషన్ తప్పని సరి. పెద్ద సంఖ్యలో సిమాకార్డు అమ్మడాన్ని కేంద్రం నిషేధం విధించనున్నట్లు పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. సాధారణంగా మనం ఆధార్ కార్డు తీసుకునేందుకు ఎలా బయోమెట్రిక్ (వేలి ముద్రలు) ఇస్తామో, రాష్ట్రపతి ఆమోదం తర్వాత అమలయ్యే సిమ్ కార్డ్ నిబంధనల్లో భాగంగా ఎవరైతే సిమ్ కార్డ్ కొనుగోలు చేస్తారో వారు తప్పని సరిగా బయోమెట్రిక్ విధానాన్ని ఇవ్వాల్సి ఉంది. ఈ విధానంలో సైబర్ నేరస్తులు ఎక్కువ సిమ్ కార్డును కొనుగోలు చేసే వీలుండదు. ఇకపై టెలికం ఫ్రాంచైజీ తీసుకున్నవారు, లేదంటే సిమ్ కార్డ్ డిస్ట్రిబ్యూటర్స్, పాయింట్ ఆఫ్ సేల్ ఏజెంట్లు రిజిస్ట్రేషన్ తప్పని సరిగా చేసుకోవాలి. లేదని నిబంధనల్ని అతిక్రమిస్తే రూ.10 లక్షల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

జేఎన్.1తో భయపడాల్సిన అవసరం లేదు

కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా మహమ్మారిపై దేశం గతంలోనే పోరాడిందని.. కొత్త వేరియంట్పై ప్రజలు, పర్యాటక పరిశ్రమకు ఆందోళన అవసరంలేదన్నారు. కొత్త కేసుల వ్యాప్తితో మరోసారి లాక్ డౌన్ విధించే అవకాశం ఉంటుందా? అని విలేకర్లు అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి స్పందిస్తూ.. 'భయపడాల్సిన అవసరం లేదు. అది మళ్లీ వచ్చినా మనం పోరాడగలం. గతంలోనూ మనం ఈ మహమ్మారిపై పోరాడాం" అని సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ అమలుచేస్తోన్న ప్రగతిశీల విధానాలతో కొవిడ్ మహమ్మారి తర్వాత భారత ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకుందన్నారు. పర్యాటక రంగం సైతం గత పరిస్థితులకు భిన్నంగా ఉపాధిలో కొత్త అవకాశాలను కల్పించడంలో దోహదపడుతున్నాయన్నారు. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. నిన్న ఒక్కరోజే దేశవ్యాప్తంగా 656 కేసులు నమోదయ్యాయి. దీంతో ఆదివారం నాటికి దేశంలో మొత్తం క్రియాశీల కేసుల సంఖ్య 3,742కి చేరింది. మరోవైపు, దేశంలో డిసెంబర్ 21 వరకు 22 కొత్త కొవిడ్ వేరియంట్ జేఎన్.1 కేసులు నమోదయ్యాయని ఆరోగ్యశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇందులో అత్యధికంగా కేసులు గోవా(21)లో వెలుగులోకి వచ్చాయి. మిగిలిన ఒక్కటీ కేరళలో బయటపడింది. ఈ వేరియంట్ సోకిన వారు స్వల్ప లక్షణాలతో మాత్రమే బాధపడుతున్నారని, తొందరగా కోలుకుంటున్నారని అధికారులు చెబుతున్నారు.

అష్టభుజి ఆకారంలో గర్భగుడి

అయోధ్య,డిసెంబరు 24: ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం వచ్చే ఏడాది జనవరి 22న జరగనుంది. ఎంత పెద్ద ప్రకృతి విపత్తు వచ్చినా 2,500 ఏళ్లు తట్టుకుని నిలబడేలా ఈ ఆలయాన్ని డిజైన్ చేసినట్లు ఆర్కిటెక్ట్ ఆశీశ్ సోంపురా తెలిపారు. ఆలయ నిర్మాణంలో పచ్చదనానికి పెద్దపీట వేసినట్లు వివరించారు. అయోధ్య రామాలయాన్ని భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా నాగర శైలిలో నిర్మిస్తున్నారు. అష్టభుజి ఆకారంలో గర్భ గుడిని తీర్చిదిద్దుతున్నారు. భారతదేశంలో గర్భ గుడి అష్టభుజి ఆకారంలో ఉన్న దేవాలయాలు చాలా తక్కువని సోంపురా తెలిపారు. కానీ అయోధ్య రామాలయం గర్భ గుడి ఆ ఆకారంలోనే ఉందని వెల్లడించారు. ఆలయ శిఖరం కూడా అష్టభుజి ఆకారంలోనే ఉంటుంది. ఉత్తర భారతం, పశ్చిమ, తూర్పు ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే నాగర శైలిలో ఆలయాన్ని నిర్మిస్తున్నారు. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని ఇచ్చేందుకు సహజ సిద్ధంగా ఉండేలా ఆలయాన్ని డిజైన్ చేశామని ఆశీశ్ సోంపురా వివరించారు. ప్రధాన ఆలయ సముదాయం వరకు వెళ్లే కారిడార్లో 35వేల నుంచి 40వేల మంది ప్రయాణించే అవకాశం ఉంది. వృద్ధులు, అంగవైకల్యం ఉన్న భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. 'ప్రస్తుతం ఆలయ సముదాయం మొత్తం 58 ఎకరాల్లో విస్తరించి ఉంది. ట్రస్టు మాత్రం ఈ విస్తీర్ణాన్ని 108 ఎకరాలకు విస్తరించాలని కోరుతోంది. కానీ అక్కడ మేము ప్రాథమిక సౌకర్యాలు మాత్రమే ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ఆ ప్రదేశంలో పచ్చదనంపై దృష్టి పెడతాం. ఆలయ కాంప్లెక్స్ లోపల తక్కువ భవనాలుంటాయి. మ్యూజియం, పరిశోధనా కేంద్రం, ప్రార్థన మందిరం మొదలైన ఇతర సౌకర్యాలను బయట ఉంచాలని మేము అనుకుంటున్నాం' అని ఆశీశ్ సోంపురా తెలిపారు.

ఆసక్తి కరంగా ఏపీ రాజకీయం

ఏపీలో ఎన్నికల రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. జగన్ తిరిగి గెలుపు ఖాయమనే ధీమాతో ఉన్నారు. చంద్రాబు, పవన్ ఎలాగైనా పవన్ ను ఓడించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు. జగన్‌ను ఓడించేందుకు అందరినీ చంద్రబాబు కూడగడుతున్నారు. తాజాగా..నాడు జగన్ గెలుపులో కీలకంగా పని చేసిన ప్రశాంత్ కిశోర్ తోనూ మంత్రాంగం ప్రారంభించారు. మరి..చంద్ర బంధంలో జగన్ చిక్కుకుంటారా. ఏం జరుగుతోంది. ఏపీలో కొత్త రాజకీయం మొదలైంది. జగన్‌ను ఓడించేందుకు చంద్ర దండు సిద్దమైంది. ఎలాగైనా అధికారం దక్కించుకోవటమే లక్ష్యంగా చంద్రబాబు కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నారు. ఇప్పటికే పవన్ కల్యాణ్‌తో పొత్తు ఖాయం చేసుకున్న చంద్రబాబు..ఇప్పుడు ప్రశాంత్ కిషోర్‌ను రంగంలోకి దించారు. అటు బీజేపీతోనూ పొత్తు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. జగన్‌కు పోటీగా సంక్షేమ పథకాలు ప్రారంభించారు తమ పార్టీ నేతలకు సీట్లు తగ్గినా..ముందు అధికా రం కోసం మిత్ర పక్ష పార్టీలకు ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ప్రతీ సందర్భంలో త్యాగాలకు సిద్దం కావాల ంటూ పిలుపునిస్తున్నారు. ఢిల్లీ నుంచి గల్లీ దాకా చంద్రబాబు అందు బాటులో ఉన్న ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పవన్ కల్యాణ్‌తో పొత్తుతో గోదావరి జిల్లాల్లో పై చేయి సాధించాలనేది చంద్రబాబు వ్యూహం. జనసేనకు ఆ రెండు జిల్లాల్లోనే మెజార్టీ సీట్లు కేటాయించే అవకాశం ఉంది. ఇక..అర్బన్ ప్రాంతంలో వైసీపీ పైన కొన్ని వర్గాల్లో ఉన్న ప్రతికూల అంశాలను తమకు అనుకూలంగా మలచుకోవాలని భావిస్తున్నారు. ఇక, జగన్‌కు కంచుకోటగా ఉన్న రాయలసీమ, గ్రామీణ ప్రాంతంలో పట్టు సాధించేందుకు ఇప్పుడు ప్రశాంత్ కిషోర్‌తో మంత్రాంగం ప్రారంభించారు. తాజాగా చంద్రబాబు - ప్రశాంత్ కిషోర్ భేటీలో కీలక చర్చ జరిగింది.జగన్ బలం - బలహీనత గురించి అవగాహన ఉన్న ప్రశాంత్ కిషర్ సలహాలు తమకు కలిసి వస్తాయని చంద్రబాబు అంచనా వేస్తున్నారు. దీని ద్వారా పవన్ కల్యాణ్, ప్రశాంత్ కిషోర్‌తో పాటుగా మరి కొందరి తెర వెనుక మద్దతుతో చంద్రబాబు ఎన్నికల బరిలో దిగుతున్నారు. ఇటు జగన్ ఎంత మంది కలిసి వచ్చినా తాను సింగిల్ గానే పోటీ చేస్తానని ప్రకటించారు. పొత్తులు, చంద్రబాబు ఎత్తులు గమనించి అవసరమైన నియోజకవర్గాల్లో ఇంఛార్జ్‌ల మార్పు ప్రారంభించారు. సంక్షేమం-సామాజిక న్యాయం అమలు చేస్తూ ఓట్ బ్యాంక్ పెంచుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ప్రశాంత్ కిషోర్ 2019 ఎన్నికల తరువాత జగన్ తో దూరంగా ఉంటున్నారు. ఐ-ప్యాక్ తోనూ ప్రశాంత్ కిషోర్‌కు సంబంధాలు లేవు. ఐ -ప్యాక్ రుషి రాజ్ సింగ్ టీం ప్రస్తుతం వైసీపీకి సపోర్ట్ చేస్తోంది. ప్రశాంత్ కిషోర్ టీడీపీ గెలుపు కోసం రంగంలోకి దిగినా నష్టం లేదని వైసీపీ వాదిస్తోంది. జగన్ కేంద్రంగానే ఎన్నికలు జరుగతాయని వైసీపీ నేతలు విశ్లేషిస్తున్నారు.

జగన్‌ను రాష్ట్ర ప్రజలు క్షమించరు

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నించారు. పెదకూరపాడు, తణుకు, అమలాపురం, గజపతినగరం నియోజకవర్గాల నుంచి పెద్దసంఖ్యలో వైకాపా నేతలు, కార్యకర్తలు ఇవాళ పార్టీలో చేరారు. చంద్రబాబు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వా నించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. తన సినిమా అయిపోయిందని జగన్కు కూడా అర్థమైందన్నారు. అందుకే వైకాపా నుంచి రాజకీయ వలసలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రజలు జగన్ని మార్చాలని నిర్ణయించినప్పుడు ఇక ఎమ్మెల్యేలను బదిలీ చేసి ఏం లాభమని ఎద్దేవా చేశారు. మద్యపాన నిషేధం చేయకపోతే ఓటు అడగనన్న వ్యక్తి ఇప్పుడు మహిళల భర్తలు, బిడ్డలతో ఏళ్ల తరబడి తాగిం చేందుకు సిద్ధమయ్యారని విమర్శించారు. రాష్ట్రంలో పరిశ్రమలన్నీ పారిపోయాయి, ఒక్కరికీ ఉద్యోగం రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖలోనే రూ.40వేల కోట్ల భూ కబ్జాలు జరిగాయని, ఆ భూ దందా లన్నీ 22ఏ నిబంధన ఉల్లంఘించే జరిగాయని ఆరోపించారు. ఓట్ల దొంగలు వచ్చి బతికున్న వారినీ చంపేస్తున్నారని దుయ్యబట్టారు. పెదకూరపాడు ఎమ్మెల్యే జగన్కు బినామీగా రెండు జిల్లాల్లో ఇసుక కొల్లగొట్టాడని ధ్వజమెత్తారు. కృష్ణా నదికి అడ్డంగా రోడ్డు వేసిన ఇసుక మాఫియా వైకాపాదని మండిపడ్డారు. ఒకప్పుడు రొయ్య మాదిరి మీసాలు మెలేసిన ఆక్వా రైతులు ఇప్పుడు పూర్తిగా చితికిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే యజ్ఞాలు, హెూమాలు పూజలు చేశానని...తన కోసం కాదని స్పష్టం చేశారు. అక్రమ కేసులకు భయపడి ప్రజలు బయటకు రాకుంటే, మీ జీవితాలకు మీరే మరణ శాసనం రాసుకున్నట్టని పిలుపునిచ్చారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలు ఏకపక్షంగా జరగాలని ఆకాంక్షించారు. తాను అందరి వాడిని కానీ ఏ ఒక్కడి వాడిని కాదని.., ఎక్కడ సమస్యలు ఉంటే తాను అక్కడ ఉంటానని స్పష్టం చేశారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవంతో కష్టపడి, ప్రజల కష్టాలు తీర్చుతానని చెప్పారు. ఓటమి భయంతోనే తెలుగుదేశం ప్రకటించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని కాపీ కొట్టి జగన్ అమలు చేస్తానంటున్నారని విమర్శించారు. ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చినంత మాత్రాన నిత్యావసరాలు, అధిక బిల్లులు, ధరలు రూపేణా దోచింది తిరిగి ఇస్తాడా అని నిలదీశారు. రాబోయే మూడు నెలల్లో ఇంటికి పోయే జగన్ రాజధానిని విశాఖకు మారుస్తాడా? అని ప్రశ్నించారు. కోర్టులు చీవాట్లు పెట్టినా సిగ్గుపడట్లేదని మండిపడ్డారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు 5 కోట్ల మంది ప్రజలకు జగన్మోహన్ రెడ్డికి మధ్య అని చెప్పారు. జగన్ లా విలువలు లేని రాజకీయాలు ఎవ్వరూ చేయలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలో ప్రభుత్వాలు మారినా అభివృద్ధి నిరోధక చర్యలు లేవని చంద్రబాబు గుర్తుచేశారు.

రేపే సీఎం జగన్ చేతుల మీదుగా ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభం

ఒలంపిక్స్ తరహాలోనే ఆడుదాం ఆంధ్ర - సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి రజని



గుంటూరు ప్రతినిధి, డిసెంబరు 24(ఆంధ్రపత్రిక): నల్లపాడులోని లయాల పబ్లిక్ స్కూల్ లో అద్దాతేడా పోటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డిసెంబర్ 26న ప్రారంభించనున్న నేపథ్యం లో అక్కడి ఏర్పాట్లను ఆదివారం రాష్ట్ర వైద్యదేగ్యశాఖ మంత్రి విడవల రజని శాసనమండలి విప్ లేళ్ళ అప్పిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి శాసనసభ్యులుమ మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజని మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో చేయటానికి అడుగులు ముందుకు చేస్తుందన్నాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుంటూరులో డిసెంబరు 26న బయాల పబ్లిక్ స్కూల్ లో ప్రారంభించనున్నారన్నారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు అధికారులు శరవేగంగా చేపట్టము జరుగుతున్నదని, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం గ్రామస్థాయి నుంచి టాలెంట్‌వెలికితీసే 15 సంవత్సరాల వయస్సు నుంచి 60 సంవత్సరాల వయస్సు ఉన్న వారి టాలెంట్‌గ్రామస్థాయి నుంచి ఎంపిక చేసే రాష్ట్ర స్థాయి వరకు పోటీలకు తీసుకెళ్ళటానికి చక్కని ప్రణాళిక రూపొందించటం జరిగిందన్నారు. గ్రామస్థాయి నుంచి ప్రభుత్వమే పూర్తి ఖర్చు చేస్తూ 26 నుంచి 2024 ఫిబ్రవరి 10వరకు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడలు నిర్వహించటం జరుగుతుందన్నారు. జిల్లాలోఇప్పటికీ 1,25,000 నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవటం జరిగిందన్నారు. శాసనమండలి విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ తెలుగు నెలల కాలంలో రానున్న టుంది.సాధారణ ఎన్నికలు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ముఖ్యంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమాల దిశగా ప్రగతి పథాన పయనిస్తూ శర్తిస్థాయిలో ఉన్న పేదరికాన్ని తొలగించటానికి చేస్తున్నటువంటి ప్రయత్నం. ప్రజల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఉన్న స్థానాన్ని చూసి రాష్ట్రం లోని, దేశంలోని అన్ని పార్టీలు కలిసి ఏదో ఒక విధంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ఓడించాలని అందరూ కలిసి అడుగులు వేస్తున్నానన్నారు. జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి లయోల పబ్లిక్ స్కూల్ కు ఉదయం 10 గంటలకు చేరుకుంటారని, 12 గంటల వరకు అన్ని విభాగాల్లోని క్రీడాకారులతోసమావేశం అవుతారన్నారు. ఆఫీసియల్ క్రీడలు తరహాలోనే క్రీడా పోటీలను ప్రారంభించటానికి ఏర్పాటుసిద్ధం చేశామన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు ఐదు విభాగాల్లో మహిళలు, పురుషులు 15 సంవత్సరాలు వయస్సు ఉన్న వారి నుంచి 60 సంవత్సరాలు లోపు వయస్సు ఉన్న క్రీడా స్ఫూర్తి ఉన్నదారందరిని రిజిస్టర్ చేయటం జరిగిందన్నారు. జిల్లాలో 1,23,000 మంది క్రీడల్లో పాల్గొనటానికి రిజిస్టర్ చేసుకోవటం జరిగిందన్నారు. జోఖో క్రికెట్ కం, షటిల్‌బ్యాట్మింటన్ చాలీబాల్ క్రీడాకారులను ముఖ్యమంత్రి పరిచయం చేసుకుంటారన్నారు. రాష్ట్ర స్థాయిలో క్రికెట్ విజేతలకు రూ.లక్షల బహుమతి ఇవ్వటం జరుగు తుందన్నారు. శాసనసభ్యులు మహమ్మద్ ముస్తఫా, మేయర్ కావటి శివనాగ మనేవార నాయుడు మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ లక్షలాది మంది యువకులు, స్పోర్ట్స్ పర్సన్స్ హాజరవు తున్నారు. క్రీడాకారులందరూ హాజరవుతున్నారన్నారు. ఇది వినూత్నమైన కార్యక్రమమని, అభివృద్ధి, సూచికల్లో చాలా విషయాలు ఉన్నా క్రీడల్లోను ఏ రాష్ట్రం, ఏ దేశం ముందుఉంటే అది అభివృద్ధికి సూచికగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఒలంపిక్స్ లో ఎక్కువ బంగారు పతాకాలు సాధించిన చైన అభివృద్ధి సూచికగా ఉందన్నారు. రాష్ట్రంలో క్రీడలు అభివృద్ధి చెందాలని రాష్ట్ర ముఖ్యమంత్రి క్రీడలను అభివృద్ధి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు బాలవజ్ర బాబు సజీలా, డీసీసీబి చైర్మన్ రతాంశెట్టి సీతారామాంజనేయులు, గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ నిమ్మకాయల రాజ నారాయణ గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నూజివీడు ప్రజలకు త్వరలో తీపి కబురు

సాకారం కానున్న రైల్వే లైన్ -ఎమ్మెల్యే ప్రతాప్, ఎంపీలు కోటగిరి శ్రీధర్, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ల కృషి ఫలితం- నూజివీడు మండల బిజెపి అధ్యక్షులు గొగినేని శ్రీనివాస కుమార్ అప్పారావు చే మండల కమిటీ తీర్మానం - సామాజికవేత్త చాట్రాతి రామకృష్ణ వెల్లడి

నూజివీడు, డిసెంబరు 24(ఆంధ్రపత్రిక): నూజివీడు నియోజకవర్గ ప్రజానీకం ఎన్నాళ్ళనుండో ఎదురుచూస్తున్న ఓ గొప్ప పండుగ దినం త్వరలోనే రానుందని సామాజికవేత్త చాట్రాతి రామకృష్ణ వెల్లడించారు. నూజివీడులో ఆయన శనివారం మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షల మేరకు, అవసరాల కొరకు, అభివృద్ధి మేరకు పట్టణాన్ని తాకుతూ రైల్వే లైన్ వెళ్లాలనే కోరిక బలీయంగా ఉన్నట్లు చెప్పారు. తాను రైతుగా ఉన్నప్పుడని, రైతుగానే జీవితాన్ని కొనసాగిస్తున్నానని, తనకు ఉన్న పరిచయాల మేరకు నూజివీడు నియోజకవర్గానికి రైల్వే లైన్ తీసుకురావాలనే తలంపు వచ్చినట్లు చెప్పారు.నూజివీడు మండల బిజెపి అధ్యక్షులు గొగినేని శ్రీనివాస కుమార్ అప్పారావు కుమార అప్పారావు చే మండల కమిటీ లో ఈ మేరకు తీర్మానం చేసి, పార్టీ తరఫున బిజెపి అధిష్టానానికి పంపినట్లు చాట్రాతి రామకృష్ణ తెలిపారు. గుడివాడ రైల్వే జంక్షన్ నుండి నూజివీడు నియోజకవర్గం, నూజివీడు పట్టణాన్ని తాకుతూ సూరేపల్లి, సోమవారం గ్రామాల నుండి విస్సన్నపేట, తిరువూరు ల మీదుగా మధిర కు కలపడం వలన పక్క రాష్ట్రమైన తెలంగాణకు అనుసంధానం జరుగుతుందన్నారు. ఇప్పటికే రూట్ మ్యాప్ తయారుచేసి రైల్వే శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు, ఏలూరు లోక్ సభ సభ్యులు కోటగిరి శ్రీధర్, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ల కృషి ఫలితం గా తమ ప్రయత్నం ముందుకు సాగిందని వివరించారు. అందరి ఆకాంక్షలు నెరవేర్చే దిశగా వేస్తున్న అడుగులకు అన్ని దశలలో ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు, ఏలూరు లోక్ సభ ఎంపీ కోటగిరి శ్రీధర్, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావులకు వినతి పత్రాలు అందించటం జరిగిందని, వారి సహకారం ఎప్పటికీ మరువలేదని అన్నారు. ఇన్నాళ్లకు నూజివీడు రైల్వే జంక్షన్ పేరుతో హనుమాన్ జంక్షన్ లో రైల్వే స్టేషన్ కొనసాగుతోందన్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే అతిథులు, బంధువులు సైతం నూజివీడు రైల్వే జంక్షన్ ను వీక్షించి, రైల్వే జంక్షన్ ఉన్న ప్రాంతమే నూజివీడుగా భ్రమ పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి భ్రమలకు తావు లేకుండా శాశ్వతంగా నూజివీడు పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా రైల్వే స్టేషన్ ను సాధించనున్నట్లు తెలిపారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు జీవీఎల్ నరసింహారావు నేతృత్వంలో ఈనెల 13వ తేదీన నూజివీడు మీదుగా రైల్వే లైన్ ప్రతిపాదన లేఖను సమర్పించినట్లు చెప్పారు.ఇందుకుగాను కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కేంద్రం నుండి గ్రీన్ సిగ్నల్ త్వరలో రాగానే ప్రత్యేక కేంద్ర బృందం వచ్చి రైల్వే రూట్ మ్యాప్ ఖరారు కోసం సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేంద్రం నుండి గ్రీన్ సిగ్నల్ త్వరితగతిన రావాలని నూజివీడు నియోజకవర్గ ప్రాంత ప్రజానీకం ఆకాంక్షిస్తున్నారు. సర్వే పూర్తి కాగానే నివేదికను కేంద్రానికి, సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు సమర్పిస్తారని చెప్పారు. అనంతరం రైల్వే స్టేషన్ రూట్ లైనింగ్ ఏర్పాటుకు నిర్మాణాలు ప్రారంభిస్తారని వివరించారు. ఈ శుభ పరిణామాల నేపథ్యంలో త్వరలోనే నూజివీడుకు రైల్వే స్టేషన్ రానున్నదని ఆనందోత్సాహాల నడుమ ప్రకటించారు.

రైల్వే స్టేషన్, రైల్వే లైన్ రాకతో రైతులకు నిజమైన పండుగ : నూజివీడు ప్రాంతంలోని ప్రపంచ ఖ్యాతి పొందిన మామిడి ఇతర రాష్ట్రాలు విదేశాల ఎగుమతులకు రైల్వే లైన్ ఎంతగానో దోహదం చేస్తుందని సామాజికవేత్త చాట్రాతి రామకృష్ణ తెలియజేస్తున్నారు. సమీప గన్నవరం నియోజకవర్గమైన బాపులపాడు మండలం మల్లవల్లి సమీపంలోని స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఎస్ ఈ జెడ్), త్వరలో రాబోయే కోల్ మైన్స్ నూజివీడు నియోజకవర్గంలోని ముసునూరు మండలం సూరేపల్లి, చాట్రాయి మండలం సోమవారం గ్రామాలలో నుండి లభించే గొప్ప ఖనిజ సంపద భూగర్భ బొగ్గు ఉత్పత్తిని తరలించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి మచిలీపట్నం పోర్టు రూట్ దగ్గర చేస్తూ సుమారుగా 50 కిలోమీటర్ల దూరాన్ని తగ్గించటం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో రైతాంగం పండిస్తున్న అత్యంత నాణ్యత ప్రమాణాలు కలిగిన పొగాకు, మొక్కజొన్న, పత్తి, పచ్చిమిర్చి, మినుము, ధాన్యం వంటి పంటల ఎగుమతికి రైల్వే లైన్ ఉపయోగపడుతుందన్నారు.

దిగవల్లి గ్రామ చెరువులో గుర్తుతెలియని మృతదేహం

నూజివీడు,డిసెంబర్ 24, (ఆంధ్రపత్రిక):నూజివీడు మండలం దిగవల్లి గ్రామ సమీపంలో ఉన్న నల్లయ్య కుంట చెరువు లో ఆదివారం గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. కొందరు వ్యక్తులు చేపలు పట్టేందుకు చెరువు వద్దకు వెళ్ళగా గుర్తు తెలియని మృతదేహం తేలి ఆడుతూ ఉండడాన్ని గమనించారు. సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలికి చేరుకున్న రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ పరిశీలించి, కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పరిశీలించగా అతని జేబులో ఉన్న పర్సులో అతను గుర్తింపు కార్డు ఫోటో కలిగి ఉండగా నూజివీడు పట్టణంలో నివాసముంటున్న కాటూరి శేషగిరిరావుగా గుర్తించిన పోలీసులు స్వగ్రామం తూర్పు దిగవల్లి గా గుర్తించారు.ల

రాష్ట్ర భవిష్యత్ కోసం చేసిన మాహా యాగంలో భాగస్వామ్యం కావటం నా అదృష్టం



విజయవాడ,డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక): టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాసంలో మూడు రోజులుగా వేద పండితులు శ్రీనివాసాచార్యుల పర్యవేక్షణలో 40 మంది రిత్వికులతో అత్యంత వైభవంగా జరుగుతున్న మహా చండీయాగం యాగం హోమ క్రతువు, సుదర్శన నారసింహ హోమం హోమం

టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్

పూర్ణ హుతి కార్యక్రమంలో నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానంతో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పాల్గొన్న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీసీ నాయకులు పెందుర్తి శ్రీనివాస్ స్వామి వారి ఆశీర్వాదం , నారా చంద్రబాబు నాయుడు, అమ్మ భువనేశ్వరి ఆశీస్సులు తీసుకోవడం సంతోషంగా ఉందని, రాష్ట్ర శ్రేయస్సు మన బిడ్డల భవిష్యత్ కోసం జరిగిన మాహా యాగ క్రతువులో నాకు కుటుంబ సమేతంగా పాల్గొనే అవకాశం కల్పించిన నారా చంద్రబాబు నాయుడి ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) కృతజ్ఞతలు తెలిపుతూ, యాగం అనంతరం పార్టీ నాయకులనే స్వంత కుటుంబ సభ్యులుగా భావిస్తూ నారా భువనేశ్వరి నూతన వస్త్రాలు బహూకించటం చాలా సంతోషంగా ఉందని తెలిపిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

భీమా కోటేశ్వరరావు కు ఘన సత్కారం



బాపట్ల డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక):అయోధ్య రామ మందిరం నిర్మాణానికి నిధులు సమకూర్చి విశేష కృషి చేసిన బాపట్ల అర్ ఎస్ ఎస్ సభ్యులు భీమా కోటేశ్వరరావు కు ఆదివారం స్తానిక రోటరీ కళ్యాణ మండపంలో ఘనంగా సత్కరించారు.అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది.శ్రీ రామ ఉత్సవ కమిటీ బాపట్ల అధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కోటేశ్వర రావు తో పాటు ,బొమ్మి శెట్టి బాలాజీ, లెళ్ల సుధాకర్,మామిడి రమేష్,బుల్లురి.భావన్నారాయణ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శివ స్వామీ,బెజవాడ. వెంకటేశ్వర్లు,కొత్త. పద్మా,రజినీ,బాబు నాగేంద్ర,యార్లగడ్డ.లక్ష్మీనారాయణపారేపల్లి. చంద్రా కొండవీటి.శ్రీను మని.యాదవ్ బుర్లే.రతయ్యలు పాల్గొన్నారు.

నిర్లక్ష్యపు నీడలో కృష్ణదేవరాయని క్రీ.శ.1516 నాటి శాసనం

మరుగున పడిన కృష్ణదేవరాయని శాసనాన్ని పరిరక్షించాలి: డా ఈమని శివనాగిరెడ్డి



మాచర్ల / విజయవాడ, డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక): విజయ నగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలి శాసనం పల్నాడు జిల్లా అటవీ ప్రాంతంలో మరుగునపడి ఉందని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో, డా? ఈమని శివనాగిరెడ్డి చెప్పారు. మాచర్లకు చెందిన వారసత్వ కార్యకర్త సతీస్ పావులూరి, ఇంకా శివశంకర్, మణిమేల ఇచ్చిన సమాచారం మేరకు, పల్నాడు జిల్లా, మాచర్ల మండలం, కొప్పునూరు వద్ద అటవీ ప్రాంతంలో ఉన్న గుండాల శిథిలాలయం వద్ద భూమిలో కూరుకు పోయిన క్రీ.శ.1516 నాటి నాపరాతిపై చెక్కిన తెలుగు శాసనాన్ని ఆయన ఆదివారం నాడు పరిశీలించారు. ఆ శాసనంలో శ్రీకృష్ణదేవరాయలు కొండవీడు, నాగార్జున కొండలను జయించి పాలిస్తుండగా, ఆయన ప్రధాని తిమ్మరుసు చేత, నాగార్జున కొండ సీమను నాయంకరంగా పొందిన స్థానిక పాలకుడు బస్వానాయకుడు, నాగుల వరానికి దక్షిణంగా ఉన్న మల్లెగుండాల గ్రామాన్ని (ప్రస్తుతం ఆ గ్రామం లేదు) స్థానిక తిరువెంగళనాథునికి ఆలయ నిర్వహణకు దానం చేసిన వివరాలున్నాయని శివనాగిరెడ్డి తెలిపారు. ఆ శాసనం చారిత్రక ప్రాధాన్యతను గ్రామస్తులకు వివరించిన ఆయన, నిర్లక్ష్యంగా పడి ఉన్న ఈ శాసనాన్ని కొప్పునూరుకు తరలించి, పీఠంపై నిలబెట్టి చారిత్రక వివరాల బోర్డును ఏర్పాటు చేసి, భవిష్యత్తరాల కోసం కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొప్పునూరుకు 5 కి.మీ.ల దూరంలో నడచి వెళ్లటానికే కష్టమైన ప్రాంతంలో ఉన్న ఈ శాసనం వద్దకు వెళ్లటానికి సహకరించిన దుర్గంపూడి యుగ్నాథ్రెడ్డి, రమేష్ ఉప్పుతోళ్ల, డి.ఆర్. శ్యాంసుందరరావులకు శివనాగిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలుగు మహాసభలకు హర్యానా గవర్నర్



రాజమహేంద్రవరం,డిసెంబరు 24(ఆంధ్రపత్రిక): ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ , చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అంధ్రమేవ జయతే! నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా తేదీలు 5,6,7 జనవరి 2024 శ్రీ రాజరాజనరేంద్రుల వారి పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం,గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల అధినేత చైతన్యరాజు తెలిపారు. మహాసభల సమన్వయకర్త శ కేశిరాజు రామప్రసాద్ , ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కలసి ఆహ్వానించినట్లు తెలిపారు. 6 జనవరి 2024 సాయంత్రం 6 గంటలకు జరిగే తెలుగు తోరణం సభకు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రముఖులకు "రాజరాజ నరేంద్ర విశిష్ట పురస్కారాలను" ప్రదానం చేసి ఆత్మీయ సందేశాన్ని ఇవ్వనున్నారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ నూతన పాలకవర్గం



విజయవాడ,డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక): విజయవాడలోని ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ పాలడుగు వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2026 సంవత్సరానికి అసోసియేషన్ అధ్యక్షులుగా రాజా నాగుమోతు, ఉపాధ్యక్షులుగా కాజ వెంకట సత్యచలపతిరావు, కుచ్చర్లపాటి సత్యనారాయణరాజు ప్రధాన కార్యదర్శిగా అల్లాడ వీరవెంకట సత్యనారాయణ, కార్యదర్శు లుగా రావి శరత్ బాబు, చెన్నుపాటి వినయ్, కోశాధికారిగా పొట్లూరి చంద్రశేఖరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలియజేశారు.

ముక్కోటి భక్తులకు సౌకర్యాలు కల్పించాం
ఆంధ్రపత్రిక కథనానికి స్పందన

బచ్చుపేట వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఈ.ఓ
విఐపిలకు అన్ని దేవాలయాల వలె మర్యాదలు.
దేవాలయానికి భక్తులు ఈ.ఓ. కోసం రారన్న ఈ.ఓ

మచిలీపట్నం డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక): ముక్కోటి ఏకాదశికి అన్ని దేవాలయాల వలె మచిలీపట్నం బచ్చుపేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని ఈ.ఓ . చక్రధరరావు పేర్కొన్నారు.ఆంధ్రపత్రికలో (24 డిసెంబర్) ఆదివారం "ముక్కోటి దర్శనానికి కోటి కష్టాలు" శీర్షికన వార్త ప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈ వార్తా కథనం పై ఈ.ఓ. చక్రధరరావు స్పందిస్తూ తిరుమల తిరుపతి తదితర దేవాలయాల్లో మాదిరిగానే ముక్కోటి కి భక్తులకు సౌకర్యాలు వారి దేవాలయంలో కల్పించామన్నారు. అన్ని దేవాలయాల్లో విఐపిలకు ఇచ్చే విధంగా మా దేవాలయంలోనూ సౌకర్యాలు కల్పించామన్నారు. ముక్కోటి ఘడియల్లోనే భక్తులు దర్శనం చేసుకోవడానికి తహతహలాడలేదని, కావాలంటే సిసి కెమేరాల్లో చూసుకోవచ్చని ఈఓ పేర్కొనడం విశేషం. క్యూలో భక్తులు నిలబడలేదని ఆయన పేర్కొన్నారు. పైగా ఈ.ఓ. దేవాలయంలో లేరనే అంశంకి సంబందించి భక్తులు దేవుని దర్శనానికి వస్తారని, ఈ .ఓ .కోసం రారని ఆయన పేర్కొనడం గమనార్హం.

ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో మైలవరం పట్టణంలో బీసీల ఐక్యత ర్యాలీ

విజయవాడ ,డిసెంబరు 24(ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో మైలవరం పట్టణంలో బీసీల ఐక్యత ర్యాలీ నిర్వహించారు. బీసీల ఐక్యత ర్యాలీకి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎన్. మారేష్ విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ సీటు బీ.సీలకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ విజయవాడ పార్లమెంటరీ పరిధిలోని



అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీ.సీల ఆత్మీయ సమావేశాలు ఐక్యత ర్యాలీలు నిర్వహి స్తున్నామని దానిలో భాగంగా మైలవరం పట్టణంలో బీసీల ఐక్యత ర్యాలీ నిర్వహిం చామని తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమానికి మైలవరం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి దాదాపు 30కి పైగా కుల సంఘాల నాయకులు యువత పెద్ద ఎత్తున హాజరవ్వటం హర్షించదగ్గ విషయం 1952 నుంచి 2019 వరకు 17 సార్లు పార్లమెంటుకు ఎన్నికలు జరిగితే ఒక్కసారి కూడా బీసీ వ్యక్తికి అవకాశం రాకపోవడం దురదృష్టకరం విజయవాడ పార్లమెంటు పరిధిలో 16 లక్షల ఓటర్లు ఉంటే వారిలో ఎనిమిది లక్షల పైగా బీసీలు ఉన్నారు కాబట్టి బీసీ అభ్యర్థికి ఎంపీ పదవి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాంఅదేవిధంగా ఎన్టీఆర్ జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉంటే రెండు ఎస్సీ రిజర్వుడు స్థానాలు నిర్వహిస్తే మిగతా ఐదు అసెంబ్లీ స్థానాల్లో ఒక్క బీసీ కూడా ఎమ్మెల్యేగా లేకపోవడం దురదృష్టకరం ఇదేనా ప్రజాస్వామ్యం కాబట్టి జిల్లాని ఒక యూనిట్ గా చేసుకొని రెండు అసెంబ్లీ టికెట్లు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాంగడిచిన నాలుగున్నర సంవత్సరాలలో బీసీలు ఆత్మ గౌరవాన్ని గౌరవించిన వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని సర్పంచ్ స్థాయి నుంచి రాజ్యసభ స్థానాల వరకు , మంత్రివర్గంలోనూ నామినేటెడ్ పదవుల్లోనూ ఎమ్మెల్సీలుగాను బీసీలకు రాజ్యాధికారంలో 65% పైగా వాటా ఇచ్చిన ఘనత వైయస్ జగన్కు దక్కుతుందని కాబట్టి విజయవాడ పార్లమెంటు చరిత్రను పరిశీలించి బీసీలకు అవకాశం కల్పించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని కోరుతున్నాంఅదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు గారికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీలకు ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం తరఫున ఆపిల్ చేస్తున్నావ్ విజయవాడ పార్లమెంటు చరిత్రను పరిశీలించి బీసీ అభ్యర్థికి విజయవాడ ఎంపీ టికెట్ కేటాయించాలని కోరుతున్నాం.అదేవిధంగా యుద్ధ ప్రాతిపదికన కుల గణన ప్రక్రియను ప్రారంభించి బీసీ జనాభా లెక్కలు బయటకు తీయాలని కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 1. వేముల బేబీ రాణి,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు2. ఈతాకులు జగదీష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు3. రాజులపాటి కళ్యాణి,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు,4. రామాంజనేయులు రాష్ట్ర కార్యదర్శి5. దేరంగుల నాని,యువజన విభాగం అధ్యక్షులు 6. వేములకొండ సుబ్బారావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ7. కోమటి కోటేశ్వరరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి8. మట్ట రవికుమార్9. కందుల శివకృష్ణ10. ఉయ్యూరు వెంకటేశ్వరరావు11. కందుల రామకృష్ణ మొదలగు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

దాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో ఘనంగా హనుమత్ వ్రతాలు



మైలవరం, డిసెంబర్ 24: (ఆంధ్రపత్రిక): మైలవరంలో వేంచేసియున్న ద్వారకాతిరుమల దేవస్థాన దత్తత దేవాలయమైన ఆంజనేయ స్వామి గుడినందు జరుగుచున్న హనుమద్దీక్షా పీఠం 32వ సంవత్సర కార్యక్రమములలో భాగంగా చైర్మన్ ఎస్.వి సుధాకరరావు ఆధ్వర్యములో ఆదివారం హనుమత్ వ్రతములు జరిగినవి. ఉదయం నుండి నాలుగు విడతలుగా జరిగిన ఈ వ్రతములలో 120 మంది దంపతులు పాల్గొనినారు.

వ్రతములు అయిన తరువాత హనుమాన్ దీక్షాపరులచే గ్రామోత్సవం జరిగినది. అనంతరం జూలూరు పాపయ్య సౌజన్యంతో జరిగిన అన్నదాన కార్యక్రమంలో 1800 మంది భక్తులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న దుర్గాప్రసాద్



మైలవరం, డిసెంబర్ 24: (ఆంధ్రపత్రిక): మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ 27 వార్డ్ నందు వైఎస్సార్సీపీ నాయకులు ఆనంద్, కౌన్సిలర్ చైతన్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న దుర్గాప్రసాద్ లు పాల్గొని కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న మాట్లాడుతూ దావీదు నగరమునందు నేడు మన కొరకు ఒక రక్షకుడు పుట్టెను అని బైబిల్ ఎలా అయితే ఉందో ఆ పర్వదినాన్ని పురస్కరించుకొని మనమందరం క్రిస్మస్ పండుగ జరుపుకుంటామని, యేసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించి నీతివంతమైన జీవితాన్ని కొనసాగించాలని, ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య ఈ క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని, ఏసుక్రీస్తు చల్లని దయ అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని తెలియజేశారు.

అనంతరం వారి ఆహ్వానాన్ని మన్నించి సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న దుర్గాప్రసాద్ ని ఆనంద్ సన్మానించి జ్ఞాపికను అందజే శారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి గుంజ శ్రీనివాస్, కొండపల్లి పార్టీ కన్వీనర్ మిక్కిలి శరభయ్య, కౌన్సిలర్ అడపా వెంకయ్య నాయుడు, ముస్లిం మత గురువులు అల్తాఫ్ బాబా, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

కురుబ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు

-సడ్లపల్లిలో ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు





హిందూపురం, డిసెంబర్ 24 (ఆంధ్ర పత్రిక): మునిసిపల్ పరిధిలోని సడ్లపల్లిలో శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కనకదాసు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సడ్లపల్లిలో మహిళలు జ్యోతులతో కనకదాసు విగ్రహం దగ్గరికి చేరుకున్నారు.అనంతరం సడ్లపల్లి,ఎన్టీఆర్ కాలనీ,బీసీ కాలనీలో కనకదాసు విగ్రహాన్ని ముత్యాల పల్లకిలో ఊరేగించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు చెందిన కురుబ/కురుమ కులంలో 1509-1609 కాలంలో జీవించిన గొప్ప భక్తుడు ఆధునిక కవి, తత్త్వవేత్త, సంగీతకారుడు స్వరకర్త కనకదాసు ఆనాడు సమాజానికి అందించి సేవలు ఎనలేనివన్నారు.ఆయన కర్ణాటక సంగీతం కోసం కన్నడ భాషలో రచించిన కీర్తనలు, ఉప భోగాల వల్ల బాగా ప్రాచుర్యం పొందారన్నారు.1509లో కర్నాటకలోని బాద గ్రామంలో జన్మించిన కనకదాసు అసలు పేరు తిమ్మప్ప నాయకుడని అన్నారు. ఆయన బాగా చదువుకుని సమాజాన్ని అన్ని కోణాల్లో సూక్ష్మ పరిశీలన చేశాడని చిన్న వయస్సులోనే నరసింహ స్తోత్రం,రామధ్యాయ మంత్రం,మోహన తరంగిణి అనే కవిత్వాలను రచించాడన్నారు. కనకదాసు సామాన్యులకు అర్థమయ్యే విధంగా కన్నడ భాషలో రచనలు చేస్తూ కీర్తనలు రాస్తూ వేదాంతాన్ని అభ్యసించి గొప్ప కృష్ణ భక్తుడయ్యాడన్నారు. దేశంలోని కురుబ జనాభాలో రెండిట మూడు వంతులు ఒక్క కర్నాటక రాష్ట్రంలోనే నివశిస్తుండగా మన రాష్ట్రంలో అనంతపురం,కర్నూలు,చిత్తూరు కడప జిల్లాల్లో నివశిస్తున్నట్టు చెప్పారు. కురుమ కులస్థులు కూడా మిగతా వెనుకబడిన కులాల వలె కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. కనకదాసు వారు ఐదువందల సంవత్సరాల పూర్వమే సమసమాజ స్థాపనకోసం పాటుపడి కుల మతాలకు అతీతంగా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి అన్నారు. తన సమస్త సంపదలను మానవాళి కోసం ధారపోసి దేవుడిగా మిగిలిపోయిన మహానుభావుడని కొనియాడారు. అటువంటి మహానుభావులు మనకులంలో పుట్టడం మన జాతికే గర్వకారణమని వారిని ఆదర్శంగా తీసుకొని మనం సమాజంలో అందరిని కలుపుకొని ముందుకెళ్లాలని వక్తలు అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సునీత వెంకటేశ్వర రెడ్డి, లింగారెడ్డి, రామదాసు, నాగరాజు, క్రిష్టప్ప, రమేష్, చలపతి,అశ్వతప్ప,రామాంజి, జయరాం, నారాయణప్ప, హనుమంతప్ప, వెంకటేష్, శ్రీనాథ్, గ్రామపెద్దలు కులస్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీత, లక్ష్మీదేవి, నాయకులు లింగారెడ్డి, వెంకటేష్ రెడ్డి, రాందాస్,నారాయణప్ప, హనుమంతప్ప, బసప్ప, క్రిష్టప్ప,అనిల్,అంజనప్ప, లక్ష్మయ్య, హరివప్ప, భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా వైకుంఠ ద్వాదశి చక్రస్నానం



తిరుమల, డిసెంబర్ 24 ఆంధ్రపత్రిక : తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. ముందుగా శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌ను శ్రీవారి ఆలయం నుండి శ్రీ భూవరాహస్వామివారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. శ్రీవారి పుష్కరిణిలో ఉదయం 4.30 నుండి 5.30 గంటల నడుమ స్నపన తిరుమంజనం, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్ల చక్రస్నాన మహోత్సవం వైభవంగా చేపట్టారు. శ్రీస్వామి పుష్కరిణి తీర్థంలో చక్రస్నాన సుముహూర్తాన స్నానమాచరించిన వారికి తిరుమల శేషగిరులలో వెలసివున్న 66 కోట్ల పుణ్యతీర్థ స్నానఫలం దక్కుతుందని పురాణాల ప్రాశస్త్యం. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

లెక్కలులేని నగదు స్వాధీనం




గూడూరు, డిసెంబర్ 24 ఆంధ్ర పత్రిక: ఎలాంటి లెక్కలు లేకుండా బస్సులో తరలిస్తున్న 55 లక్షల 87 వేల 80 రూపాయలను సీజ్ చేసి విచారిస్తున్నామని డి.ఎస్.పి సూర్యనారాయణరెడ్డి తెలిపారు. గూడూరులోని గ్రామీణ పోలీస్ స్టేషన్ లో డీ.ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టుబడ్డ 55 లక్షలా 87 వేల 80రూపాయల నగదును మీడియా ముందు ప్రవేశపెట్టారు.. ఈ సందర్భంగా డీ.ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ..హైద్రాబాద్ నుండి చెన్నై వైపు వెళ్ళే ట్రావెల్ బస్సులో నగదు వెళుతోందన్న సమాచారం మేరకు పోలీసులు గూడూరు సమీపంలోని జాతీయ రహదారిపై తనిఖీలు చేపట్టగా...55 లక్షలా 87వేల 80 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారన్నారు. నగదుతో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. బస్సు బెడ్ ల కింద ఉంచిన నగదును గుర్తించామని పేర్కొన్నారు. పట్టుబడ్డ నగదుకు ఎలాంటి పత్రాలు లేవని, అందుకే సీజ్ చేశామన్నారు. బంగారం కొనుగోలుకు కోసం చెన్నైకు వెళుతున్నట్లు సంబధిత వ్యక్తులు తెలిపారన్నారు. ఈ సమావేశంలో రూరల్ సి. ఐ దశరథ రామారావు, రూరల్ ఎస్. ఐ మనోజ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారించకపోతే సమ్మె ఉధృతం



గూడూరు, డిసెంబర్ 24 ఆంధ్ర పత్రిక: అంగన్వా డీ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించుకుండా కాలయాపన చేస్తే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఆదివారం గూడూరులో అంగన్వాడీ కార్యకర్తలు రిలే నిరాహార దీక్షలు 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగానాయకులు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు తాళాలు ప్రభుత్వం పగలగొట్టించి లబ్ధిదారులకు రేషన్ అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని 13 రోజులుగా లబ్ధిదారులకు రేషన్ ఇవ్వలేని సచివా లయ ఉద్యోగులపై ఏమి చర్యలు తీసుకుంటారని ప్రశ్నించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అంగ న్వాడీ లపై కక్ష సాధింపు విడనాడాలని వారి సమస్యలు పరిష్కరించే విధంగా చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. శిబిరం వద్దకు గూడూరు రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్ వచ్చి తమ పూర్తి మద్దతు తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం వెంటనే వారి న్యాయపరమైన సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల అధ్యక్షురాలు ఏ.ఇంద్రావతి సీనియర్ నాయకులు టి.వెంకటరామిరెడ్డి గూడూరు సి.ఐ.టి.యు.పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య యస్.సురేష్ బి.చంద్రయ్య సెక్టార్ లీడర్లు లక్ష్మీ పెంచలమ్మ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీ కొని మహిళ మృతి



గూడూరు, డిసెంబర్ 24 ఆంధ్ర పత్రిక: గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని 60 ఏళ్ళ మహిళ రైలు ఢీ కొని మృతి చెందింది.. విజయవాడనుండి చెన్నై వెళ్ళే వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలుకు గూడూరులో స్టాపింగ్ లేదు..ఈ క్రమంలో భాగంగా అదే రైలుకింద పడి ఆ మహిళ దుర్మరణం చెందింది..మహిళ పట్టాలు దాటుతుండగా ప్రమాదం సంభవించిందా.. లేక పట్టాలపై పడుకుని ఆత్మహత్యకు పాల్పడిందా అన్న వివరాలు తెలియరాలేదు.. మహిళ మృతి చెందిన విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించే పనిలో పడ్డారు. మృతురాలు వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వారు ఆరా తీస్తున్నారు. ఈ మేరకు మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం గూడూరులోని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

ఎస్పీ ఆదేశాలు భేఖాతరు..

-యధేచ్ఛగా పెన్న నదిలో అక్రమ ఇసుక రవాణా..
-నిత్యం ఎన్టీఆర్ కాలనీ మీదుగా ఇసుక ట్రాక్టర్లు పరుగులు..
-చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ, పోలీస్..



హిందూపురం, డిసెంబర్ 24 (ఆంధ్ర పత్రిక) : ఇసుక అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. కొంతమంది అధికార పార్టీ నేతలు దళారులుగా ఏర్పడి ఇసుకను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారుల కళ్లుగప్పి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అక్రమ దారుల్లో డబ్బు సంపాదనే ధ్యేయంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్నారు. అధికారం అండగా ఉంటే, నిబంధనలేవీ అడ్డురావనే విషయాన్ని పోచనపల్లి, బేవనహళ్లి పెన్నానది పరివాహక ప్రాంతాల్లో యథేచ్ఛగా సాగిపోతున్న ఇసుక అక్రమ రవాణా మరోమారు రుజువు చేస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి వేళల్లో హిందూపురం మండలంలోని బేవనహళ్లి, పోచంపల్లి నుండి సడ్లపల్లి,ఎన్టీఆర్ కాలని మీదుగా పట్టణంతో పాటు కిరికెర తదితర ప్రాంతాలకు పెద్ద ఎత్తున అధికార వైఎస్సార్సీపీ నాయకులు ఇసుక అక్రమ రవాణా సాగిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇకపోతే రాత్రి వేళల్లో ఎన్టీఆర్ కాలనీ మీదుగా వెళ్ళే ట్రాక్టర్ల శబ్దాలకు ఆ కాలనీ వాసులు భయ భ్రాంతులకు గురవుతున్నారు. ఆ శబ్దాల వలన నిద్ర కూడా రావడం లేదని ఆ కాలనీ వాసులు వాపోతున్నారు. ఇకపోతే అక్రమ ఇసుక వలన అక్రమార్కులు లక్షలాది రూపాయలు రోజు వారీగా సంపాదిస్తున్నట్లు పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. హిందూపురంతో పాటు పరిసర ప్రాంతాల్లోని పారిశ్రామిక వాడలు కూడా ఇసుక అక్రమ రవాణా కూడా జోరుగా సాగుతుంది. ఒక ట్రాక్టర్ ఇసుక కనీసం రూ.3 వేల నుండి రూ.4 వేల వరకు ధర పలుకుతున్నడంతో మధ్య తరగతి కుటుంబాలు వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారు. గతంలో కేవలం రూ.800 రూపాయలకే ట్రాక్టర్ ఇసుక లభ్యమవుతుందని అయితే ప్రస్తుతం భరించే స్థితి లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకపోతే గత కొద్ది రోజులుగా అధికార పార్టీకి నాయకులు ఇసుక అక్రమ రవాణా పోచంపల్లి నుండి సాగిస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు ఉన్నవి. ట్రాక్టర్ల నిర్వాహకుల ఇబ్బందులను ఆసరాగా చేసుకుని పరోక్షంగా ఈ తతంగాన్ని సాగిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఇందులో భాగంగా ఇసుక పాయింట్ నుండి ఇసుకను తోలుతున్నామని చెబుతున్నప్పటికీ అక్కడ ఇసుక పాయింటు రద్దయింది. దానిని ఆధారంగా తీసుకుని ఇసుక అక్రమ రవాణా దారులు సొమ్ము చేసుకుంటున్నారు. స్థానికంగా కనీసం ఎద్దుల బండ్లు కూడా తమ అవసరాల కోసం కోలుకొనే అవకాశం కూడా లేకుండా చేస్తున్నారని రైతులు పెదవి విరుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇసుక అక్రమార్కులు పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నట్లు స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సామాన్యులకు ఒక న్యాయం అక్రమార్కులకు ఒక న్యాయం అంటూ స్థానికులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక శ్రద్ధ వహించి అరికట్టాలని పేద మధ్య తరగతి కుటుంబాలకు అవసరమైన మేరకు కనీస ధరలకు ఇసుక లభ్యమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా వర్గాలు కోరుచున్నారు. అయితే కొన్ని చోట్ల పోలీసులకు అక్రమ ఇసుక వ్యాపారులు చేయి తడుపుతుండడంతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అక్కడి ప్రజలే చెబుతున్నారు. ఏదిఏమైనప్పటికి పోలీసులు అటు రెవెన్యూ యంత్రాంగం ఇసుకపై దృష్టి సారిస్తే తప్పా ఇసుక దందా ఆగదని పలువురు పేర్కొంటున్నారు. అదేవిధంగా పెన్నానదిలో వున్నటువంటి పెద్ద పెద్ద చెట్లను కూడా తొలగించారని వాటి కింద వున్న ఇసుకను కూడా తరలించేస్తున్నారు.ఇప్పటికే ఆక్సిజన్ లేక ప్రజలు అల్లాడిపోతున్నారు.చెట్లు పెంచండి అంటూ ప్రభుత్వం అధికారులకు చెప్పడం జరుగుతోంది.అయితే అధికారులు మాత్రం చెట్లను నరుకుతుంటే చూస్తుండిపోతున్నారు తప్పా వారి మీద ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.గత ప్రభుత్వంలో కూడా ఇలాగే పెన్నానది పరివాహక ప్రాంతాల నుంచే అక్రమార్కులు ఇసుకను తరలించి కోట్లాది రూపాయలు గడించారు.ఇక ఈ ప్రభుత్వంలో కూడా ఆదే విధంగానే అక్రమంగా ఇసుక తరలించడం జరుగుతోంది. ఇకనైనా పోలీస్ యంత్రాంగం, రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో పెన్నానది పరివాహక ప్రాంతాలపై డేగ కన్ను పెడితే తప్పా ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయలేరని ప్రజలే చెబుతున్నారు.

ఫల సరుకులు పంపిణీ



గూడూరు, డిసెంబర్ 24 ఆంధ్ర పత్రిక: గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ పొణకా ఆదిశేషారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు పొణకా మల్లికార్జున రెడ్డి సంపూర్ణ సహకారంతో గూడూరు లోని జానకిరామ్ పేట ప్రాంతంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నిరుపేదలైన 15 క్రిస్టియన్ కుటుంబాలకు 18 రకాల ఫల సరుకులు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రేయ రియల్ ఎస్టేట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత బాబు ఆగస్తస్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాబు అగస్తస్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు.ఈ సంస్థ అభివృద్ధి కోసం తన వంతూ సహాయంగా 2 లక్షల రూపాయలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్,ఉపాధ్యక్షుడు బండి ధనంజయ రెడ్డి,ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు,శ్రేయ రియల్ ఎస్టేట్స్ ప్రతినిధి జోనా, మురళీ సింగ్ (టీచర్),కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన్ రావు, గ్రానైట్ ప్రభాకర్,ఐ.టి.ఐ ప్రభాకర్, ధయాకర్ (ఎక్సైజ్ డిపార్ట్మెంట్),మల్లికార్జున(టీచర్), వాచ్ షాప్ రాము,కుమార్ నాయుడు,శివకుమార్ రెడ్డి(శివాని స్టడీ సర్కిల్), కోట వెంకటేశ్వర్లు,రాజు, పెంచలయ్య,తనూజ్,కృష్ణా రెడ్డి,నాగరాజు, ప్రసాద్, విజయ్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి

విరాళం అందజేత



హిందూపురం, డిసెంబర్ 2 (ఆంధ్ర పత్రిక): మునిసిపల్ పరిధిలోని సడ్లపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి ఆదివారం భారీగా విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకప్ప రూ.10,116లు, కేశవరెడ్డి కుమార్తె నీలిమ రూ.20,116లు, సిండికేట్ బ్యాంక్ ప్రభాకర్ రూ.10,116లు, అంజప్ప గారి శ్రీనివాసులు రూ.10,116లు, గుండగల్లు విజయ రెడ్డి రూ. 10,116లు, మదన గోపాల్ రెడ్డి రూ.10,116లు, ఆర్ గోవింద్ రెడ్డి రూ.10,116లు, భాగ్యలక్ష్మి రూ.5111లు, మధు చంద్రారెడ్డి రూ 5111, వెంకటరెడ్డి రూ. 5116, జిటి శివయ్య రూ.10,016లు , కృష్ణారెడ్డి రూ.10,016లు, ఆర్ నారాయణ రెడ్డి రూ.10,016లను ఆలయ కమిటీకి విరాళాలు అందించారు. విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిమెంట్ వెంకటేష్ రెడ్డి, శివారెడ్డి, గోవింద్ రెడ్డి, కేశవరెడ్డి, అంజనప్ప, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పేదల మోములో ఆనందం చూడాలి

క్రిస్మస్ వేడుకల్లో పూతలపట్టు ఇంచార్జ్ మురళీమోహన్



యాదమరి, డిసెంబర్, 24(ఆంధ్రపత్రిక): పూతలపట్టు నియోజకవర్గం యాదమరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముందస్తు క్రిస్మస్ వేడుకల కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మురార్జీ యాదవ్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రబ్బీలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మురళీమోహన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రజలందరికీ యేసుక్రీస్తు దీవెనలు ఉండాలని, ఈ క్రిస్మస్ ప్రజలందరి జీవితాలను సంతోష కరంగా మార్చాలని యాదమరిలో జరిగిన కార్యక్రమానికి పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, రాబోయేఎ న్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యి రాష్ట్రానికి మంచి రోజు రావాలని అందరూ ప్రార్థనలు చేయాలని, అభివృద్ధికి అందరూ భాగస్వాములు కావాలని మరొకసారి ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతలు అమరనాథ నాయుడు, గోపి గౌడ్, మురుగేష్ యాదవ్, పేరకూరుమురుగేషన్, చిత్ర, రాజమాణిక్యం, కమలనాదన్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాజీ మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన

సీఆర్,రాజన్,వినాయకం గౌండర్..



చిత్తూరు,డిసెంబర్24 (ఆంధ్రపత్రిక): మాజీ మంత్రి కొల్లు రవీంద్రను తెదేపా బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వినాయకం గౌండర్, తిరుచానూరు మాజీ సర్పంచు సీ,ఆర్,రాజన్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. తిరుమల దర్శనార్థం వచ్చిన మాజీ మంత్రి కొల్లు రవీంద్ర తిరుచానూరులో సీ,ఆర్,రాజన్ స్వగృహానికి రాగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను వన్నె కుల క్షత్రియులను రాజకీయంగా, ఆర్థికంగా తోడ్పాటుకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్రను దుశ్శాలవతో సత్కరించారు. అనంతరం రవీంద్ర రాబోయే ఎన్నికలలో పార్టీ గెలుపుకు,బలోపేతానికి కృషి చేయాలని వారికి సూచించినట్లు తెలిపారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి


రెండు నెలల క్రితం అన్న ఇప్పుడు తమ్ముడు గుండెపోటుతో మృతి
వరస మరణాలతో శోకసంద్రంలో కుటుంబ సభ్యులు



నందవరం డిసెంబర్ 24 (ఆంధ్ర పత్రిక): మండల కేంద్రంలో ఉపాధ్యాయుడు మహేష్ స్వామి గుండెపోటుతో మరణించడం జరిగినది. మహేష్ స్వామికి ఇద్దరు సంతానం.మహేష్ స్వామి మంత్రాలయ నియోజకవర్గం బూదూరు గ్రామంలో Mpps స్కూల్లో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించేవారు. మహేష్ స్వామికి శనివారం చాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకొని వెళుతుండగా మార్గ మధ్యలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 2 నెలల క్రితం మహేష్ స్వామి అన్న మల్లయ్య స్వామి గుండెపోటుతో మరణించడం జరిగింది. మల్లయ్య స్వామి మరణం మరవకముందే ఆ కుటుంబంలో మహేష్ స్వామి మరణించడం వల్ల ఆ కుటుంబంలో తీవ్రమైన విషాదం ఏర్పడింది. కుటుంబ పెద్దలు ఇద్దరు రెండు నెలల కాల వ్యవధిలో మరణించడం వల్ల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు.మహేష్ స్వామి, మల్లయ్య స్వామి అన్నదమ్ముల మరణాల పట్ల గ్రామ ప్రజలు తీవ్రమైన బాధను వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు మహేష్ స్వామి, మల్లయ్య స్వామి ఇద్దరు అన్నదమ్ములు గ్రామాలలో అందరితో కలిసి స్నేహభావంతో ఉంటూ మల్లయ్య స్వామి పోస్ట్ మ్యాన్‌గా, మహేష్ స్వామి స్కూల్ లో విద్యార్థిని,విద్యార్థులకు విద్యను బోధిస్తూ తమ సేవలను అందించే వారని వాళ్ళ మరణం నందవరం గ్రామ ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. గ్రామ ప్రజలు, నాయకులు, అధికారులు, తోటి ఉపాధ్యాయులు మహేష్ స్వామి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నాంపల్లిలో వినాయక నాగదేవతల

ప్రతిష్ట మహోత్సవం



బంగారుపాళ్యం-డిసెంబరు 24(ఆంధ్రపత్రిక): చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం నాంపల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్టిస్తున్న వినాయక నాగదేవతల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం పి.సునీల్,వారి ధర్మపత్ని ప్రియాంక కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజ,రక్షాబంధనము,రిత్వి గరణము,గంగావనము, మృత్యు గ్రాహనము, కలశ శంకుస్థాపన,జల నాధివాసము, శ్రీ గణపతి ఆవిభిషేకము,అగ్ని ప్రతిష్ట, మంగళ హారతి,సాయంకాల పూజ,గోపూజ,గణపతి అష్టోత్తర శత గతాభిషేకము, గణపతి నవగ్రహ నక్షత్ర కలాన్యాస హెూమాదులు, గ్రామోత్సవము హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పి.మోహన్ నాయుడు, పి సునీల్, ప్రియాంక, సువన్, మాజీవైస్ ఎంపీపీ ధనంజయ నాయుడు భారతమ్మ ఆంజనేయ శర్మ నిరంజన్ శర్మ, హిమబిందు, రెడ్డి సాయి ప్రసన్న, హరిప్రియ, సింధు, భక్తవత్సల శర్మ,పద్మనాయన,తారక రామ శర్మ, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం నాయుడు,సర్పంచ్ స్వర్ణ, గుర్రప్ప నాయుడు,మోహన్ నాయుడు, భాస్కర్ నాయుడు, సుమన, భారతి, సుప్రియ,గోపాల్ శెట్టి సుబ్రహ్మణ్యం నాయుడు, నాగరాజు నాయుడు,బుజ్జి బి వెంకట రత్నం,బి లవ్ కుమార్, సుధాకర్ నాయుడు, పురుషోత్తం, రమేష్ నాయుడు,బి నాగరాజు నాయుడు, పండితులు, చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైస్ ఎంపిపి జయకుమార్ చేతుల మీదుగా

భూమి పట్టాలు పంపిణీ



బంగారుపాళ్యం-డిసెంబరు 24(ఆంధ్రపత్రిక): చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని వెళుతురుచేను పంచాయతీలో ఆదివారం మండల వైస్ ఎంపిపి 2 తోట జయకుమార్ చేతుల మీదుగా పంచాయతీ కన్వీనర్ బి.వండా సురేష్, నియోజకవర్గ వన్నికుల సంఘం అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో 21మందికి జగనన్న భూమి పంపిణీ పట్టాలను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుబెంద్ర, బి.సుబ్రమణి, రామచంద్ర, ఉపేంద్ర, విఆర్వో కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన

పురం వైస్సార్సీపీ నాయకులు



హిందూపురం, డిసెంబర్ 24 (ఆంధ్ర పత్రిక): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని హిందూపురం వైస్సార్సీపీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల విచ్చేసిన విషయం తెలిసింది. ఇందులో భాగంగా కార్యకర్తలు, నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పలువురు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేయడానికి పులివెందుల కు చేరుకున్నారు. ఇందులో భాగంగా అమర్నాథ్ రెడ్డి, హిందూపురం రూరల్ మండలం చలివెందల సర్పంచ్ ఉపేందర్ రెడ్డి, తండ్రి లక్ష్మీనారాయణ రెడ్డిలు కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమయంలో హిందూపురం రాజకీయ విషయం చర్చకు వచ్చినట్టు సమాచారం. ఏది ఏమైనా పురం గెలుపే మన గురి అనే విధంగా ముందుకు సాగండి అంటూ సీఎం జగన్ వీరి దృష్టికి తీసుకొచ్చినట్లు తెలియజేశారు. 100% శాతం గెలుపు కోసం ఎల్లవేళలా కృషి చేస్తామని నాయకులు తెలియజేసినట్లు తెలిపారు.

మామిడి చెట్లను ధ్వంసం చేసిన ఏనుగుల మంద



బంగారుపాళ్యం–డిసెంబరు 24(ఆంధ్రపత్రిక): చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని ముంగరమడుగు గ్రామ సమీపంలో శనివారం రాణెమ్మకు చెందిన మామిడి చెట్లను ధ్వంసం చేయడం జరిగింది. ఆదివారం పొలం వద్దకు వెళ్లిన రైతు మామిడి చెట్లు ధ్వంసం చేసి ఉండటాన్ని చూసి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి జరిగిన పంట నష్టాన్ని పరిశీలించి పై అధికారుల ద్వారా నష్టపరిహారం కొరకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని తెలిపినట్లు రైతు తెలిపారు.

యూనివర్సిటీ ఫలితాల్లో

మళ్లీ సీవీఆర్ఏం విద్యార్థులదే హవా

వి.కోట డిసెంబర్ 24(ఆంధ్ర పత్రిక): స్థానిక సీవీఆర్ఏం విద్యాసంస్థ ఆదివారం తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ వెలువరించిన నాల్గవ సెమిస్టర్ ఫలితాల్లో విజయ దుందుభి మ్రోగించిందనీ కళాశాల ప్రిన్సిపాల్ యుగంధర్ రెడ్డి తెలిపారు. బి కాం (సీ ఏ) నందు అశ్విని మొత్తం 10 పాయింట్లకు గాను 8.72 సాధించగా, బీ యస్సీ (ఎంపిసి) విభాగంలో రిజ్వానా 8.89, బీ యస్సీ (బీజడ్సీ) విభాగంలో 8.24 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి చరిత్ర సృష్టించారని విద్యా సంస్థల అధినేత ఏ గోపి రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా ఇంతటి ఘన విజయానికి కారకులైన. విద్యార్థులకు, అధ్యాపకులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

తెప్పలపై శ్రీ సోమస్కందమూర్తి కటాక్షం

తిరుపతి, ఆంధ్రప్రత్రిక : తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి తెప్పోత్సవాల్లో భాగంగా మూడో రోజు ఆదివారం రాత్రి శ్రీ సోమస్కందమూర్తి అభయమిచ్చారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు తెప్పోత్సవం కన్నులపండుగగా జరిగింది. విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన తెప్పపై ఆశీనులైన శ్రీ సోమస్కందమూర్తి కపిలతీర్థం పుష్కరిణిలో ఐదు చుట్లు తిరిగారు. పెద్ద ఎత్తున హాజరైన భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందించారు. ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఓ దేవేంద్ర బాబు, ఎఇఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు విడుదల

తిరుమల, ఆంధ్రప్రత్రిక : నేటి సోమవారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను టిటిడి విడుదల చేయనుంది. తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ శుభవార్త అందించింది. మార్చి నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనం (రూ.300 టికెట్లు) డిసెంబర్ 25వ తేదీన ఉదయం 10 గంటలకు విడుదల చేస్తామని వెల్లడించింది. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో వసతి గదుల బుకింగ్ ప్రారంభం అవుతుందని టిటిడి తెలిపింది.

రాజానగరం నియోజకవర్గంలో ఘనంగా ఊరు వాడా జనసేన జెండా

వేడుకగా ఆవిష్కరణ మహోత్సవం....

రాజమహేంద్రవరం, డిసెంబర్ 24(ఆంధ్రప్రత్రిక): జనసేన అధినేత పవన్ కల్యాణ్ అదేశాలమేరకు చేపట్టిన ఊరు వాడా జనసేన జెండా ఆవిష్కరణ మహోత్సవాన్ని ఆదివారం రాజానగరం నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డ్ కాలనీలో జనసేన రాజానగరం ఇంచార్జ్ బత్తుల బలరామ కృష్ణ ఆధ్వర్యంలో పలుచోట్ల జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన– టిడిపి శ్రేణుల ఉత్సాహంగా, భారీగా పాల్గొన్నారు. స్వచ్ఛందంగా ప్రజలే ముందుకు వస్తూ.... జనసేన టిడిపి కూటమికి సంపూర్ణ మద్దతు పలికారు. అధికంగా హౌసింగ్ బోర్డ్ ప్రజలు, జనసైనికులు బలరాముడి' వెంట కథంతొక్కారు. టీడీపీ జనసేన కూటమిలో రాజానగరం నియోజక వర్గంలో బత్తుల విజయం తథ్యం అంటూ నినాదాలు చేశారు. మహాపాదయాత్రలో జనసేన టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన, తెదేపా నాయకులు, కార్యకర్త లకు హారతులతో ఘన స్వాగతం పలికారు. రాజానగరం నియోజకవర్గం, (లాలాచెరువు) హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన జనం కోసం జనసేన" "మహాపాదయాత్ర"లో భాగంగా.. రాజానగరం జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణతో పారు, వారి కుమార్తె తోట ప్రత్యూష దేవి తదితరులు పాల్గొన్నారు. పాదయాత్రలో మొదటగా డా. బి. ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి అక్కడి నుండి పాదయాత్రగా టీడీపీ మరియు జనసేన శ్రేణులతో కలిసి ప్రతీ ఇంటికీ వెళ్తూ జనసేన పార్టీ సిద్ధంతాలు, ఆశయాలు వివరిస్తూ జనసేన పార్టీ కరపత్రం, కీ చైన్, బ్యాడ్జ్ అందజేశారు. దారి పొడవున ఏర్పాటు చేసిన అనేకచోట్ల జనసేన జెండా ఆవిష్కరణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, టీడీపీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు.





క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన భీమనేని చిట్టిబాబు

–టీడీపీ పార్టీ రాష్ట్ర ప్రభావశీలుల గుర్తింపు కార్యక్రమ సభ్యులు భీమనేని చిట్టిబాబు!



పాలసముద్రం మండలం డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక): క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు టీడీపీ పార్టీ రాష్ట్ర ప్రభావశీలుల గుర్తింపు కార్యక్రమ సభ్యులు భీమనేని చిట్టిబాబు ఆదివారం పాలసముద్రం మండలం పార్టీ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు విశ్వమానవ సహోదరత్వానికి దోహదం చేశాయని పేర్కొన్నారు. ఏసు శాంతి, కరుణ, సహనం, ప్రేమ విలువలను ప్రపంచానికి చాటారన్నారు.ఒక వైపు శాస్త్ర, సాంకేతిక రంగాలు గొప్పగా పురోగమిస్తున్నా, మరోవైపు మానవీయ విలువలు మృగ్యమైపోతున్న నేటి కాలంలో, క్రీస్తు బోధనలు ఆచరణీయమని తెలిపారు. శత్రువునైనా క్షమించే గొప్ప గుణం ఉండాలని క్రీస్తు బోధించారని, సాటి మనుషుల పట్ల ప్రేమ, కరుణ, సహనం అనే సద్గుణాల ఆచరణ అనివార్యమైందని భీమనేని చిట్టిబాబు అన్నారు. ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరికీ లభించాలని ఆకాంక్షించారు.

దేవినేని ఉమా ఆదేశాల మేరకు చర్చిలకు కేకులు పంపిణీ



మైలవరం, డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక): క్రిస్మస్ పండగ సందర్భంగా మాజీ మంత్రి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు మైలవరం పట్టణంలోని అన్ని చర్చిలకు ఆదివారం రాత్రి కేకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ కరెడ్ల వెంకట నారాయణ, టౌన్ పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ బాజీ, మాజీ వార్డు నెంబర్ మద్దినేని శ్రీను ఆధ్వర్యంలో కేక్ లను పంపిణీ చేశారు. టౌన్ పార్టీ నాయకులు మాట్లాడుతూ 2024 లో తెలుగుదేశం ప్రభంజనం సృష్టించబోతుందని, మరల చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి అవుతారని, మళ్లీ వచ్చే సంవత్సరం నాటికి క్రిస్మస్ కానుక అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య, టౌన్ పార్టీ అధ్యక్షులు మల్లెల రాధా, టౌన్ పార్టీ కార్యదర్శి దూరు బాలకృష్ణ, 6వ వార్డ్ నెంబర్ దుర్గారావు, సీనియర్ నాయకులు చారుగండ్ల ప్రసాద్, తెలుగు యువత నాయకులు నందేటి భార్గవ్, మండల మైనార్టీ నాయకులు షేక్ సుభాని, టి ఎన్ టి యు సి నాయకులు సాంబశివరావు, నియోజకవర్గ యస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోట బెనర్జీ, మాజీ వార్డ్ సభ్యులు సగ్గుర్తి బాబురావు, బూత్ కన్వీనర్ సురేష్, బూత్ కన్వీనర్ జి.వి.రమణ, బి ఎల్ వో షఫీ, మైక్ బాబురావు, బుద్దే యోహన్, రామకృష్ణ, ప్రత్తిపాటి రాంబాబు, రాములు మస్తాన్,రవి తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ స్థానికాలయాల్లో శాస్త్రోక్తంగా చక్రస్నానం



తిరుపతి, ఆంధ్రప్రత్రిక : వైకుంఠ ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని టీటీడీ స్థానిక ఆలయాలలో ఆదివారం శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఆదివారం ఉదయం శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్‌కు వేడుకగా తిరుమంజనం, అనంతరం చక్రస్నానం నిర్వహించారు. విశేషంగా భక్తులు పాల్గొన్నారు. శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో శని, ఆదివారాల్లో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు. ఉదయం చక్రత్తాళ్వార్ కు శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. అలాగే అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఉదయం స్నపన తిరుమంజనం, అనంతరం చక్రస్నానం నిర్వహించారు. అదేవిధంగా తిరుపతిలోని శ్రీ కోదండరామాలయం, నారాయణవనం, నాగలాపురం, తొండమనాడు ఆలయాల్లో విశేషంగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

ఏపీ టీడీపీ పార్టీ ప్రభావశీలుల గుర్తింపు కార్యక్రమం



పాలసముద్రం మండలం డిసెంబర్ 24(ఆంధ్రపత్రిక): గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వి.ఎం.థామస్ వివాహం రోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రభావశీలుల గుర్తింపు కార్యక్రమ సభ్యులు భీమనేని పాలసముద్రంలో తన నివాసానికి డాక్టర్ వి.ఎం థామస్ దంపతులను ఆహ్వానించి గౌరవప్రదంగా దుస్తుల పెట్టి సాలవులతో సన్మానించి ఆశీర్వదించిన భీమనేని చిట్టిబాబు ఈయనతో పాటు ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ వివిఎం థామస్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న వెదురుకుప్పం టిడిపి మండల మాజీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జి మోహన్ మురళి

తూనికలు, కొలత అధికారుల ఇష్టారాజ్యం..

సార్..కారు దిగరట....చిరుద్యోగులే తనిఖీలు.. వివరణ చెప్పేందుకూ నిరాకరణే..

రాజమహేంద్రవరం, డిసెంబర్ 24(ఆంధ్రపత్రిక): తూనికలు, కొలతల (లీగల్ మెట్రాలజీ) కు సంబంధించిన అధికారి తన సిబ్బందితో మోరంపూడి సమీపంలో ఉన్న ఒక పెట్రోల్ బంక్ వద్దకు వచ్చారు. వచ్చీ రాంగాన్నే కారులో ఉన్న ఇద్దరు సిబ్బంది అంటే టెక్నికల్ అసిస్టెంట్స్ పెట్రోల్ బంక్‌లోని యంత్రాలను పనిశీలించారు. పెట్రోల్ బంక్ యజమాని ఉండగానే పెట్రోల్ పోసే గన్స్‌ని, రీడింగ్‌ని పరిశీలించారు. అయితే టెన్నికల్ అసిస్టెంట్స్ పరిశీలించే సమయంలో లీగల్ మెట్రాలజీ కారులోనే కూర్చుని పేపర్ వర్క్ చేసుకుంటూనే ఉన్నారు తప్ప కనీసం బంక్‌లోని యంత్రాలను పరిశీలించిన దాఖలాలు లేవు. సాధారణంగా లీగల్ మెట్రాలజీకి సిబంధించిన అధికారులు దుకాణాల్లో, లేదా పెట్రోల్ బంక్స్‌లో తూనికలు, కొలతలు లేదా పెట్రోల్ పోసే తూకంపై అంటే మెజర్స్‌పై తరుచూ తనిఖీలు నిర్వహించాల్సి ఉంది. అయితే తనిఖీల్లో తనిఖీ అధికారి అంటే ఇనస్పెక్టర్స్ లేదా జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాల్సి ఉంది. ఇకవేళ తప్పులు కనిపిస్తే కేసులు రాయాల్సి ఉంటుంది. అయితే బుధవారం జరిగిన సంఘటన చూస్తే మాత్రం అధికారులు నిర్లక్ష్యం, ఉదాశీనత వైఖరికి అద్దంపడుతుంది. కారులోనే జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి కూర్చుని పేపర్ వర్క్ చేసుకుంటుంటే టెక్నికల్ అసిస్టెంట్స్ వెళ్ళి బంక్‌లను తనిఖీ చేస్తున్నారంటే ఎంత తూతూ మంత్రంగా తనిఖీలు జరుగున్నాయో స్పష్టంచేసుకోవచ్చు. లీగల్ మెట్రాలజీ అధికారులు కఠినంగా చేయాల్సిన తనిఖీలను క్రిస్టమస్‌కో, నూతన సంవత్సరం, లేదా సంక్రాంతి పండగలకు వచ్చి మామూళ్లు వసూళు చేయడానికి అన్నట్లుగా ఉన్నతాధికారి లేకుండానే టెక్నికల్ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్నారంటే తూనికలు, కొలతల అధికారులు ఎంత ఖచ్చితంగా కొలుస్తున్నారో స్పష్టమౌతుంది. ఇదే విషయాన్ని ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల లీగల్ మెట్రాలజీ అధికారి జనార్ధన్‌ని వివరణ కోరగా నేను ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాను పర్యవేక్షిస్తానని, తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించిన లీగల్ మెట్రోలజీ అధికారి కె.శామ్యూల్ రాజును వివరణ కోరమని సెలవిచ్చారు. వివరణ కోరేందుకు ఫోన్లో ప్రయత్నించగా తాను కాన్ఫడెన్స్ ఇనస్పెక్షన్‌ల్లో ఉన్నానం టూ వివరణ ఇచ్చేందుకు నిరాకరించారంటే అధికారులు వ్యవహారశైలి, తప్పించుకునే ధోరణి స్పష్టమౌతుంది. తూనికలు, కొలతల శాఖ (లీగల్ మెట్రాలజీ) సిబ్బంది ప్రతి వారం అన్ని దుకాణాల్లో తనిఖీలు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ సిబ్బంది నెలల తరబడి దాడులు చేయకపోవటంతో వ్యాపారులు తమ ఇష్టారాజ్యంగా తూకాల్లో మోసాలకు పాల్పడుతూ వినియోగదారులను దారుణంగా దోపిడీకి గురిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాటాల్లో తుప్పుపట్టిన రాళ్లను వేస్తూ, కాంటా రాయిలకు బదులు రోడ్లపై దొరికే రాళ్లను వాడుతున్నారనే



ఆరోపణలు వినిపిస్తున్నాయి. తోపుడు బండ్ల వ్యాపారుల దగ్గర నుంచి పెద్దపెద్ద దుకాణాల వ్యాపారుల వరకు తమకు తోచిన రీతిలో దోచుకుంటున్నారనే ఆరోపణలు నిత్యం వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని జిల్లా తూనికలు, కొలతల శాఖలో అధికారులను అడిగితే సిబ్బంది కొరత అంటూ తప్పించుకుంటూ సమాధానం ఇస్తున్నారు. రాజమండ్రి అర్బన్, రూరల్‌తో పాటు నగరంలోనే ఎన్నో దుకాణాలు, పెట్రోల్ బంక్‌లు ఉండగా వాటిపైనే సరైన నియంత్రణ లేదు. కాగా, జిల్లా మొత్తం ఉన్న దుకాణాలపై తక్కువ సిబ్బందే దాడులు చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చే పరిస్థితి కనిపించడం. లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికితోడు పలు దుకాణాల నుంచి నెలానెలా మామూళ్లు సిబ్బందికి భారీగానే ముడుతున్నాయనే విమర్శలు, వినియోగదారులను దోచుకుంటున్న వ్యాపారులకు తూనికలు, కొలతల అధికారులు కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. 'నగరానికి చెందిన చంద్రమోహన్ అనే వ్యక్తి గోకవరం బస్టాంట్ సెంటర్కు వచ్చి కేజీ ద్రాక్ష పండ్లు కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లి చూశాక పొట్లంలో చాలా తక్కువగా ద్రాక్ష పండ్లు ఉన్నాయి. అనుమానంతో తన ఇంటి వద్ద ఉన్న దుకాణంలో కాంటా వేసి చూడగా అవి ముప్పావుకేజీ మాత్రమే ఉన్నాయి. ఖంగుతిన్న చంద్రమోహన్ వ్యాపారి దగ్గరికి వెళ్లి అడిగాడు. వ్యాపారి చంద్రమోహన్ ను దబాయించాడు'. అలాగే సుబ్బారావు తన ద్విచక్రవాహనంలో పెట్రోల్ పోసుకునేందుకు నగరంలోని ఓ పెట్రోల్ బంక్‌కు వెళ్లాడు. రూ.100 పెట్రోల్ పోసుకుని బయటకు పనిమీద వెళ్లి వెంటనే తిరిగి వచ్చాడు. అదే రోజు సాయంత్రం బయటకు వెళ్లగా దారిలో పెట్రోల్ అయిపోయింది. ఉదయం రూ.100 పెట్రోల్ కొట్టించా, అంతలోనే అయిపోయిందేంటని ఆరాతీయగా అది పెట్రోల్ బంక్లో జరిగిన మోసం అని అర్థం అయింది'. ఇది చంద్రమోహన్, సుబ్బారావు సమస్య లాంటి వారి సమస్య కాదు. ప్రతి వినియోగదారుడు ఎక్కడో ఓ చోట ' మోసపోతూనే ఉన్నాడు. ఇలాంటి మోసాలను అరికట్టాల్సిన బాధ్యత తూనికలు, కొలతలశాఖది. అయితే, జిల్లాలో ప్రస్తుతం ఆ శాఖ అధికారులు వైఖరి మాత్రం దీనికి భిన్నంగా దర్శమిస్తుంది అనడానికి హుకుంపేట సమీపంలోని పెట్రోల్ బంక్‌లో తనిఖీలే అద్దంపడుతున్నాయి. మనం ప్రతినిత్యం ఎన్నో రకాల వస్తువులను కొనుగోలు చేస్తూ ఉంటాం. తూనిక లేదా కొలత విషయంలో ఏ విధమైన మోసానికి గురి కాకుండా నాణ్యమైన వస్తువులను పొందటం వినియోగదారులుగా మన హక్కు. కాని ఆ హక్కును సాధించుకోగలగటం అంత సులభమేమీ కాదు. విపణి వీధిలో వినియోగదారులుగా మనం ఎన్నో – రకాలుగా మోసాలకు గురవుతూనే ఉన్నాం. వస్తువులపై ముద్రించిన ధర కంటే ఎక్కువ ధరను వ్యాపారులు వసూలు చేస్తూనే ఉన్నారు. కిలో అని కళ్ళ ముందే తూచి ఇచ్చిన కందిపప్పు వాస్తవానికి ఎనిమిది వందల గ్రాములే ఉంటోంది. పాలు లేదా కిరోసిన్ కొలత విషయంలోనూ తరుగు సర్వసాధారణంగా ఉంటోంది. ఆటోవాలా మీటరు మీద పది రూపాయాలు ఎక్కువ అడిగే సంగతి అలా ఉంచి ఒకే



దూరానికి ఒక్కో మీటరు ఒక్కొక్క రీతిన తిరుగుతూ ఉంటుంది. పెట్రోలు బంకుల్లో ఆపరేటర్ల హస్తలాఘవం వల్ల వాహనదారులు ఎంతో కొంత నష్టపోక తప్పటం లేదు. కేవలం కొనేటప్పుడే ఇలాంటి తరుగు ఉంటుందనుకొంటే పొరపాటే! రైతులు రెక్కలు ముక్కలు చేసుకొని పండించిన ధాన్యాన్ని అమ్మేటప్పుడు 70కిలోల బస్తాకు దాదాపు ఆరేడు కిలోలు తూకంలో మోసాల కారణంగా నష్టపోతున్నారు. ఇలా తూనికలు– కొలతల్లో మోసాలవల్ల వినియోగదారులు తాము చెల్లించే డబ్బుకు తగిన విలువైన వస్తువును పొందలేక నష్టపోతున్నారు. కనుక ఈ విషయంలో వినియోగదారుల రక్షణ కోసం ప్రవేశ పెట్టినదే తూనికలు–కొలతల చట్టం. గతంలో తూనికలు–కొలతలు ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రీతిగా ఉండేవి. కొలతలకు ఒక ప్రాంతంలో మానికను ఉపయోగిస్తే మరొక ప్రాంతంలో 'శేరు'ను ఉపయోగించేవారు. అలాగే తూనికలు–కొలతలకు సంబంధించి మూర, సోల, గిద్ద, వీశె, సవాశేరు ఇలా వేర్వేరు కొలతలు వాడేవాళ్ళు. దీనివల్ల వినియోగదారుల్లో వస్తువు పరిమాణం, విలువ విషయంలో కొంత అయోమయం ఉండేది. అయితే స్వాతంత్ర్యానంతరం దేశమంతటా ఒకే విధమైన తూనికలు–కొలతలను ఉపయోగించేలా నిర్ణీత ప్రమాణాలను రూపొందించటం జరిగింది. 1976వ సంవత్సరంలో స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ యాక్టు ప్రవేశపెట్టారు. ప్యాక్ చేసి అమ్మే వస్తువులకు సంబంధించి స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ (ప్యాకేజ్డ్ కామొడిటీస్) రూల్స్ను రూపొందించారు. దేశవ్యాప్తంగా ఈ చట్టాన్ని ఒకే విధంగా అమలు చేసేందుకు వీలుగా 1985లో స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ (ఎన్ఫోర్స్మెంట్) యాక్ట్‌ని ప్రవేశపెట్టారు. తూనికలు–కొలతల చట్టాన్ని అమలుచేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. ప్రతి రాష్ట్రంలో ఉన్నట్లే మన రాష్ట్రంలో కూడా లీగల్ మెట్రాలజీ కంట్రోలర్ ఈ విభాగం పని చేస్తోంది. రీజనల్ డిప్యూటీ కంట్రోలర్లు, అసిస్టెంట్ కంట్రోలర్స్, డిస్ట్రిక్ట్ ఇన్స్పెక్టర్, ఇన్స్పెక్టర్లు ఈ శాఖలోని ప్రధానమైన అధికారులు. తూనికలు–కొలతల విషయంలో మోసపోయినట్లు భావించినప్పుడు స్థానిక లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్కు ఫిర్యాదు చేయావచ్చు. లేదా కంట్రోలర్కు ఫిర్యాదు చేయవచ్చు. లీగల్ మెట్రాలజీ గ్రీవియన్స్ ఆఫీసర్కు ఫిర్యాదు చేయవచ్చు. వ్యాపారి మోసగిస్తున్నట్లు నిరూపణ అయితే ఆ వ్యాపారికి జరిమానాతో పాటు జైలుశిక్ష కూడా విధించే అవకాశం ఉంది. స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ యాక్ట్ 1976, స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ 1985లలో 1986లో చేసిన సవరణల వల్ల వినియోగదారులు, గుర్తింపు పొందిన వినియోగదారుల సంఘాలు నేరుగా కోర్టుల్లో కేసులు దాఖలు చేసే అవకాశం లభించింది. సవరణలకు ముందు ఈ అధికారం కేవలం తూనికలు–కోలతల అధికారులకు మాత్రమే ఉండేది. వినియోగదారుల రక్షణ చట్టం అమలులో భాగంగా ఏర్పాటైన జిల్లా వినియోగదారుల ఫోరం, రాష్ట్ర కమిషన్, జాతీయ కమిషన్లలో కేసు దాఖలు చేసి నష్టపరిహారం కూడా పొందవచ్చు.

అగ్ని ప్రమాద బాధితునికి విలేకరుల సాయం



ఎటపాక, డిసెంబర్24 (ఆంధ్రపత్రిక): మండలంలోని గన్నవరం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధితుడు రావి భూషణం కుటుంబానికి ఎటపాక మండలంలోని ప్రధాన పత్రికా విలేకరులు ఆదివారం సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొంత నగదు ను, నిత్యవసరాలు, కూరగాయలు, దుస్తులను బాధితుడికి అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన రావి భూషణంకు మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ తమవంతు సాయాన్ని చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో విలేకరులు సాక్షి వసంతాల. శివ, ఈనాడు ములకలపల్లి శ్రీనివాసరావు,ఆంధ్రజ్యోతి షేక్.షబ్బీర్, ప్రజాశక్తి పులుసు, బాలకృష్ణ, ఆంధ్రప్రభ పిడియల, రాంబాబు, ఆంధ్రపత్రిక రంబాల, కార్తీక్ పాల్గొన్నారు.

అమలాపురం ప్రెస్ క్లబ్ కార్యవర్గం రద్దు



అమలాపురం, డిసెంబర్ 24(ఆంధ్రపత్రిక) : రంబాల నాగ సత్యనారాయణ అధ్యక్షుడుగా ఉన్న అమలాపురం ప్రెస్ క్లబ్ కార్యవర్గం నేటితో రద్దైనది.అమలాపురం ప్రెస్ క్లబ్ భవనం నందు నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో గత కమిటీని రద్దు చేస్తూ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో అయిదుగురు సభ్యులుతో కూడిన అడహక్ కమిటీని సభ్యులు అంతా సూచించారు. ఈ కమిటీలో కొర్లపాటి ప్రదీప్ కుమార్, కొండేపూడి సత్యనారాయణ, ఎండి బషీర్, కడలి సూరిబాబు,పిండి శేషు నియమితులయ్యారు. ఈ నెల 31 న అమలా పురం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటుకు సంబంధిం చిన అన్ని ఏర్పాట్లను అడహక్ నిర్వహించాలని సభ్యులు అంతా తీర్మానం చేసారు.గత రెండేళ్ల కాలానికి అధ్యక్షుడుగా ఉన్న రంబాల నాగ సత్యనారాయణ ఆదాయ వ్యయాలు ప్రెస్ క్లబ్ సబ్యులకు చెప్పకపోవడాన్ని సభ్యులంతా తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ నెల 31 తేదీ లోపు క్లబ్ సభ్యులందరికి ఆదాయ వ్యయాలు లిఖితపూర్వకంగా అందించాలని అధ్యక్షుడు సత్యనారాయణ కు సభ్యులంతా సూచిస్తూ తీర్మానించారు.

ఆగని ఇసుక దోపిడి

కొత్తపేట డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) : కొత్తపేట నియోజకవర్గంలో నాలుగున్నరేళ్ళుగా జరుగుతున్న ఇసుక, మట్టి దోపిడి నేటికీ నిరాఘాటంగా కొనసాగుతుంది. ఇసుక తవ్వకాలకు అనుమతులు ముగిసినా ఊబలంక, జొన్నాడ రాంపులు నుండి టన్నులు కొద్దీ ఇసుకను వందల కొద్దీ వాహనాలు వాహనాల్లో తరలిస్తూ కోట్లాది రూపాయలు దండుకుంటున్నారు... వైసీపీ నేతలు అండదండలతో పూర్తిస్థాయిలో ఇసుక దోపిడీ జరుగుతుందని, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ జిల్లా అధికారులు దృష్టికి తీసుకువచ్చినా స్పందన కరువైంది... స్థానిక అధికారులు ఏమీ చేయలేమన్న రీతిలో చేష్టలుడిగి చూస్తుండి పోతున్నారు. ఇసుక పేరు చెప్పుకొని కోట్లు దండుకున్న ఇసుకాసురులు, ప్రభుత్వ కాలపరిమితి దగ్గరకు వస్తుండటంతో మరింతగా రెచ్చిపోతున్నారు. స్థానిక ప్రతినిధి అండదండలతో కొత్తపేట నియోజకవర్గంలో ఇసుక మాఫియా టన్నులకొద్దీ ఇసుకను కొల్లగొట్టి కోట్లకు పడగలెత్తింది... లిదోచేసిన అవినీతి సొమ్ముతో ఎన్నికలలో విజయం సాధించాలని విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేయడం, నియోజకవర్గంలో ఏ గ్రామంలో చూసినా కళ్ళెదుట కనిపిస్తోంది.

మట్టి దోపిడీకి రంగం సిద్ధం

వర్క్ ఆర్డర్ పేరుతో మట్టి తవ్వకాలకు రంగం సిద్ధం చేస్తున్నారు.. లంక గ్రామాలలో గ్రోయిన్లు నిర్మాణాలను అడ్డుపెట్టుకుని మట్టి తవ్వకాలను జరపాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు... పేదల స్థలాలు మెరక పేరుతో ఇప్పటికే వేలకొలది వాహనాల్లో మట్టిని తరలించిపోయి సొమ్ము చేసుకున్నారు.. నదీ పరీవాహక ప్రాంతాల్లో, లంక భూముల్లో మట్టిగుట్టలను తొలగించడంపై నిబంధనలు ఉన్నా, వాటిని కొల్లగొట్టేయడానికి ప్రయత్నాలు చేపట్టారు.. మైన్స్ డిపార్ట్మెంట్ కొత్తపేట నియోజకవర్గంలో మట్టి తవ్వకానికి రెవెన్యూ శాఖ ద్వారా చేసుకున్న దరఖాస్తులపై దృష్టి సారించి మట్టి దోపిడిని అడ్డుకోవాలని స్థానిక ప్రజలు, రైతాంగం కోరుకుంటున్నారు.

5వ రోజుకి చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె



ముమ్మిడివరం, డిసెంబర్ 24 ఆంధ్ర పత్రిక : సర్వ శిక్ష అభియాన్ లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి 5వ రోజు కూడా అధిక సంఖ్యలో మహిళలు, ఉద్యోగులు పాల్గొన్నారు.చెవిలోపువ్వులు పెట్టుకుని నిరసన కార్యక్రమంలో పాలొన్నారు. అనంతరం ఉద్యోగులు రోడ్డు మీద భారీ ర్యాలీ చేసుకుంటూ ముమ్మిడివరం ఎంపిడిఓ ఆఫీస్ వద్ద గల వై యస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి వినతి పత్రాలు సమర్పించారు.సమగ్ర శిక్ష ఉద్యోగులును రెగ్యులర్ చేస్తామని చెప్పి సీఎం అయిన జగన్ మోహన్ రెడ్డి తీరా సీఎం అయ్యాక మా చెవిలో పువ్వులు పెట్టారన్నారు. ఈ సమ్మె కు ఉపాధ్యాయ సంఘాలు, యస్ టి యు నాయకులు , యు టి ఎఫ్ నాయకులు, ఎం ఈ ఓ అసోసియేషన్, కార్మిక సంఘాలు, టీ డి పీ, జనసేనా కార్యకర్తలు నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంట్రాక్ట్ ఉద్యోగులు జేఏసీ నాయకత్వం వహించింది.

టిడిపిలో చేరిన మాజీ ఎంపీ

బుచ్చి మహేశ్వరరావు కుమార్తె సత్య శ్రీ



అమలాపురం,డిసెంబర్ 24 ఆంధ్ర పత్రిక : అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం గోపవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు అయితా బత్తుల బుచ్చి మహేశ్వర రావు కుమార్తె. పాముసత్య శ్రీ ఆదివారం మంగళగిరిలో టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షు లు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో జాయిన్ అయ్యారు.ఆమె వెంట మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు. బండారు సత్యానందరావు. మాజీ ఎమ్మెల్యే రెడ్డి సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.. ఆమె అమలాపురం. పి గన్నవరం నియోజకవర్గాల నుండి గానీ. అసెంబ్లీటీడీపీ టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. ఆమె భర్త సంపత్ ఐఎఎస్ ఆఫీసర్. ప్రస్తుతం మేఘాలయ రాష్ట్ర హెల్త్ చీఫ్ సెక్రటరీ గా పనిచేస్తున్నారు. అలాగే గతంలో మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ కుమారుడు రాహుల్ గాంధీకు పర్సనల్ సెక్రటరీగా పని చేశారు.

అగ్ని ప్రమాద బాధితులకు గుడ్ సీడ్ సాయం

అమలాపురం,డిసెంబర్ 24 ఆంధ్ర పత్రిక : ఇటీవల అమలాపురం రూరల్ మండలం నడిపూడిలో జరిగిన అగ్నిప్రమాదంలో దొండపాటి లోవరాజు తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యి కుటుంబం పట్టుబట్టలతో మిగిలారు. విషయం తెలుసుకున్న అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు బాధిత కుటుంబానికి సాయం అందించారు. ఆదివారం గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబానికి దుస్తులు,వంట సామాగ్రి, నిత్యవసర వస్తువులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చెల్లుబోయిన నాని, పాలగుమ్మి ఉప సర్పంచ్ కాట్రు వసంత కుమార్, వార్డు మెంబర్ రాజమోహన్, వాసంశెట్టి భానోజీ, ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీప్రసాద్, నేరేడుమిల్లి శ్రీను,రకుంచే వెంకటేశ్వరరావు మనోజ్ కొంకి, పరమట రాజేష్, కర్రి శ్రీను,కుంచే అర్జున్, దోనిపాటి రాంబాబు,పరమట జాన్,పోలినాటి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

శాంతినికేతన్ స్కూల్లో

అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు

ఐ.పోలవరం,డిసెంబర్ 24 ఆంధ్ర పత్రిక : ఐ.పోలవరం మండలం మురమళ్ళ శాంతినికేతన్ స్కూల్ ఆవరణలో క్రిస్మస్ సంబరాలు అంబరాన్నంటాయి. ఏసుక్రీస్తు పుట్టిన సందర్భంగా స్కూల్ విద్యార్థినీ విద్యార్థులతో యాజమాన్య సిబ్బంది క్రిస్మస్ ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆటపాటలు, కొరియోగ్రఫీ చేసి విద్యార్థులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. స్కూల్ యాజమాన్యం క్రిస్మస్ ఏర్పాటు చేయడంతో స్కూల్ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ గోకవరం వెంకట్రాజు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఈ భూమి మీదకు వచ్చి 2023 సంవత్సరాల పూర్తయిందని, ఆయన రాక ప్రపంచాన్ని ప్రభావితం చేసిందని, ఆయన లోకానికి వచ్చి తన ప్రేమను పంచి శాంతి సౌభాగ్యాలతో మానవులు ఉండాలని, అందుకోసమే ఆయన శిలువ కూడా ఎక్కారని, అటువంటి మహానుభావుడు పుట్టినరోజు వేడుకలు మా స్కూల్ ఆవరణలో జరుపుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గరగలంపాలెంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం

రూ. 42 లక్షలతో జలజీవన్ మిషన్
ఓవర్ హెడ్ ట్యాంకు
రూ. 10 లక్షలతో గరగలంపాలెం వరకు
విద్యుత్ ఇంటర్ లైన్
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ మధర్
థేరిస్సా విగ్రహాల ఆవిష్కరణ
గ్రామంలో 36 మందికి ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ
ఎస్టి కమ్మర కులస్తులకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ
ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చేతుల మీదుగా
కార్యక్రమాలు





కోరుకొండ, డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) : గరగలంపాలెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా వెల్లడించారు. ఆదివారం కోరుకొండ మండలం గరగలంపాలెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక ఎమ్మెల్యే జక్కంపూడి రాజా సాయంత్రం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గత ప్రభుత్వాలు గరగలంపాలెం ప్రాంత అభివృద్ధికి కేవలం 30 లక్షల రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తే, నేడు మన ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాల కాల వ్యవధిలో మునుపెన్నడు లేని విధంగా ఒక కోటి 54 లక్ష రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేసామన్నారు. గ్రామాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పనే లక్ష్యంగా అన్ని చర్యలు చేపడుతున్నామని గరగలంపాలెం గ్రామంలో 42 లక్షల రూపాయలతో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామంలో విద్యుత్ ఆటంకం ఏర్పడకుండా ఉండేందుకు నూతనంగా 10 లక్షల రూపాయలతో గోపాలపురం నుండి గరగలంపాలెం వరకు నూతన విద్యుత్ ఇంటర్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా నాణ్యమైన విద్యుత్తు ఈగ్రామ ప్రజలకు అందుతుందన్నారు. గ్రామంలో అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు అందిస్తున్నామని అందులో భాగంగా 36 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు అందించామని త్వరలోనే గ్రామంలో అర్హత కలిగిన వారందరికీ అందిస్తామన్నారు. ఎన్నో ఏళ్లుగా గ్రామంలో నివసిస్తున్న ఎస్టీ కమ్మర కులస్తులకు గత ప్రభుత్వాలు కుల ధ్రువీకరణ పత్రాలు అందించడంలో విఫలం చెందాయని, ఎస్టీ కమ్మర కులస్తులకు వై.సీ.పీ నేడు కుల ధ్రువీకరణ పత్రాలు అందించి మాప్రభుత్వంలో న్యాయం చేశామన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యం లో ప్రతి ఒక్కరూ ఎంతో సంతోషంగా ఉన్నారని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్క రాంబాబు, జడ్పిటిసి సభ్యులు కర్రి నాగేశ్వరరావు, తహసిల్దార్ పీ పాపారావు, మండల వైయస్సార్ కన్వీనర్ అడపా కనకరాజు, గరగలంపాలెం గ్రామ సర్పంచ్ బోడపాటి నాగలక్ష్మి, బొల్లెద్దుపాలెం గ్రామ సర్పంచ్ కురిమెళ్ల వెంకటరామకృష్ణ (బుజ్జి) ఎంపీటీసీ సభ్యులు అల్లి సింహాచలం (దేవుడమ్మ), నాయకులు బోడపాటి కొండబాబు, అరవాలరాజు, ఏపీ ఈపీడీసీఎల్ ఏఈ,పంచాయితీ కార్యదర్శి శ్రీలక్ష్మి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురంలో అయోధ్యరామయ్య దివ్యపాదుకాయాత్ర



గోకవరం, డిసెంబరు 24 (ఆంధ్రపత్రిక) : అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని సనాతన ధర్మ ప్రబోధనా సమితి ఆధ్వర్యంలో సమితి ప్రధాన కార్యదర్శి అక్షింతల రాజా ప్రోద్బలంతో గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామంలో సమితి ఉపాధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో అయోధ్య రామయ్య దివ్యపాదుకాయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా మాట్లాడుతూ, శ్రీరామునికి ప్రతిరూపముగా శ్రీరామ పాదుకలు గ్రామ గ్రామాన ఊరేగింపు చేస్తున్నామని, శ్రీ రామాయణ కాలములో శ్రీరామ స్పర్శ చేత సమస్త జీవరాశులు సమస్త శుభాలు పొందాయని ఆ విధంగానే అన్ని గ్రామాలు సమస్త శుభాలు పొందాలనె సంకల్పంతో అన్ని గ్రామాల్లో శ్రీరామ పాదుకులు ఊరేగింపు చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ కొత్తపల్లి చిన్నబాబు, కొత్తపల్లి ప్రసాదు, అమరా యతిరాజులు, కొత్తపల్లి రాము, సమితి సభ్యులు గ్రామస్తులు మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

జనం కోసం జనసేన "మహాపాదయాత్ర"

సింగవరంలో తోట పవన్ కుమార్ మహాపాదయాత్ర



సీతానగరం, డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) : సీతానగరం మండలం సింగవరం గ్రామంలో ఆదివారం జనసేన పార్టీ యువ నాయకులు తోట పవన్ కుమార్ జనం కోసం జనసేన మహా పాదయాత్ర కార్యక్రమాన్నినిర్వహించారు. ముందుగా గ్రామంలో డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ లక్ష్యాలు సిద్ధాంతాలు వివరించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. త్వరలో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు, యువత, వీరమహిళలు స్వచ్ఛందంగా ఈ మహాపాదయాత్రలో పాల్గొన్నారు.

సెమీ క్రిస్టమస్ సందర్భంగా అన్నదాన కార్యక్రమం



బేస్తవారిపేట డిసెంబర్ 24 (ఆంధ్ర పత్రిక): బేస్తవారిపేట మండలంలోని స్థానిక పాపాయిపల్లి గ్రామం ఎస్సీ కాలనీ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లక్కు బాబు చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి బేస్తవారిపేట ఎస్సీ కాలనీ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని భోజనం స్వీకరించడం జరిగింది

రైతు దినోత్సవం సందర్భంగా

టిడిపి నాయకులు రైతులను ఘనంగా సత్కరించారు



అంబాజీపేట, డిసెంబర్ 24, ఆంధ్ర పత్రిక : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం జగ్గన్న తోట ప్రబల తీర్థం జరిగే చోటున ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి అమలాపురం పార్లమెంటరీ ఎస్సీ నాయకులు చిన్నం బాలవిజయరావు ఆధ్వర్యంలో రైతులను సత్కరించారు. అనంతరం రైతులకు 2000 రూపాయల విలువైన దుప్పట్లను చెన్నం బాల విజయరావు ధన సాయంతో పంపిణీ చేశారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ ఇటీవల తుఫానుకు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 20,000 చొప్పున అకౌంట్లో వేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎడ్లపల్లి తుక్కయ్య, మోకా శ్రీను, కాసా నాగమల్లేశ్వరరావు, గుండా బత్తుల భగవాన్, ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు వక్కలంక బుల్లియ్య తదితరులు పాల్గొన్నారు.

జనసేనకు ఒక్క అవకాశం ఇవ్వండి

కాపవరంలో జనం కోసం జనసేన మహా పాదయాత్ర
జనసేన పార్టీ బత్తుల వెంకటలక్ష్మి ప్రచారం



కోరుకొండ, డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) : జనసేన పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి విజయాన్ని చేకూర్చాలని ఆ పార్టీ నా సేన కోసం నా వంతు జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పిలుపు నిచ్చారు. కోరుకొండ మండలం కాపవరం గ్రామంలో ఆదివారం సాయంత్రం జనం కోసం జనసేన మహా పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న వెంకటలక్ష్మికి గ్రామ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత ఘనంగా స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలగంశెట్టి శ్రీనుతో వెంకటలక్ష్మి కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం ఇంటింటికి వెళ్లి జనసేన లక్ష్యాలు సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ ఆశయాలను వివరించారు. ఈసందర్భంగా జనసేన పార్టీ షణ్ముఖ వ్యూహం కరపత్రాలు జనసేన పార్టీకి చెందిన ప్రచార మెటీరియల్ అందజేశారు. గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేయడం ద్వారా రాష్ట్రంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరచాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా కాపవరం గ్రామంలో మహిళలు బత్తుల వెంకటలక్ష్మికి హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు జాజుల గణేష్, శ్రీరంగం శివ శంకర్ నాయుడు, ఆకుల ఆదిత్య, సోడాసాని శివాజీ, తెలగంశెట్టి సత్య, పెమ్మాడ సతీష్, కొచ్చర్ల బాబి, బత్తుల గోపాలకృష్ణ, మిరియాల సాయి, కొడవటి స్వామి, తెలంగంశెట్టి మధు, దూలం మణికంత నాయుడు, గట్టి ఘని, షేక్ చంటి తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ జిల్లా పాదాధికారుల సమావేశం



అమలాపురం డిసెంబర్ 24 ఆంధ్ర పత్రిక : భారతీయ జనతా పార్టీ జిల్లా పాదాధికారుల సమావేశం ఈరోజు జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు అధ్యక్షతన జరిగింది. ఈ జిల్లా పదాధికారుల సమావేశానికి ముఖ్యఅతిథులుగా మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయ్యాజీ వేమ మానేపల్లి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెటుకురి సూర్యనారాయణ రాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు మాట్లాడుతూ ఈనెల 28వ తారీఖున రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవానికి మరియు బూతులు కార్యకర్తల సమావేశానికి విచ్చేయుచున్నారని కనుక భారతీయ జనతా పార్టీ శ్రేణులు అందరూ 28వ తారీఖున జరిగే కార్యక్రమంలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న అయ్యాజీ వేమ మాట్లాడుతూ శక్తి కేంద్రాల ఇన్చార్జిలు అందరూ తమతమ బూతు లెవెల్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులతో హాజరుకావాలని కోరారు. మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన వేటుకు రి సూర్యనారాయణరాజు మాట్లాడుతూ 28 న జరిగే కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వారు జిల్లా పదాధికారులకు, శక్తి కేంద్రాల ఇన్చార్జిలకు, బూతులు అధ్యక్షులకు తగిన సూచనలు వారి యొక్క కమిటీల పనితీరును విచారిస్తారని దానికి అనుగుణంగా బూత్ లెవెల్ అధ్యక్షులు అందరూ తమ కమిటీ సభ్యులతో సహ సమావేశానికి హాజరు కాగలరని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అనకాపల్లి జిల్లా ఇన్చార్జి కర్రీ చిట్టిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం మరియు అడబాల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు మోకా వెంకటసుబ్బారావు, గనిశెట్టి వెంకటేశ్వరరావు, ఇళ్ళ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు దూరి రాజేష్, కోన సత్యనారాయణ, జిల్లా ట్రెజరర్ గ్రంధి నానాజీ, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆకుమర్తి బేబీ రాణి, మహిళా మోర్చా రాష్ట్ర స్పెషల్ ఇన్వైటి యనమదల రాజ్యలక్ష్మి, రాష్ట్ర నారీ శక్తి కేంద్రాల కన్వీనర్ చిట్టూరి రాజేశ్వరి, జిల్లా అధికార ప్రతినిధి మాలే శ్రీనివాస్ నగేష్, బీజేవైఎం రాష్ట్ర ఆర్టిఐ కన్వీనర్ వై. నాగ సుధా కొండలరావు, యువ మోర్చా గోదావరి జోనల్ ఇంచార్జ్ అనపర్తి వెంకటేష్ , యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండేటి ఈశ్వర్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పొనుగుపాటి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జొనల్ ఇంఛార్జి కొల్లు సూర్యారావు, కిసాన్ మూర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకిపాతి సుబ్బారావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాడి సత్తిబాబు,యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు జగతా శాంతి, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నందూరి శ్రీరామ్, యువ మోర్చా ఆర్.టి.ఐ జిల్లా కన్వీనర్ అరిగెల తేజ వెంకటేష్, అమలాపురం పట్టణ అధ్యక్షుడు వెంపరాల భాస్కర శాస్త్రి, అమలాపురం అసెంబ్లీ కన్వీనర్ బిఎస్ మూర్తి, పి గన్నవరం అసెంబ్లీ కన్వీనర్ చీపురుపల్లి వెంకటేశ్వర రావు,మండపేట అసెంబ్లీ కన్వీనర్ చేకూరి సాయిబాబు, రామచంద్రపురం అసెంబ్లీ కన్వీనర్ దూడల శంకర్ నారాయణ, కొ కన్వీనర్ సలాది శేఖర్ జిల్లా మీడియా ఇన్చార్జి చికరమెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సోషల్ వెల్ఫేర్ మంత్రివర్యులు మరియు ప్రకాశం జిల్లా ఇంచార్జి మినిస్టర్ మేరుగ నాగార్జున

- ఒంగోలు (ఆంధ్రపత్రిక)



ఒంగోలులో సంతపేటలోని రాజమ్మ వైద్యశాల ఆవరణలో జరిగిన ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్ ప్రారంభించిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు బాలినేని ప్రణీత్ రెడ్డి, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు జంకే వెంకటరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు గొర్రెపాటి శ్రీను, శ్రీ అయినా బత్తిన ఘన శ్యాం, బెల్లం సత్యం, కుప్పా రంగ సాయి, ఆత్మకూరు బ్రహ్మయ్య తదితర నాయకులు, డాక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




క్రిస్మస్ సందర్భంగా ఆదివారం విజయవాడలో క్రిస్మస్ ట్రీని స్టార్ హోటల్‌లో ఏర్పాటు చేసిన దృశ్యం

క్రీస్తు జీవితం, బోధనలు ఆదర్శప్రాయం

విజయవాడ, డిసెంబరు 24 (ఆంధ్రపత్రిక) : నిస్వార్థమైన ప్రేమతో ప్రతి ఒక్కరిని ఆదరించాలన్న ఏసుక్రీస్తు బోధనలను అనుసరిస్తూ ఆనందమయ జీవితం గడపాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, ప్రేమ, కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనలు ద్వారా విశ్వ మానవాళికి తెలియచేసారన్నారు. క్రీస్తు అనుసరించిన మార్గం ఎంతో ఆదర్శమన్నారు. యేసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూతన్నారు. శత్రువులను సైతం క్షమించమని చెప్పిన కరుణామూర్తి యేసు క్రీస్తు అని తెలిపారు. జిల్లావ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షింస్తూ క్రిస్మస్ పర్వదిన ప్రాశస్త్యాన్ని వివరించారు. క్రిస్మస్ పండుగ సమయంలో దానధర్మాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. నిస్వార్థంగా ఎవరైతే దేవునికి సేవ చేస్తారో వారికి ఏసుక్రీస్తు ఆశీస్సులు లభిస్తాయన్నారు. ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజున పేద ప్రజలకు దానం చేయడం వంటి గొప్ప కార్యక్రమన్నారు.పవిత్రమైన క్రిస్మస్ రోజున పేదలను ప్రేమతో ఆదుకోవడం ద్వారా ఏసుక్రీస్తు అనుగ్రహం లభిస్తుందని, జీసస్ వరాల జల్లు కురిపిస్తాడనే క్రైస్తవ సోదరుల విశ్వాసం బైబిల్లో కూడా పేర్కొనబడిందని తెలిపారు. జిల్లా ప్రజలు జీసస్ ఆశీస్సులు పొంది సుఖసంతోషాలతో జీవించాలని జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుతూ కలెక్టర్ డిల్లీరావు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

నక్షత్ర కాంతుల మధ్య బాల యేసును ఆహ్వానిద్దాం - జిల్లా ప్రజలకు కలెక్టర్ ఎస్.డిల్లీరావు క్రిస్మస్ శుభాకాంక్షలు





క్రిస్మస్ సందర్భంగా విద్యుత్‌కాంతులతో ముస్తాబైన ప్రార్థన మందిరాలు

ఆంధ్రపత్రిక ఫోటోలు: సి.హెచ్.విజయ భాస్కర్

బేస్తవారిపేటలో తాసిల్దార్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చేతుల మీదుగా

ఆంధ్రపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ






బెస్తవారిపేట, డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) ; బేస్తవారిపేట మండలం స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ డీ వర కుమార్ ఆంధ్ర పత్రిక నూతన సంవత్స ర క్యాలెండర్ ఆవిష్కరించారు. స్థానిక బేస్తవారిపేట పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి నరసింహా రావు ఆంధ్ర పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు అధికారులు మాట్లాడుతూ నూతన సంవత్సర క్యాలెండర్ ఎంతో ప్రాముఖ్యతగా ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట ఆంధ్ర పత్రిక రిపోర్టర్ సత్తెనపల్లి నవీన్ పాల్గొన్నారు.

శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యములో


"ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ"



శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ, డిసెంబరు 24 (ఆంధ్రపత్రిక) : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యములో దేవస్థానం వైదిక కమిటీ సూచనల మేరకు లోక కళ్యాణార్థం, భక్త జన శ్రేయస్సు కొరకు మరియు హిందూ ధర్మప్రచారము నిమిత్తము ప్రతీ నెల పౌర్ణమి రోజున ఉ.గం.05-55నిలకు "ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ" నిర్వహించుటకు నిర్ణయించడమైనది. కావున శ్రీ శోభకృత్ నామ సంవత్సర పౌర్ణమి, అనగా ది. 26.12.2023 న ఉ.గం. 05-55నిలకు సదరు "ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ" కార్యక్రమము నిర్వహించుటకు నిర్ణయించడమైనది.

గిరి ప్రదక్షిణ రూట్ మ్యాప్:

శ్రీ శోభకృత్ నామ సంవత్సర పౌర్ణమి రోజున అనగా, పౌర్ణమి మంగళవారము అనగా తేది. 26.12.2023న ఉ.గం.05-55నిలకు శ్రీ కామధేను అమ్మవారి ఆలయము (ఘాట్ రోడ్) వద్ద ప్రారంభమయి కుమ్మరిపాలెం, నాలుగు స్తంభాల సెంటర్, సితార, కటేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టి నగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ ఉ.గం.09-00 ని.లకు మహామండపం వద్దకు చేరును. అందులకు షుమారు 7 కి.మీ కాలినడకన ఇంద్రకీలాద్రి గిరి వీధి ద్వారా ప్రదక్షిణ సాగును. తదుపరి భక్తులు శ్రీ అమ్మవారి దర్శనానికి విచ్చేయుదురు. యావన్మంది భక్త జనావళి పై కార్యక్రమము యందు పాల్గొని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల కృపకు పాత్రులు కావలసినదిగా కోరడమైనది. కావున ఎలక్ట్రానిక్ మీడియా మరియు ప్రింట్ మీడియా వారు పై తెల్పిన కార్యక్రమము వివరములను మీ పత్రికలు మరియు ప్రసార మాధ్యమముల ద్వారా భక్తులు/ప్రజలకు విస్తృత ప్రచారము కల్పించవలసినదిగా కోరడమైనది.



48ఏళ్లుగా మాడుగుల మిత్ర బృందం

ఆత్మీయ సమ్మేళనం










అనకాపల్లి డిసెంబర్ 24 (ఆంధ్రపత్రిక) : వారంతా అనకాపల్లి జిల్లా మాడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1977 ఏడాదిలో ఎస్.ఎస్.సి.చదివిన విద్యార్థులు. వారు 8వ తరగతి చదువుతున్నప్పుడు క్లాస్మేట్స్. అందరూ తొలిసారిగా పిక్నిక్ వెళ్లారు. ఆ తరువాత ప్రతి సంవత్సరం పిక్నిక్‌కు వెళ్లడం కొనసాగించారు. ఇంటర్మీడియట్ వేరు,వేరు కళాశాలలో చదువుతున్నప్పటికీ అందరూ ప్రతి సంవత్సరం ఆత్మీయ సమ్మేళనం పేరిట కలవాలని తీర్మానించుకున్నారు. చదువులు పూర్తయి ఉద్యోగాలు, వ్యాపారా లలో స్థిరపడిన వారందరూ ఇప్పటికీ ఏఆటంకాలు లేకుండా ఏటా ఆత్మీయ సమ్మేళనంలో సమావేశం అవుతున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలయిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎక్కడ ఉన్నప్పటికీ, ఎవరింట్లో శుభకార్యం జరిగినా అందరూ కలుస్తారు. అదేవిధంగా ఏటా డిసెంబర్ మాసంలో జరిగే సమ్మేళనానికి తప్పక హాజరవుతారు. వారిలో కొందరు దురదృష్టవశాత్తు కాలం చేసినప్పటికీ వారి స్మృతులను గుర్తుకు తెచ్చుకుంటూ 47 ఏళ్లుగా ప్రతి సంవత్సరం అందరూ కలుసుకుంటారు. దానిలో భాగంగా ఆదివారం 48వ సంవత్సరం అనకాపల్లి బొజ్జన్న కొండ వద్ద గల పి.వి.జె.ఆర్. రిసార్ట్స్‌లో ఆత్మీయ సమ్మేళనంలో కలిశారు. వీరందరూ 60ఏళ్ళు పైబడిన వారే. వీరిలో డి.సాయిబాబా అనకాపల్లి పౌర సంబంధాల అధికారిగా, వి.వి.రాజారావు విజయవాడ సైనిక సంక్షేమాధికారిగా, జె. డి.చక్రవర్తి హెడ్మాస్టరుగా పనిచే స్తున్నారు. జె.శ్రీనివాసరావు (జె.ఎస్.ఆర్) టెలిఫోన్ అధికారిగా, విశ్వనాథం, ఎ..ఎస్.డబ్ల్యూఓగా పనిచేసి రిటైర్ అయ్యారు. కె.సత్యారావు, ఎ.బి.ప్రసాద్, పి.ప్రకాశందొర, బి.అప్పలరాజు, ఎ.లక్ష్మణరావు, ఎస్. నరసింహమూర్తి తదితర మిత్రులందరికీ ఆత్మీయ సమ్మేళనంలో కలిసి గత స్మృతులు, కుటుంబ పరిస్థి తుల గూర్చి చర్చించుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందని డి.పి..ఆర్. ఒ.సాయిబాబా తెలిపారు.

నా సినిమా సక్సెస్

విజయ్ చందర్



ఆ యేసుక్రీస్తు దయవల్ల నా సినిమా కరుణామయుడు సక్సెస్ అయింది అని అంటున్న విజయ్ చందర్ కరుణామయుడు ఏసుక్రీస్తుగా నటించినా, శిరిడి సాయిబాబా లాగా నటించినా ఆయనకు ఆయనే సాటి. సాక్షాత్తు ఆ దేవుడే మన ముందు ఉన్నట్టు అనిపిస్తుంది. రాముడు, కృష్ణుడు అనగానే సీనియర్ ఎన్టీఆర్ గారు ఎలా గుర్తుకు వస్తారో సాయిబాబా, ఏసుక్రీస్తు అనగానే విజయ్ చందర్ గారు గుర్తుకు వస్తారు. అంతగా ఇమిడిపోయారు ఆ పాత్రలో విజయ్ చందర్ గారు. ఈ ప్రపంచాన్ని నడిపించే అద్భుతమైన, అతీంద్రియమైన శక్తి ఉందని దానినే మనం దేవుడు అంటామని చెప్తారు. దేవుడు ఉన్నాడన్న విషయాన్ని ఖచ్చితంగా నమ్ముతాను అని కూడా అంటారు విజయ్ చందర్ ఏసుక్రీస్తు గా నటించడానికి అవకాశం వచ్చినప్పుడు అలా నటిస్తే నీవు చనిపోతావు అని ఎంత ఉందో బెదిరించారు అయినా ఏమీ భయపడకుండా ఆ సినిమాను పూర్తి చేశారు ఈ సినిమా తీసినప్పుడు ఎన్నో ఆర్థికపరమైన కష్టాలు వచ్చాయట.ఆ దేవుడి ముందర నిలబడి నీ సినిమా తీస్తున్నాం, నీలాగా నేను నటిస్తున్నాను కదా. అయినా నాకెందుకు ఇన్ని కష్టాలు ఇచ్చావని మొరపెట్టుకున్నారట విజయ్ చందర్ గారు. ఏసుక్రీస్తు కలలో కనిపించాడా, అన్న ప్రశ్నకు లేదండి అలా ఏమీ లేదు అని అన్నారు. ఈ సినిమా తీసేటప్పుడు ఆర్థిక కారణాల వలన కొన్నిసార్లు ఆగి పోయి మళ్లీ మొదలుపెట్టారు. అప్పుడు నేను ఆ బాధతో చాలా సన్నగా అయ్యాను. ముఖమంతా పీక్కుపోయింది. అయితే అది నాకెంతో ఉపకరించింది. ఏసుక్రీస్తు కు శిలువ వేసేటప్పుడు చాలా సన్నగా ముఖమంతా వాడిపోయి, కళ్ళు లోపలికి పోయి ఉంటాయి కదా. అలా ఆ షూటింగ్ సమయానికి నాకు ఎంతో ఉపయోగపడింది అని అన్నారు విజయ్ చందర్ గారు. కరుణామయుడు సినిమా తీసే కంటే ముందు వేరే సినిమాల్లో హీరోయిన్స్‌తో హీరోగా పాటలు పాడారు కదా. మళ్లీ వెంటనే ఈ సినిమా తీస్తే ప్రజలు మిమ్మల్ని ఎలా రిసీవ్ చేసుకున్నారు అన్న ప్రశ్నకు నేను కరుణామయుడు సినిమా పూర్తి అయ్యేవరకు వేరే ఎలాంటి సినిమాలలో నటించను అని గట్టిగా చెప్పాను, అలాగే ఉన్నాను కూడా. అని అన్నారు విజయ్ చందర్.అన్నట్టుగానే ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి ఈ సినిమాను పూర్తి చేసి అద్భుతంగా మలిచి మనకు అందించారు ఆధ్యాత్మికమైన ఈ కరుణామయుడు, శిరిడి సాయిబాబా సినిమాలను. ప్రేక్షక లోకమంతా ఆయనకు కృతజ్ఞతాభివందనాలను అందజేద్దాం. ఇలాంటి మరిన్ని సినిమాలు మనకు అందించాలని కోరుకుందాం.



సేనాధిపత్యం రమేష్ ఆచార్య

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com